بِسۡمِ اللّٰہِ الرَّحۡمٰنِ الرَّحِیۡمِ   نَحۡمَدُہٗ وَنُصَلِّیۡ عَلٰی رَسُوۡلِہِ الۡکَرِیۡمِ   وَعَلٰی عَبۡدِہِ الۡمَسِیۡحِ الۡمَوۡعُوۡدِ


సయ్యదినా హ॥జ్రత్ ముస్లేహ్ మౌవూద్ రజియల్లాహ్ అన్‌హు గారి యూరప్ ప్రథమ పర్యటన 1924, మరియు పర్యటన శుభములు, ఫలములు.



وَلَقَدۡ نَصَرَکُمُ اللّٰہُ بِبَدۡرٍ وَّاَنۡتُمۡ اَذِلَّۃٌ

# బదర్

(Telugu)వార పత్రిక ఖాదియాన్

Weekly
BADAR Qadian

www.akhbarbadr.in

సంపాదకులు:
సయ్యద్ రసూల్ నియాజ్
ఉపసంపాదకులు:
ముహమ్మద్ అక్బర్

సంపుటి: 9
సంచిక : 51-52
వార్షిక చందా 600/-రూ॥

POSTAL REG NO GDP-38/2023-2025, 19-26డిసంబర్ 2024 క్రీ, శ. 19-26 ఫతహ్ 1403 హి, శ. 16-23 జమాదిఉస్సాని 1446 హి,ఖ.


**ఓ దైవమా! నీ శక్తి ఈ ప్రపంచంపై ప్రజ్వరిల్లునుగాకా!. మరియు నీ పేరును కీర్తింపజేయుటకు అతి పెద్ద కేంద్రముగా ఈ మస్జిద్‌ను మార్చుము గాకా!. ఆమీన్.**

దివి: 3 అక్టోబర్ 1926న ఎంతో గొప్ప వైభవముగా మస్జిద్ ఫజల్ లండన్ ప్రారంభోత్సవం జరిగింది. ఆ సందర్భమును పురస్కరించుకోని సయ్యదినా హ॥జ్రత్ ముస్లేహ్ మౌవూద్ రజియల్లాహ్ తాలా అన్‌హు విశ్వాసభరితమైన సందేశాన్ని పంపించారు. ఆ సందేశాన్ని ప్రారంభోత్సవ సమయంలో ప్రజల ముందు చదివి వినిపించడం జరిగింది. అందులోని కొంత భాగాన్ని ఇక్కడ ప్రచురిస్తున్నాము.


**సయ్యదినా హ॥జ్రత్ ముస్లేహ్ మౌవూద్ రజియల్లాహ్ అన్‌హు ఇలా తెలిపారు:**

ఓ సోదరులారా! ప్రపంచం విగ్రహారాధన, అధర్మము, నాస్తికత్వము, జాతీవాదం, మత విద్వేషాలు, వర్గపోరుల కుంపటిగా మారుచున్నది. కావున దేవున్ని అభిమానించే ప్రతి ఒక్కరి బాధ్యత ఏమిటనగా, వారు తమ మొద్దు నిద్రను వదిలివేస్తూ, దేవుని పేరున నిర్మించబడిన దైవ గృహములను అధర్మ, అనమానతల నిలయంగా మారకుండా జాగ్రత పడుతూ, దైవ ఏకత్వంను, ఐక్యమత్యంను చాటునట్టి కేంద్రములుగా తీర్చిదిద్దవలెను. ఇందుకై మనందరం ఏకీభవిస్తున్నటు వంటి దైవ ఏకత్వంను స్థాపించుదాం రండి!. పక్షపాతం అనబడే అతి పెద్ద విగ్రహాన్ని వీడి, నిజాయితితో ఏకేశ్వరుడైన ఆ దైవాన్ని అన్వేషించుదాం రండి!. అతడు ఏ మతంలో ఉన్నా కూడ అతనిని స్వీకరించవలెను అనే స్ఫూర్తిని మనం ప్రజలలో నింపుదాం రండి!. అంతేగాని మన మెదడుతో మనం సృష్టించుకున్న రూపం వైపు ఏ మాత్రం మ్రొగ్గు చూపకూడదు. ఎందుకనగా దానికి మనం ఏ పేరు పెట్టినా కూడ నిజానికి అది ఒక విగ్రహమే అనబడుతుంది. అందుకే ఈ ప్రపంచాన్ని సృష్టించిన ఆ సత్యదేవుని వైపు మ్రొగ్గు చూపుదాం. ఎందుకనగా అతని మహిమానిత్వాలు ప్రపంచపు అన్ని కోణాలలో కనిపిస్తుంటాయి. అంతేగాక అతడు తన సజీవ సామర్థ్యపు శక్తులను ఎల్లప్పుడు అతని పరిశుద్ధుల ద్వారా బహిర్గతపరుస్తుంటాడు. అందుకే ఆ తూర్పు, పడమరల సృష్టికర్తను విశ్వసించుతూ ప్రపంచంలో శాంతి, సామరస్యతలను నెలకొల్పుటకు ప్రయత్నించుదాము. అంతేగాని ఒకదేశపు పాలన వ్యవస్థలో గాని, విభిన్న దేశాల మధ్యగల సామరస్యతలో గాని ప్రమేయాన్ని చూపుతూ, మేము మా సంపద మరియు సామర్థ్యముతో ప్రజలను లోభర్చుకుంటాము లేదా మేము మా సంఖ్యా బలం ద్వారా ప్రజలను వారి హక్కులనుండి దూరం చేస్తామని మాత్రం మనం ప్రగల్భాలు పలుకుటకు ప్రయత్నించకూడదు. నిజానికి బలహీనులను బలవంతులుగా మార్చు విషయం, అర్హులకు వారి హక్కులను అందజేయు విషయం ద్వారనే మనం మన గొప్పతనాన్ని చాటుకోవాలి.

ఓ దైవమా! నీ శక్తి ఈ ప్రపంచంపై ప్రజ్వరిల్లునుగాకా!. మరియు నీ పేరును కీర్తింపజేయుటకు అతి పెద్ద కేంద్రముగా ఈ మస్జిద్‌ను మార్చుము గాకా!. ఆమీన్. వా ఆఖిరుద్దావాన అనిల్ హందులిల్లాహి రబ్బిల్ ఆలమీన్. ”

**(అల్‌ఫజల్ ఖాదియాన్ దారుల్ అమాన్, 26 అక్టోబర్ 1926, పేజి:3)**


జమీల్ అహ్మద్ నాసిర్, ప్రింటర్ పబ్లిషర్ గారు ఫజ్లె ఉమర్ ప్రింటింగ్ ప్రెస్ ఖాదియాన్‌లో ముద్రించి అఖ్బారె బదర్ ఖాదియాన్ కార్యాలయము నుండి ప్రచురించిరి. ప్రోపరైటర్, నిగ్రాన్ బదర్ బోర్డ్ ఖాదియాన్



**హజ్రత్ ఖలీఫతుల్ మసీహుస్సాని రజియల్లాహు అన్హు మరియు హుజూర్ రజి తో పాటుగా యూరప్ పర్యటనకు వెళ్ళిన మిత్రుల బృందం.**

**కుర్చీలో కూర్చునవారు, కుడి నుండి ఎడమకు:** (1) మౌల్వీ అబ్దుర్రహ్మాన్ సాహెబ్ మిస్రీ. (2) హజ్రత్ చౌద్రీ ఫతెహ్ ముహమ్మద్ సాహెబ్ సియాల్. (3) హజ్రత్ ఖలీఫతుల్ మసీహుస్సాని రజియల్లాహు అన్హు. (4) హజ్రత్ ఖాన్ జుల్ఫీఖార్ అలీ ఖాన్ సాహెబ్ గోహర్. (5) హజ్రత్ హాఫిజ్ రోషన్ అలీ సాహెబ్. **నిలబడిన వారు కుడి నుండి ఎడమకు:** (1) మియాఁ రహందీన్ సాహెబ్ బావర్చి. (2) హజ్రత్ షేక్ యాకూబ్ అలీ సాహెబ్ ఇర్ఫానీ. (3) హజ్రత్ డాక్టర్ హష్మతుల్లాహ్ సాహెబ్. (4) హజ్రత్ భాయి అబ్దుర్రహ్మాన్ సాహెబ్ ఖాదియాని. (5) హజ్రత్ చౌద్రీ ముహమ్మద్ షరీఫ్ సాహెబ్ వకీల్ సాహెవాల్. (6) హజ్రత్ మౌల్వీ అబ్దుర్రహీం సాహెబ్ దర్ద్. (7) రాజకుమారులు హజ్రత్ మిర్జా షరీఫ్ అహ్మద్ సాహెబ్.




**ఇంగ్లాండ్ పర్యటనకు బయలుదేరుటకు ముందు హజ్రత్ ఖలీఫతుల్ మసీహుస్సాని రజియల్లాహు అన్హు ఖాదియాన్ సభ్యులతో (11జులై 1924)**




**ఇంగ్లాండ్ పర్యటనలో భాగంగా ఒక మధురానుభవమైన చిత్రము.**




**పర్యటనలో భాగంగా రైల్వే స్టేషన్‌లో హుజూర్ రజియల్లాహు అన్హును మర్యాదపూర్వకముగా కలుస్తున్న జమాఅత్ సభ్యులు.**



హజ్రత్ మిర్జా గులాం అహ్మద్ ఖాదియాని మసీహ్ మౌవూద్ వ మహ్దియే మౌవూద్ అలైహిస్సలాం (1835-1908)




హజ్రత్ మిర్జా మస్రూర్ అహ్మద్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ గారు

**ఈ శుభప్రదమైన పర్యటనలో భాగంగా హుజూర్ రజి అనేక ప్రాంతాలలో ప్రసంగించారు. హుజూర్ రజి బస చేసిన ప్రతిచోట అక్కడి ప్రాంతీయులతో సంప్రదింపులు జరిపారు. ధార్మిక మరియు రాజకీయ నాయకులు, మేధావులు, పత్రికా ప్రతినిధులు మరియు సాధారణ ప్రజానికం కూడ హుజూర్ రజిను కలిసారు.**

---

**హుజూర్ రజి ఈ పర్యటనలో రాత్రింభవళ్ళు చాలా సమయం వరకు కార్యకలాపాలను నిర్వహించారు. ఏ మాత్రం విశ్రాంతి తీసుకోకుండా తమ పూర్తి సమయాన్ని కార్యక్రమాల కోసమే వెచ్చించారు.**

---

**ఈ ప్రయాణం ఎంతో విజయవంతమైనదిగా, శుభప్రదమైనదిగా నిలిచింది. ఈ ప్రయాణంలో అల్లాహ్ తాలా యొక్క సహాయ సహకారముల దృశ్యాలు మనకు అన్ని చోట్ల కనిపించాయి. పాఠకులు ఈ “ బదర్ ” ప్రత్యేక సంచికను పూర్తి చదువాలి. ఫలితముగా వారి విజ్ఞానం, వివేకం అభివృద్ధి చెందును.**

---

**బదర్ పాఠకులకు సయ్యదినా హజ్రత్ అమీరుల్ మోమినీన్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తాలా బినస్రిహిల్ అజీజ్ గారి ప్రేమపూర్వక మరియు విశ్వాసభరితమైన సందేశం.**

ఇస్లామాబాద్, యు.కే.
ఎం.ఏ 17-11-2024

ప్రియమైన బదర్ ఖాదియాన్ వార పత్రిక పాఠకులారా!
అస్సలాము అలైకుం వ రహ్మతుల్లాహి వబర్కాతహు.

బదర్ పత్రికకు “ సయ్యదినా హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ రజియల్లాహు అన్హు ప్రథమ యూరప్ పర్యటన 1924, మరియు పర్యటన శుభములు, ఫలములు ”అనే శీర్షికతో ఒక ప్రత్యేక సంచికను ప్రచురించు భాగ్యము లభిస్తున్నది. అల్‌హందులిల్లాహ్. ఈ క్రమంలో ఈ సంచిక కోసం సందేశం పంపించగలరని నాకు అభ్యర్థనను పంపించారు. కావున నేను ఈ సందర్భమున కొన్ని ముఖ్యమైన విషయాలను ప్రస్తావించుతున్నాను.

సెప్టెంబర్ 1924వ సం॥లో వెంబుల్డ్ (లండన్)లో ఒక ధార్మిక పరమైన సమావేశాన్ని నిర్వహించడం జరిగింది. ఆ సమావేశానికి ఇంగ్లాండ్ రాజ్యాలలో ఉన్నటు వంటి వివిధ మతాధిపతులకు “ మీ మీ మతాల విశ్వాసాలను, సిద్ధాంతాలను గూర్చి తెలియజేయగలరు ” అని ఆహ్వానం పంపారు. హజ్రత్ ఖలీఫతుల్ మసీహుస్సాని రజియల్లాహు అన్హు గారిని కూడ ఆ సమావేశంలో పాల్గొనాలని అట్టి సమావేశ నిర్వాహకులు (ఆ కమిటీలో ఇంగ్లాండ్‌కు చెందిన గొప్ప గొప్ప శాస్త్ర, తత్వ, భాష పాండిత్య వేత్తలు సభ్యులుగా ఉన్నారు) ఒక ఆహ్వాన పత్రమును పంపించారు. కావునా ఆ సమావేశంలో స్వయముగా హుజూర్ రజి పాల్గొన్నారు. హుజూర్ రజితో పాటు 11 మంది సభ్యులతో కూడిన ఒక బృంధం కూడ పాల్గొన్నది. ఇది ఖలీఫతుల్ మసీహ్ గారి యూరప్ ప్రథమ పర్యటన. ఈ పర్యటనలో భాగంగానే అరబ్ దేశాలను కూడ పర్యటించారు. సిరియా, ఈజిప్ట్, ఫలస్తీన్ వంటి అరబ్ దేశాలలో హజ్రత్ ఖలీఫతుల్ మసీహుస్సాని రజి గారు కాకుండా మరే ఖలీఫా పర్యటించలేదు. హుజూర్ రజియల్లాహు అన్హు తమ ఈ పర్యటనను గూర్చి ఇలా పేర్కొన్నారు.

“ రెండు భవిష్యవాణులను పూర్తిచేయడం కోసమే ఈ పర్యటన. ఒకటి ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం గారు దిమిష్కస్‌ను గూర్చి చేసిన భవిష్యవాణి, మరొకటి హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇంగ్లాండ్‌ను గూర్చి చేసిన భవిష్యవాణి. ”**(అన్వారుల్ ఉలూమ్, సంపుటి 8, పేజి 465)**

దిమిష్కస్‌కు చెందిన భవిష్యవాణి పూర్తి గావించబడిన విషయాన్ని ప్రస్తావించుతూ హుజూర్ రజి ఇలా తెలిపారు.

“ ఈ క్రమంలో “ **మినారతుల్ బయిజాఅ** ” వ్యవహారం కూడ చాలా విచిత్రముగా ఉన్నది....... ఆ మినార ఎలా ఉంటుందో చుద్దాం అనే ఉత్సాహం మాకు కల్గింది. ఉదయం హొటల్‌లోనే నేను నమాజ్ చదివించాను. ఆ సమయంలో నాతో పాటు జుల్ఫిఖార్ అలీ ఖాన్ గారు, డాక్టర్ హష్మతుల్లాహ్ గారు ఉన్నారు. అనగా వెనకాల నమాజ్ చదువుటకు. నేను నమాజ్ పూర్తి చేసి సలాంలు చెప్పిన తరువాత చూడగా ఎదురుగా మినార ఉన్నది. మా మధ్యలో మరియు మినార మధ్యలో కేవలం ఒక దారి మాత్రమే ఉన్నది. నేను వారితో “ఇదే ఆ మినార. మనం ఆ మినార కు తూర్పు దిశలో ఉన్నాము” అని అన్నాను. ఇదొక్కటే అక్కడ ఉన్నటు వంటి తెలుపు రంగు మినార. అక్కడ మరో మినారయే లేదు. మస్జిద్ ఉమవియ్య వారు తమ మినారకు నీలం రంగు వేసుకున్నారు. నేను ఆ తెలుపు రంగు మినారను చూసినప్పుడు, వెనకాల ఇద్దరు నమాజీలు ఉన్నారు. నేను వారితో “ ఆ హదీస్ కూడ పూర్తి గావించబడింది ” అని అన్నాను.
**(అన్వారుల్ ఉలూమ్, సంపుటి 8, పేజి 614)**

యూరప్ పర్యటనను గూర్చి హుజూర్ రజి ఇలా తెలిపారు:

“ యూరప్‌కు మసీహ్ మౌవూద్ లేదా వారి ఒక ఉత్తరాధికారి, నేను పర్యటించిన లక్ష్యము కొరకు పర్యటించునని ఖుర్‌ఆన్ కరీంలో ప్రస్తావించ బడింది...... ఈ ప్రస్తావన కలఫ్ అధ్యాయంలో ఉన్నది...... కావున మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి రచనల ప్రకారం వారు జుల్‌ఖరనైన్ అయినప్పుడు మరియు యూరోపియన్, అమెరికన్ ప్రజలు పాశ్చాత్య దేశాల ప్రజలుగా మరియు క్రైస్తవధర్మం వెలిసిన చోటుపై ఆధిపత్యంను కల్గినవారిగా ఉన్నప్పుడు, మసీహ్ మౌవూద్ లేదా వారి ఒక ఉత్తరాధికారి అట్టి పాశ్చాత్య దేశాలను పర్యటించునని ఎంతో స్పష్టముగా అర్థమవుచున్నది. ..... కావున ఈ విధముగా చూసినచో “ఈ పర్యటన వాస్తవానికి ఖుర్‌ఆన్ కరీంలో ప్రస్తావించబడిన అత్యంత ప్రాధాన్యత కల్గిన భవిష్యవాణికి అనుగుణముగా ” కొనసాగిందని చెప్పవచ్చును. అంతేగాకా ఈ పర్యటన ప్రచారం కోసం కాకుండా, ప్రచారం చేయడానికి గల విధి విధానాలను నిర్ణయించడానికి మరియు ఆయా ప్రాంతాలను గూర్చిన అవగాహనను పెంచుకోవడానికి చేయబడుతుందని కూడ అర్థమవుతుంది. ”
**(అన్వారుల్ ఉలూమ్, సంపుటి 8, పేజి 434-435)**

ఈ పర్యటన వలన కొన్ని దివ్యస్వప్నాలు కూడ పూర్తి గావించబడ్డాయి. వాటిలో హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారికి చెందిన ఒక దివ్య స్వప్నం కూడ ఉన్నది.

“నేను లండన్ నగరంలో ఒక వేదికపై నిలబడి ఆంగ్లభాషలో ఎంతో అనర్గళముగా, అనేక ఆధారాలతో ఇస్లాం సత్యతను నిరూపిస్తున్నట్లుగా”ఒక దివ్య స్వప్నమును చూశాను.

**(ఇజాలే అవ్‌హామ్, రూహాని ఖజాయిన్ సంపుటి 3, పేజి 377)**

ఇవియే గాకుండా స్వయముగా హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ రజియల్లాహు అన్హు కూడ రెండు దివ్యస్వప్నాలను చూశారు. వాటిలో ఒక దానిని గూర్చి వారు రజి ఇలా తెలిపారు.

“ ఈ ప్రపంచపు ఆధిపత్యంను కల్గియున్నటు వంటి ఆ చక్రవర్తి నాకు ఒక దివ్యస్వప్నాన్ని చూపించాడు. అందులో నేను ఇంగ్లాండ్‌కు వెళ్ళాను. అఖండ విజయంను సాధించిన ఒక గొప్ప సైన్యాధిపతిగా ఆ దేశంలోకి ప్రవేశిస్తున్నాను. ఆ సమయంలో నాకు “ విలియం ఫాతిహ్ ” అని నామకరణం చేయడం జరిగింది. ” **(అన్వారుల్ ఉలూమ్, సంపుటి 8, పేజి 463)**

మొత్తానికి వారు రజి ఇటలీ, స్విజర్లాండ్, ఫ్రాన్స్ దేశాల నుండి పర్యటిస్తూ 22 ఆగష్టు 1924న ఇంగ్లాండ్‌కు చేరుకున్నారు. లండన్‌లో బస చేసిన రోజులలో హుజూర్ రజి అనేక కార్యక్రమాలు, సమావేశాలతో తీరిక లేకుండా ఉన్నారు. వాటిలో ఒకటైన ధార్మిక సమ్మేళనం కోసం హుజూర్ రజి గారి లెక్చర్ మరియు మస్జిద్ ఫజల్ లండన్‌కు శంకుస్థాపన చేయునట్టి కార్యక్రమాలను గూర్చి ఇక్కడ సంక్షిప్తముగా పేర్కొంటున్నాను.

ధార్మిక సమ్మేళనంలో హుజూర్ రజి గారి లెక్చర్ సెప్టెంబర్ 23 వ తేది సాయంత్రం 5 గంటలకు నిర్ణయించడం జరిగింది. ఆ సమయంలో అట్టి సమావేశానికి అధ్యక్షత వహిస్తున్న సర్ థ్యోడర్ మారిసెన్ గారు హుజూర్ రజి గారిని పరిచయం చేశారు. ఆ తరువాత ఎంతో గౌరవ మర్యాదలతో ప్రసంగించమని హుజూర్ రజిను ఆహ్వానించడం జరిగింది. ముందుగా హుజూర్ రజి ఆంగ్లభాషలో సంక్షిప్తముగా ప్రసంగించారు. ఆ తరువాత “ ఇకపై నా లెక్చర్‌ను చదివి వినిపించమని నేను నా శిష్యుడు చౌద్రీ జఫరుల్లాహ్ ఖాన్ సాహెబ్ ...ను కోరుతున్నాను.” అని తెలిపారు. కావున చౌద్రీ గారు ఆ లెక్చర్ యొక్క ఆంగ్ల అనువాదంను ఎంతో వైభవంగా, ఉత్సాహవంతముగా, చాలా గొప్పగా చదివి వినిపించారు. ఇస్లాంను గూర్చి సభికులకు తెలియని ఏదేని నూతన విషయంను ఆ లెక్చర్‌లో ప్రస్తావనకు వచ్చినప్పుడు అనేక మంది ప్రజలు సంతోషంతో ఎగిరి గంతులేసేవారు. ఈ లెక్చర్ ఎంతటి ప్రాధాన్యతను, నూతనత్వంను కల్గియున్నదనగా, క్రైస్తవమతానికి చెందిన గొప్ప గొప్ప నాయకులు కూడ “ నిస్సందేహముగా ఈ వ్యాసంలో ప్రస్తావించబడిన అంశాలు క్రమబద్ధత పరంగా, ఆధారాల పరంగా, వాటి అలంకరణలు మరియు ప్రత్యేకతలపరంగా, నూతనత్వమును మరియు ప్రాధాన్యతను కల్గియున్నవి ” అని అంగీకరించారు. హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ రజి ఇలా తెలిపారు.

“అల్లాహ్ తాలా అనుగ్రహం వలన లెక్చర్ చాలా విజయవంత మైనది. ఇతరుల లెక్చర్ వినడానికంటే, మన లెక్చర్‌నే ఆలకించుటకు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఎక్కడ చోటు లేకుండెను. పైగా ప్రజలు ఎంతో శ్రద్ధతో లెక్చర్‌ను విన్నారు. ఆ తరువాత సర్‌థ్యోడర్ మారిస్ మరియు ఇతర ప్రజలు అభినందనలు తెలిపారు. అరగంట పాటు ఇతర మిత్రులను చుట్టుముట్టినట్లుగా నిలబెట్టి మాట్లాడినారు. అల్లాహ్ తాలా అనుగ్రహం వలన ఆ ప్రాంతంలో ఇస్లాంకు చాలా ఖ్యాతి లభించింది. అహ్మదియ్యత్ అనే పేరు కూడ పేరు ప్రఖ్యాతలను సాధించినది. కావున ఇకపై కష్టపడి పని చేసినచో చాలా పెద్ద విజయం చేకూరుతుందనే నమ్మకం కల్గుతుంది.”

**(అన్వారుల్ ఉలూమ్, సంపుటి 8, పేజి 519)**

ఇక మస్జిద్ ఫజల్ వేడుకను గూర్చి చూసినచో 19 అక్టోబర్ 1924వ తేదిన ఈ మస్జిద్‌కు శంకుస్థాపన చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొనుటకు పార్లమెంట్ సభ్యులు, అధికారులు, నాయకులు, రాయబారులతో పాటు అనేక మంది ప్రముఖులకు ఆహ్వాన పత్రాలను పంపించడం జరిగింది. ఎందుకనగా సమయం చాలా తక్కువగా ఉండెను. అందువలన చాలా తక్కువ సంఖ్యలో ప్రజలు వస్తారని భావించారు. కాని ఈ కార్యక్రమములో పెద్ద సంఖ్యలో అతిథులు పాల్గొన్నారు. వివిధ దేశాలకు చెందిన ప్రతినిధులు కూడ ఈ కార్యక్రమములో పాల్గొన్నారు. వేడుక చాలా విజయవంతముగా ముగిసింది. హుజూర్ రజియల్లాహు అన్‌హు ఈ కార్యక్రమము సమయంలో తమ మనస్సులో ఏర్పడిన భావాలను గూర్చి ఈ విధముగా తెలిపారు.

“ నాకు గుర్తున్న విషయమేమనగా, నేను 1924వ సం॥లో లండన్‌కు వెళ్ళాను. నేను అక్కడి మస్జిద్‌కు శంకుస్థాపన చేశాను. ఆ సమయంలో నా కన్నుల నుండి ఆనందభాష్పాలు ఆగకుండా కారిపోయాయి. ఎందుకనగా హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం అల్లాహ్ తాలా నుండి దైవవాణిని పొంది, వాటిని ప్రకటించిన దృశ్యాలు ఆ సమయంలో నా కన్నుల ముందుకు కదిలాయి. ఆ దైవవాణి “ ప్రపంచానికి ఒక భయపెట్టువాడు వచ్చాడు, కాని ప్రపంచీకులు అతనిని స్వీకరించలేదు. కాని అల్లాహ్ అతనిని స్వీకరించును. గొప్ప గొప్ప ఆధారాలు, నిదర్శనాలతో అతని సత్యతను బహిర్గతం చేయును. ”....... అల్లాహ్ తాలా ఇలా అన్నాడు. నిలబడుము. ప్రపంచంలో నా పేరున ప్రకటన చేయుము మరియు **హోన అన్ తుఆన వ తుఉరఫ బయిన న్నాసి** అని వారికి తెల్పుము. అనగా అల్లాహ్ నీకు సహాయం అందించు మరియు నీకు ఈ ప్రపంచంలో చెరిగిపోని పేరు ప్రఖ్యాతలను అనుగ్రహించు సమయం వచ్చినది. ”

**(అన్వారుల్ ఉలూమ్, సంపుటి 26, పేజి 529)**

మొత్తానికి హుజూర్ రజి గారు ఎంతో భక్తిశ్రద్ధలతో దుఆలు చేస్తూ ఈ మస్జిద్‌కు శంకుస్థాపన చేశారు. మరల ఈ మస్జిద్‌లో హుజూర్ రజి మరియు హుజూర్ తరువాత నా వరకు వచ్చినటు వంటి ఖులఫాలు అందరు నమాజ్‌లు చదివించారు. ఇక్కడే నివాసం ఉన్నారు. హజ్రత్ ఖలీఫతుల్ మసీహుర్రాబేహ్ రహ్మహుల్లాహ్ ప్రస్థానం తరువాత వర్తమాన ఖలీఫా ఇక్కడే ఉన్నందున ఈ మస్జిద్ కేంద్రీయ స్థానమును చేజిక్కించుకున్నది. ఇక్కడి నుండే ప్రపంచం మొత్తానికి ఎంటిఏ ప్రసారాలు కొనసాగాయి. 5వ ఖలీఫా ఎన్నిక కూడ ఈ మస్జిద్‌లోనే జరిగింది. అదే విధముగా ఇస్లామాబాద్ (యు.కే)లో నూతన భవన నిర్మాణాల సముదాయం పూర్తి అయ్యేవరకు నేను కూడ అక్కడే ఉన్నాను.

ఈ శుభప్రదమైన పర్యటనలో భాగంగా హుజూర్ రజి అనేక ప్రాంతాలలో ప్రసంగించారు. హుజూర్ రజి బస చేసిన ప్రతిచోట అక్కడి ప్రాంతీయులతో సంప్రదింపులు జరిపారు. ధార్మిక మరియు రాజకీయ నాయకులు, మేధావులు, పత్రికా ప్రతినిధులు మరియు సాధారణ ప్రజానికం కూడ హుజూర్ రజిను కలిసారు. హుజూర్ రజి కొంత మంది వద్దకు తమ మిత్రులను కలవడానికి పంపించారు. ఇటలీలో బస చేసినప్పుడు హుజూర్ రజి ఇస్లాం సంక్షిప్త బోధనల బహుమానంను పోప్‌కు అందించుటకు రెండు సార్లు వ్రాతపూర్వకముగా సంప్రదింపులు జరిపారు. కాని ఇంటి పున:నిర్మాణ పనులు కొనసాగుతున్నాయి అని పోప్ దాటవేశాడు. అలా భేటి కాలేక పోయారు. హుజూర్ రజి ధార్మిక దృష్టి కోణంతో ప్రముఖ ప్రాంతాలను కూడ సందర్శించారు. వాటిలో ఫలస్తీన్, దిమిష్కస్‌కు చెందిన మస్జిద్ ఉమవియా, ఈజిప్ట్ మ్యూజియంలో ఉన్నటు వంటి ఫిర్ఔన్ మృతదేహం, ఇటలీలో ఉన్నటు వంటి కఅఫ్ అనుచరులు తలదాచుకున్న గుహలు వంటివి మొ॥నవి ఉన్నాయి. హుజూర్ రజి ఈ పర్యటన మొత్తంలో వ్యక్తిగతంగా మరియు సామూహికముగా దుఆల కార్యక్రమమును చేపట్టారు. పగలు మరియు రాత్రిళ్ళు చాలా సమయం వరకు కార్యకలాపాలను నిర్వహించారు. హుజూర్ రజి ఏ మాత్రం విశ్రాంతి తీసుకోకుండా తమ పూర్తి సమయాన్ని కార్యక్రమాల కోసమే వెచ్చించారు. హుజూర్ రజి తమ ఈ పర్యటన విజయవంతమైన విషయాన్ని తెలియజేస్తూ ఇలా తెలిపారు.

“ ఈ పర్యటనలో జమాఅత్ వైభవ ప్రభావం పదాలలో చెప్పలేనంతగా చూపింది. మేము వెళ్ళుచున్న ప్రతి ప్రాంతం నుండి మాకు మీ గురించి తెలుసు అనే పిలుపులు వినిపించసాగాయి. హాలాండ్‌కు చౌద్రీ జఫరుల్లాహ్ ఖాన్ గారు వెళ్ళారు. అక్కడ ఒక వ్యక్తికి ప్రచారం చేశారు. సంభాషణలు కొనసాగుచుండగా వారికి నా ఫోటో తీసి చూపించారు. అప్పుడు ఆ వ్యక్తి ఈ ఫోటోను నేను చూశాను అని అన్నాడు. బెర్లీన్ నుండి మాస్టర్ ముబారక్ అలీగారు ఒక పత్రికను పంపించారు. ఆ పత్రికలోని ఒక పేజి పూర్తిగా నా ఫోటోను ప్రచురించారు. అమెరికాలో కూడ నా ఫోటోను ప్రచురిస్తున్నారు. అదే విధముగా ఇటలీలో, బాగ్దాద్ మరియు ఇతర దేశాలలో కూడ ఫోటోలు, వ్యాసాలు ప్రచురించబడ్డాయి. వాటి వలన చాలా పేరు ప్రఖ్యాతలు లభించాయి. తిరిగి వస్తుండగా విమానంలో స్విజర్లాండ్ కాన్సూలేట్ భార్య కనిపించింది. మన మిత్రులు వారితో మాట్లాడుతూ ఫోటో చూపించగా నేనుకూడ చూశాను అని ఆమే సమాధానం ఇచ్చింది. ఎలా? అని అడుగగా, అందుకు ఆమే సినిమాలో అని సమాధానం ఇచ్చింది. మొత్తానికి ఎంతగా పేరు ప్రఖ్యాతలు లభించాయనగా ఒకవేళ ఇప్పుడు మనం పిల్లవాడిని పంపినా కూడ , అతని వెనకాల ఒక బలవంతమైన జమాఅత్ ఉన్నదని అర్థం చేసుకుంటారు. ఈ విషయం ఎలా తెలిసింది అనగా, కాబుల్‌కు వ్యతిరేకముగా తీసిన ర్యాలీలో ప్రభావవంతులైన ముగ్గురు ఫాద్రీలు పాల్గొన్నారు. ఒకరు ఉపన్యసించుతూ “ ప్రభుత్వాలు అహ్మదీయుల చేతికి వచ్చునట్టి ఒక కాలం రాబోవుతుంది. ప్రస్తుతం మానవజాతి కొరకు కష్టాలను అనుభవిస్తున్న వీరు మరియు వీరి వారసులు, ఆ సమయంలో మన తండ్రులను, తాతలను మాట్లాడడానికి కూడ అనుమతించేవారు కాదు, వారిని హత్య చేసేవారు, రకరకాల ఇబ్బందులకు గురి చేసేవారు. కాని ఈ రోజు మన పూర్వీకుల త్యాగాల ఫలితముగా మనం చక్రవర్తులము అయ్యాము, అని వారు ఆ రోజులను గుర్తుచేసుకుంటారు, గర్వముగా భావిస్తుంటారు” అని అన్నాడు.

**(అన్వారుల్ ఉలూమ్, సంపుటి 8, పేజి 615-616)**

హజ్రత్ భాయి అబ్దుర్రహ్మాన్ సాహెబ్ ఖాదియాని గారు ఇలా వినిపించారు. హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ రజియల్లాహు అన్‌హు ఇలా తెలిపారు.

“మన ఈ ప్రయాణం కూడ జీలం కోసం చేసిన ప్రయాణం వలే అల్లాహ్ కరుణ మరియు అనుగ్రహంతో పూర్తి అయినది. అల్లాహ్ అనుగ్రహం వలనే విజయవంతమైనది. ఏ విధముగానైతే హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం జీలంకు ప్రయాణించినప్పుడు అల్లాహ్ తాలా ఒక ప్రత్యేక విధి ద్వారా ప్రయాణ ఏర్పాట్లు పూర్తి చేసి, విజయాన్ని అనుగ్రహించాడో అదే విధముగా ఈ ప్రయాణానికి కూడ తగిన ఏర్పాట్లన్ని చేశాడు. ఫలితముగా అల్లాహ్ తాలానే ఒక నూతనత్వాన్ని కల్పించాడు. ”

**(సఫర్ యూరఫ్ పేజి 490-491)**

కావున ఈ ప్రయాణం ఎంతో విజయవంతమైనదిగా, శుభప్రద మైనదిగా నిలిచింది. ఈ ప్రయాణంలో అల్లాహ్ తాలా యొక్క సహాయ సహకారముల దృశ్యాలు మనకు అన్ని చోట్ల కనిపించాయి. పాఠకులు ఈ “ బదర్ ” ప్రత్యేక సంచికను పూర్తి చదువాలి. ఫలితముగా వారి విజ్ఞానం, వివేకం అభివృద్ధి చెందును. అల్లాహ్ తాలా ఈ ప్రచురణను అన్ని విధాలుగా శుభప్రదం చేయునుగాకా! ఆమీన్.

వస్సలాం

ఇట్లు,మీ

ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్

## విషయ సూచిక


| | పేజి |
|---|---|
| **సంపాదకీయం..** సయ్యదినా హ[జత్ ముస్లేహ్ మౌవూద్ రజియల్లాహ్ అన్‌హు గారి యూరప్ పర్యటన. కొన్ని రోజుల పర్యటన, శతబ్దాల శుభములు. (మన్సూర్ అహ్మద్ మస్రూర్, సంపాదకులు బదర్ వార పత్రిక) | 1 |
| **సయ్యదినా హ[జత్ ముస్లేహ్ మౌవూద్ రజియల్లాహు అన్‌హు గారి యూరప్ పర్యటన 1924 కు చెందిన నివేదిక.** (హాఫిజ్ సయ్యద్ రసూల్ నియాజ్, ముబల్లిఘ్ సిల్‌సిలా) | 5 |
| **హ[జత్ ముస్లేహ్ మౌవూద్  రజి గారి ప్రథమ పర్యటన యూరప్ 1924 కు చెందిన శుభములు, ప్రతి ఫలములు.** (ఆరిఫ్ అహ్మద్ రబ్బాని, ముబల్లిఘ్ సిల్‌సిలా) | 12 |
| **హ[జత్ ముస్లేహ్ మౌవూద్  ఖలీఫతుల్ మసీహుస్సాని రజి గారి యూరప్ పర్యటన 1924 నుండి తిరుగు ప్రయాణం.** (ముహమ్మద్ షరీఫ్ కౌసర్, ముబల్లిఘ్ సిల్‌సిలా) | 21 |
| **అహ్మదియ్య జమాఅత్ పేరున అదన్ సమీపంలో నుండి హ[జత్ ఖలీఫతుల్ మసీహుస్సాని గారి ప్రథమ లేఖ.** | 25 |
| **జమాఅత్ సభ్యుల పేరునహ[జత్ ఖలీఫతుల్ మసీహుస్సాని అయ్యదహుల్లాహు తాలా గారి  అమూల్య సందేశం.** | 28 |


لَا اِلٰہَ اِلَّا اللّٰہُ مُحَمَّدٌ رَّسُوْلُ اللّٰہِ

# సయ్యదినా హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ రజియల్లాహ్ అన్‌హు గారి యూరప్ పర్యటన. కొన్ని రోజుల పర్యటన శతబ్దాల శుభములు.

జల్సా సాలాన ఖాదియాన్ 2024ను పురస్కరించుకోని ప్రచురించబడే  బదర్ వార పత్రిక యొక్క ప్రత్యేక సంచిక కొరకు హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ గారు **"సయ్యదినా హ[జత్ ముస్లేహ్ మౌవూద్ రజియల్లాహ్ అన్‌హు గారి యూరప్ ప్రథమ పర్యటన 1924, మరియు పర్యటన శుభములు, ఫలములు. "** అనే శీర్షికకు అనుమతిని ఇచ్చారు. అశేష కార్యక్రమాలు ఉన్నప్పటికి కూడ హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహు తాలా బినస్రిహిల్ అజీజ్ గారు ఈ ప్రత్యేక సంచిక కొరకు విజ్ఞానభరితమైన సందేశంతోపాటు, సంతకం చేసిన తమ ఫోటోను కూడ బదర్ పాఠకుల కొరకు పంపించారు. అందుకు మనం హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ గారికి చాలా ఋణపడి ఉన్నాము. కావున హుజూర్ కొరకు **అల్లాహుమ్మ అయ్యిది ఇమామనా బిరూహిల్ ఖుదుసి వ బారిక్‌లనా ఫీ ఉమురిహీ వ అమ్‌రిహీ** అని దుఆ చేస్తుండవలెను. **"అశేష కార్యక్రమాలు "** అనే పదాన్ని కేవలం నామమాత్రముగా ఉపయోగించలేదు. నిజానికి మనం వాస్తవాన్ని చూసినట్లయితే " ఖిలాఫత్ ఎంతో బాధ్యతాయుతమైన అధికారం. ఆ అధికారిక కార్యకలాపాలు ఎంత విశృతముగా విస్తరించియున్నాయనగా, ఒకవేళ అల్లాహ్ తాలా అనుగ్రహం ఖలీఫాకు తోడుగా లేనిచో నిశ్చయముగా  కొంత కాలంలోనే ఆ బాధ్యతను చేపట్టిన మానవుడు నాశనమైపోతాడు. కాని అల్లాహ్ తాలాయే ఈ అధికారికి పర్యవేక్షకుడు అయినందున, అతడే స్వయముగా తన అనుగ్రహముతో ఆ అధికారిక కార్యకలాపాలను పూర్తి చేయిస్తుంటాడు. " కావున క్రమం తప్పకుండా హుజూర్ అన్వర్ కోసం దుఆలు చేయడం మన బాధ్యత. ఈ బాధ్యతను నిర్వర్తించడంలో మనకే ప్రయోజనాలు చేకూరుతాయి.

సయ్యదినా హ[జత్ ముస్లేహ్ మౌవూద్ రజియల్లాహ్ అన్‌హు జులై 1924లో ఖాదియాన్ నుండి యూరప్ పర్యటనకు బయలుదేరినారు. కావున హుజూర్ గారి పర్యటనకు నేటితో 100 సంవత్సరాలు పూర్తి చేసుకున్నాయి. ఈ శుభసందర్భమును పురస్కరించుకొని  ప్రత్యేక సంచికను ప్రచురించుకునే భాగ్యము మనకు లభిస్తున్నది. అల్లాహ్ తాలా ఈ సంచికను అన్ని విధాలుగా శుభప్రదము చేయునుగాకా!, పాఠకుల విజ్ఞానంను పెంపొదించుటకు దొహదపడుగాకా!. ఆమీన్.

ఖాదియాన్ నుండి బయలుదేరి, ఖాదియాన్‌కు తిరిగి వచ్చేవరకు కొనసాగిన ఈ ప్రయాణం చాలా సుదీర్ఘముగా, చాలా ఆసక్తికరముగా, చాలా విశ్వాస భరితముగా ఉన్నది. ప్రయాణించుటకు ముందు చేసినట్టి దుఆలు, విడ్కోలు సన్నివేశాల అధ్బుత దృశ్యాలు, ఖాదియాన్‌కు తిరిగి వచ్చిన తరువాత స్వాగతించు కార్యక్రమాలు,  ఉత్సావాల వాతావరణం వర్ణనాతీతం.  హుజూర్ రజియల్లాహ్ అన్‌హు గారు ఈ పర్యటనను గూర్చిన లక్ష్యాలు మరియు ఉద్దేశాలను తెల్పినారు. పర్యటన  ప్రాధాన్యతను వివరించారు, ఈ పర్యటన ఫలితముగా అహ్మదియ్యత్ విజయానికి పునాది పడింది. సఫలం చెందారు, జమాఅత్‌కు పేరు ప్రఖ్యాతలు లభించాయి. కొన్ని రోజులలోనే సంవత్సరాల ప్రచారం జరిగింది. వీటి అన్నింటిని హుజూర్ రజియల్లాహు అన్‌హు గారు తమ శుభప్రదమైన నోటితో ఎంతో విశ్వాసభరితముగా తెలియజేశారు. ఈ పర్యటన ఫలితముగా ఆం హ[జత్ సల్లల్లాహు అలైహి వసల్లం భవిష్యవాణి పూర్తిగావించబడింది. హ[జత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం భవిష్యవాణి, దివ్యస్వప్నాలు పూర్తి గావించబడ్డాయి. స్వయముగా సయ్యదినా హ[జత్ ముస్లేహ్ మౌవూద్ రజియల్లాహ్ అన్‌హు గారి దివ్యస్వప్నం కూడ పూర్తిగావించబడింది. చాలా బహిరంగ సభలను నిర్వహించారు. ఆయా సభలలో హుజూర్ రజియల్లాహ్ అన్‌హు గారు ప్రసంగించారు. ఎన్నో సామూహిక సమావేశాలు కొనసాగాయి. ఆయా సమావేశాలలో హుజూర్ రజి లండన్ ప్రజలకు ఇస్లామీయ బోధనలను ప్రచారం చేశారు. లండన్‌కు చెందిన నూతన ముసల్మానులకు ఆధ్యాత్మిక మరియు ఆకాశ సందేశాన్ని అందించారు. మస్జిద్ ఫజల్ లండన్‌కు శంకుస్థాపన చేశారు. అనేక దేశాల పరిస్థితులను, ప్రచార అవకాశాలను గూర్చి హుజూర్ రజి పరిశీలించారు.

మనస్సును పులకరింపజేయునట్టి ఈ సుదీర్ఘ పర్యటనలోని మరొక ఆంశమేమనగా, హుజూర్ రజియల్లాహ్ అన్‌హు గారి ఈ పర్యటనలో పైఘామీ జమాఅత్‌కు చెందినవారు అనేక ఆరోపణలు చేయగా, వాటి అన్నింటికి సమాధానముగా హుజూర్ రజి అనేక వ్యాసాలను అల్ ఫజల్‌లో ప్రచురించారు. మరొక సుందరమైన, మనోరంజకమైన ఆంశమేమనగా, ఈ ఆసక్తికర మరియు విశ్వాసభరితమైన పద్యాల పరంపర కూడ కొనసాగుతూ వచ్చింది. హుజూర్ పర్యటనకు బయలుదేరుతున్న మరియు వీడ్కొలు సందర్భాలను పురస్కరించుకోని వీడుకోలు పద్యాలు, హుజూర్ రజి తిరిగి వచ్చిన సందర్భమును పురస్కరించుకోని ఆహ్వానభరితమైన పద్యాలు, హుజూర్ రజి పర్యటన వలన ఒకవైపు వలసపోవడం, విడిపోవడం, కోల్పోవడం, వేటు పడడం, దు:ఖము, బాధతో కూడిన గాథలను కూడ పద్యాల రూపంలో వర్ణించడం. మరోవైపు ఇంగ్లాండ్‌లో ఇస్లామీయ ప్రచారం వలన ఆనంధం, ఉత్సాహభరితంతో కూడిన కథలను కూడ పద్యాల రూపంలో పాడడం కొనసాగింది. లండన్‌లో మస్జిద్‌కు శంకుస్థాపన చేసిన సందర్భాన్ని పురస్కరించుకోని పద్యాలు ఆలపించడం కొనసాగాయి. స్వయముగా హ[జత్ ముస్లేహ్ మౌవూద్ రజియల్లాహ్ అన్‌హు  ఖాదియాన్ మరియు ఖాదియాన్ ప్రజల నుండి ఏర్పడిన ఎడబాటుతో ఖాదియాన్ వైభవాన్ని గూర్చి వర్ణిస్తూ పర్యటనలోనే అద్భుతమైన పద్యాలను వ్రాసారు. వాటిలో నుండి రెండు పంక్తులను పాఠకుల కోసం ఇక్కడ పొందుపర్చడం జరుగుతుంది.

హుజూర్ రజి ఇలా పేర్కొన్నారు:

خیال رہتا ہے ہمیشہ اس مقام پاک کا    سوتے سوتے بھی یہ کہہ اٹھتا ہوں ہائے قادیاں
آہ کیسی خوش گھڑی ہوگی کہ بانیل مرام    باندھیں گے رخت سفر کو ہم برائے قادیاں

ఆ పద్యపు పంక్తులకు సమాధానముగా హ్రజత్ సయ్యదా నవాబ్ ముబారక్ భేగం సాహిబా రజియల్లాహ్ అన్‌హా గారు కూడ గొప్ప పద్యాన్ని వ్రాసారు. ఆ పద్యాన్ని ఎన్ని సార్లు చదివినా కూడ ఇంకాచదవాలని అనిపిస్తుంది. ఆ పద్యపు రెండు పంక్తులను కూడ ఇక్కడ పొందుపర్చుతున్నాము.

سیّدا ہے آپ کو شوقِ لقائے قادیان     ہجر میں خوں بار ہیں یاں چشم ہائے قادیاں
سب تڑپتے ہیں کہاں ہے زینت دارالاماں     رونق بوستانِ احمد دلربائے قادیاں

ఖాదియాన్ చేరుకున్న తరువాత ఒకానొక సందర్భములో హుజూర్ రజియల్లాహ్ అన్‌హు ఇలా తెలిపారు:

" నా దృష్టిలో ఈ పర్యటన ద్వారా మౌల్వీ షేర్ అలీ సాహెబ్ చెప్పినట్లుగా గొప్ప గొప్ప ప్రయోజనాలే కాకుండా కొన్ని చిన్న చిన్న ప్రయోజనాలు కూడ కల్గినాయి. వాటిలో ఒకటి నేను ఈ పర్యటనకు వెళ్ళడం వలన క్రొత్త క్రొత్త కవులు వెలుగులోకి వచ్చారు. ప్రత్యేకించి మా సోదరి కూడ కవయిత్రిగా వెలుగొందింది. "

మొత్తానికి పర్యటించడం జరిగింది. ప్రయాణం ప్రారంభించినప్పటి నుండి తిరిగి ఖాదియాన్‌కు చేరుకునే వరకు ప్రతి విషయం మనస్సును త్రాకినట్లుగా ఉండేది. మనస్సులో నాటుకపోయేది. విశ్వాసం, నమ్మకం, విజ్ఞానంను పెంపెందించునట్లుగా ఉండేది. అలా ఎందుకు జరుగదు. ఈ శుభప్రదమైన దైవనిర్ణయిత ప్రయాణం గతంలోనే నిర్ణయించబడియున్నది. ఇక్కడ మేము ఈ పర్యటనలోని కొన్ని ముఖ్యమైన అంశాలను, ప్రయాణ లక్ష్యమును, ఉద్దేశములను గూర్చి హుజూర్ రజియల్లాహు అన్‌హు గారి పదాలలోనే పేర్కొనుచున్నాము.

**ఈ పర్యటన ప్రస్తావన ఖుర్ఆన్‌లో గలదు:-**

హుజూర్ రజియల్లాహ్ అన్‌హు ఇలా తెలిపారు:

"యూరప్‌లో మసీహ్ మౌవూద్ లేదా హుజూర్ (అ) గారి ఉత్తరాధికారి నేను పర్యటించిన ఉద్దేశముతోనే పర్యటించునని ఖుర్ఆన్ కరీంలో పొందుపర్చబడింది. దీని ద్వారా "ఇలాంటి పర్యటనలు లేకుండా ఇస్లాంను సంపూర్ణముగా కాపాడుకోలేము" అని తెలుస్తుంది. .......నిజానికి హ్రజత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం రచనల ప్రకారంగా చూసినచో హుజూర్ (అ)యే జుల్‌ఖర్‌నైన్. పశ్చిమ దేశాలు అనగా యూరప్ మరియు అమెరికా వంటి క్రైస్తవమత దేశాల ప్రజలని అర్థం. కావున దీని ద్వారా మసీహ్ మౌవూద్ (అ) లేదా హుజూర్ (అ) ఉత్తరాధికారులలో ఒకరు ఈ పశ్చిమ దేశాలలో పర్యటిస్తారు అని స్పష్టముగా తెలుస్తుంది." (అల్ ఫజల్ , ఖాదియాన్ దారుల్ అమాన్, 16 ఆగష్టు 1924, పేజి 7, పేరా 3)

**ఈ పర్యటన ప్రస్తావన హదీస్‌లో గలదు:-**

హదీస్ షరీఫ్‌లో ఈ విధముగా గలదు. అల్లాహ్ తాలా ఈసా (అ) కు దైవవాణి ద్వారా " నేను విచిత్రమైన కొంత మందిని విస్తరింపజేశాను. (అనగా యాజూజ్, మాజూజ్‌లు) వారితో యుద్ధం చేయు సామర్థ్యము ఎవరికి లేదు. అందుకే నీవు నా దాసులను పర్వతపు అంచునకు జాగ్రతగా తీసుకవెళ్ళుము." అని తెలియజేయును. మొత్తానికి ఆ పరిస్థితులలో అల్లాహ్ తాలా యాజూజ్, మాజూజ్‌లను విస్తరింపజేయును. ఆ తరువాత వెంటనే " **యహబితు నబియ్యుల్లాహి ఈసా వ అస్‌హాబుహు ఇలాల్ అర్‌జి ఫలా యజిదూన ఫిల్ అర్‌జి మౌజిఅ షిబ్‌రిన్ ఇల్లా మలఅహు జహముహుం వనత్‌నుహుం** అనగా అల్లాహ్ ప్రవక్త ఈసా (అ) మరియు వారి కొంత మంది అనుచరులు యాజూజ్, మాజూజ్ ఉన్నటు వంటి నేలపై దిగుతారు. (అల్ అర్‌జ్ ఇక్కడ ప్రత్యేకమైనదిగా పేర్కొనబడడం జరిగింది. అనగా ఫలాన ప్రాంతం. అంటే యాజూజ్, మాజూజ్ ఉన్నటు వంటి ప్రాంతం. ఆప్రాంతంను గూర్చి ముందే తెల్పడం జరిగింది) కాని భూమండలం మొత్తం యాజూజ్ మాజూజ్‌ల శవాలతో, దుర్వాసనతో నిండి ఉంటుంది. ఒక్క జానెడు నేల కూడ ఖాళిగా మిగలదు.

**ఆ తదుపరి హదీస్‌లో ఇలా గలదు.**

ఆ తరువాత అల్లాహ్ తాలా ప్రవక్త ఈసా (అ) మరియు వారి అనుచరులు దుఆలు చేస్తారు. అప్పుడు అల్లాహ్ తాలా బఖ్తి పేరుగల ఒంటెలను పోలిన ఎత్తైన మెడలు కల్గిన పక్షులను పంపుతాడు. ఆ పక్షులు అల్లాహ్ తాలా చెప్పిన ప్రాంతంలో వారి శవాలను ఎత్తుకెళ్ళి పడేస్తాయి. ఆ తరువాత అల్లాహ్ తాలా వర్షాని కురిపిస్తాడు. ఫలితముగా గృహాలన్నియు , శిభిరాలన్నియు అలా భూమండలం మొత్తం కడుగబడుతుంది. అద్దం వలె శుభ్రం చేయబడుతుంది. ఆ తరువాత భూమికి " నీ ఫలములను మొలకిత్తించుము, నీ శుభములను తిరిగి అనుగ్రహించుము " అని ఆదేశించడం జరుగుతుంది.

ఈసా (అ) అనగా హ్రజత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారు. మరియు యాజూజ్, మాజూజ్‌ల నేలపై హుజూర్ (అ) దిగిరావడం అనగా హుజూర్ (అ) గారి ఉత్తరాధికారులు చేరుకోవడం. ఇన్షా అల్లాహ్ హ్రజత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం మరియు హుజూర్ (అ) గారి ఉత్తరాధికారుల దుఆల వలన యాజూజ్, మాజూజ్‌ల నేల కడుగబడి, అద్దం వలే పరిశుభ్రముగా మారుతుంది.

**రసూలేకరీం సల్లల్లాహు అలైహి వసల్లం భవిష్యవాణి పూర్తి గావించబడడం.**

హుజూర్ రజియల్లాహు అన్‌హు ఇలా తెలిపారు:

" మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి కాలమును గూర్చి రసూలేకరీం సల్లల్లాహు అలైహి వసల్లం చేసిన భవిష్యవాణిని వివరిస్తూ హ్రజత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం తెల్పినట్లుగా "అనగా మసీహ్ మౌవూద్ (అ) లేదా వారి ఏ ఉత్తరాధికారి అయినా దిమిష్కస్‌కు వెళ్ళును " అనే వాక్కును కూడ ఈ ప్రయాణం ద్వారా పూర్తి చేయదానికి ప్రయత్నించాలనే సంకల్పం ఉన్నది. కావున మార్గ మధ్యలో కొన్ని రోజులు దిమిష్కస్‌లో కూడ బస చేయవలెను. ఇందుకోసం మనం మన నిర్ణయిత దారిని వదిలివేయవలసి ఉంటుంది. ఎందుకనగా ఇలాంటి అవకాశాలు ప్రతిరోజు రావు గనుకా సాధ్యమైనంత వరకు ఈ ప్రయాణం నుండి అట్టి ప్రయోజనాన్ని కూడ పొందుటకు తప్పకుండా ప్రయత్నించవలెను. అదే విధముగా జమాఅత్ యొక్క సత్యనిదర్శనంను స్థిరపర్చుట కూడ ఒక అదృష్టముగానే భావించబడుతుంది."

(దౌరయే యూరప్, అన్వారుల్ ఉలూమ్, సంపుటి 8, పేజి 381)

**రెండు భవిష్యవాణులను పూర్తిచేయడం.**

హుజూర్ రజియల్లాహు అన్‌హు గారి ఈ ప్రయాణం వలన పైఘామీయులలో అనగా లాహోరీలలో తీవ్ర ఆందోళన ప్రారంభమైనది. అందుకోసం వారు హుజూర్ రజియల్లాహు అన్‌హు గారి ఈ పర్యటనను విహార యాత్రగా, జమాఅత్ ధనంను వృధా చేయడమేఅని దుష్ప్రచారం చేయసాగారు. వారి ఆరోపణలకు సమాధానాలను అల్ ఫజల్ ఎడిటర్, ఇతర వ్యాసకర్తలు, స్వయముగా హుజూర్ రజియల్లాహ్ అన్‌హు గారు కూడ ఇచ్చారు. వాటిని అల్ ఫజల్‌లో చదవవచ్చును. పైఘామీల ఆరోపణలకు సమాధానాలను ఏ శీర్షిక పేరుతో ఇవ్వడం జరిగిందో ఆ ఆసక్తికర శీర్షికలను గూర్చి పాఠకులకు తెలియజేయడం కోసం ఇక్కడ ప్రచురిస్తున్నాము. " హ్రజత్ ఖలీఫతుల్ మసీహ్ సాని గారి యూరప్ పర్యటన మరియు పైఘామీల ఈర్ష్య, అసూయలు. " యూరప్ పర్యటన ముల్లు మౌల్వీ ముహమ్మద్ అలీ గారి గొంతులో " మహమూద్ దిమిష్కస్‌లో - పైఘామీలు వికృతములో" " మహ్మూద్ ప్రమాణంలో - ఈర్ష్యాపరులు నరకంలో " ఈ శీర్షికలను హ్రజత్ డాక్టర్ మీర్ ముహమ్మద్ ఇస్మాయీల్ సాహెబ్ రజియల్లాహ్ అన్‌హు గారు వ్రాసారు. దీని ద్వార పైఘామీలలో ఈ పర్యటన ఎంతటి శోకాన్ని మిగిల్చిందో అర్థం చేసుకోవచ్చును. హుజూర్ రజికు కూడ తమ రచనలను వ్రాయవలసి వచ్చింది.

పై రెండు శీర్షికలను కలుపుతూ ఒక పద్యపంక్తిని ఏర్పాటు చేయడమైనది. దానిని కూడ చదవండి.

**మహ్మూద్ ప్రయాణంలో ఈర్ష్యాపరులు నరకంలో !**
**యూరప్ పర్యటన ముల్లు మౌల్వీ ముహమ్మద్ అలీ గొంతులో!!**

ఇవేకాకుండా ఇంకా చాలా శీర్షికల పేరుతో వారికి సమాధానాలను ఇవ్వడం జరిగింది. మొత్తానికి హుజూర్ రజియల్లాహు అన్హు గారు కూడ వారి ఆరోపణలకు ఇచ్చిన సమాధానాలలో సంక్షిప్త సమాధానాలను ఇక్కడ పేర్కొంటున్నాము. ఇవి హుజూర్ రజియల్లాహు అన్హు గారి ప్రయాణ లక్ష్యాన్ని స్పష్టముగా తెలియజేయుచున్నాయి. హుజూర్ రజియల్లాహ్ అన్హు ఇలా తెలిపారు.

"ఒకవేళ ఈ ప్రమాణంలో మేము ఏ పని చేయకుండా కేవలం విహార యాత్రనే కొనసాగించిన కూడ ఆరోపణకు అవకాశమే లేదు. ఎందుకనగా ఈ ప్రయాణం రెండు భవిష్యవాణులను పూర్తి చేయడం కోసం చేసిన ప్రయాణము. ఒకటి దిమిష్కను గూర్చి అం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం చేసిన భవిష్యవాణి. మరొకటి ఇంగ్లాండ్‌ను గూర్చి హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం చేసిన భవిష్యవాణి. కావున ఒకవేళ మేము మా నగదుతో ....... కొన్ని భవిష్యవాణులను పూర్తి గావించడం కోసం ఈ ప్రయాణంను చేసినచో అందుకు వారికి ఆరోపణ చేయవలసిన అవకాశం ఎందుకు ఉంటుంది?. "(అల్ ఫజల్ ఖాదియాన్ దారుల్ అమాన్. 4 అక్టోబర్ 1924, పేజి 4, కాలం 2)

**ఒక సంపూర్ణ వ్యవస్థను ప్రారంభించడం.**

హజ్రత్ ముస్లెహ్ మౌవూద్ రజియల్లాహ్అన్హు ఈ పర్యటన యొక్క లక్ష్యము మరియు ఉద్దేశమును గూర్చి వివరిస్తూ ఇలా తెలిపారు:

"నా దృష్టిలో ఏ లక్ష్యాల కొరకు ఈ ప్రయాణం చేయవలసి వస్తుందో వాటిలో ఒకటి హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి దివ్య స్వప్నాలను పూర్తి చేయడం. ...... రెండవది ధార్మిక లక్ష్యము, దాని ప్రచారం చేయడం అనగా మన జమాఅత్ యొక్క పని ప్రపంచం మొత్తం ఇస్లాంను గూర్చి ప్రచారం చేయడం. ప్రపంచం మొత్తాన్ని ఇస్లాం పరిధిలోకి తీసుకరావడం బాధ్యత మనపై ఉన్నందున, ఇందుకోసం మనం ఒక సంపూర్ణమైన వ్యవస్థను రూపొందించ వలసిన అవసరం కూడ మనపై ఉన్నది. ....... ఈ వ్యవస్థను రూపొందించడం కోసం వర్తమాన ఖలీఫా పాశ్చిమ దేశాల పరిస్థితులను ఆయా దేశాలకు వెళ్ళి చూడవలసిన అవసరం ఎంతైన ఉన్నది. ......... యూరోపియన్‌లు ఇస్లాం సిద్ధాంతాలను స్వీకరించుటకు నేడు సిద్ధముగా ఉన్నారు. కాని వారు తమ అలవాట్లను వదులుకోవడానికి ఏ మాత్రం సిద్ధముగా లేరు. కేవలం వారు వదులు కోవడానికి సిద్ధముగా లేకపోవడమే గాకుండా ఆసియా మరియు ఆఫ్రికా ప్రజలను కూడ తమకు అనుగుణముగా మార్చుకోని ఇస్లాంనే ఈ ప్రపంచం నుండి కనుమరుగు చేయాలని చూస్తుంది. వారి జీవనశైలి, వారి సాంప్రదాయాలు మనకు పూర్తి భిన్నముగా ఉన్నాయి. కావున ఒకవేళ ఇంట్లో కూర్చొని మనం వారిని గూర్చి నిర్ణయం తీసుకున్నట్లైతే అది నేలపై ఉండి చంద్రుడిని గూర్చి అభిప్రాయాలను వ్యక్తపర్చడం వలే అవుతుంది. అంతకంటే కష్టముగా కూడ కావచ్చును. ఎందుకంటే చంద్రుడి స్థితి గతులు టెలిస్కోప్ ద్వారా కూడ తెలుసుకోవచ్చును. కాని ఇక్కడ ఒక సజీవ సమాజపు సంస్కరణ లక్ష్యము. కావున దానిని కేవలం బాహ్య అంచనాలతో కాకుండా వారి మనోభావాలను, ఆలోచనలను గూర్చి మనం క్షుణ్ణముగా నిర్ణయం తీసుకోవలసి ఉన్నది. "

(దౌరయే యూరప్, అన్వారుల్ ఉలూమ్ సంపుటి 8, పేజి 385)

**శతబ్ధాల పథకాలను రూపొందించాలి.**

ఈ పర్యటన యొక్క ఒక ఉద్దేశమును గూర్చి హుజూర్ రజియల్లాహ్ అన్హు గారి పదాలలోనే వినండి!. " హుజూర్ రజి ఇలా తెలిపారు. " శతబ్ధాల తరబడి ప్రచారం చేయుటకు విదివిధానాలను రూపొందించడం" కోసం ఈ పర్యటనను చేయవలసి ఉంది. **(అల్ ఫజల్ ఖాదియాన్ దారుల్ అమాన్, 16 ఆగష్టు 1924, పేజి 3, కాలం1)**

**హుజూర్ రజియల్లాహు గారి స్వీయ కల ఒకటి పూర్తిగావించబడడం.**

హుజూర్ రజియల్లాహ్అన్హు ఇలా తెలిపారు:

" నేను ఒక కలను చూశాను.ఆ కలలో నేను లండన్‌లో ఉన్నాను. పార్లమెంట్‌కు చెందిన గొప్ప గొప్ప సభ్యులు, నవాబ్‌లు, మంత్రులు, ఇతర ప్రముఖ వ్యక్తులు పాల్గొన్నటువంటి ఒక సమావేశంలో నేను కూడ పాల్గొన్నాను. మిస్టర్ లాయిడ్ జార్జ్ మాజి ప్రధాన మంత్రి ఆ సమావేశంలో ఉపన్యసించు చున్నాడు. ఉపన్యాసం చేస్తున్నప్పుడు అతని స్థితి మారిపోయింది. అందువలన అతడు ప్రాంగణంలో అటు ఇటు తిరగడం మొదలు పెట్టాడు. ప్రజలందరు తనను పిచ్చివాడిగా ఆలోచిస్తున్నారని ఆలోచిస్తూ ఆందోళన చెందుతున్నట్లుగా కనిపించసాగాడు. ప్రజలందరు వరుస క్రమంలో నిలబడి యున్నారు. అతడు ఇంకా త్వరత్వరగా అటు ఇటు తిరుగడం ప్రారంభించాడు. అంతలోనే లార్డ్ కర్జన్ గారు ముందుకు వచ్చి అతని చెవిలో ఏదో విషయం చెబుతాడు. అప్పుడు లాయిడ్ జార్జ్ అక్కడే నిలబడి నెమ్మదిగా లార్డ్ కర్జన్‌తో ఏదో చెబుతాడు. ఆ విషయాన్ని లార్డ్ కర్జన్ కూడ తన చుట్టు ప్రక్కల ఉన్న వారికి ఆ విషయాన్ని చెబుతాడు. ప్రజలందరు పరుగెత్తుకుంటూ వచ్చి ప్రాంగణంలో ఉన్నటు వంటి గుమ్మం వైపు వెళ్ళిపోయారు. బయట తూర్పు దిశలోకి త్రొంగి చూడడం ప్రారంభించారు. వారు చేస్తున్న ఆ పనిని చూసి నాకు ఇంకా ఆశ్చర్యం కల్గింది. ఖాజి అబ్దుల్లాహ్ సాహెబ్ నా వద్ద నిలబడి ఉన్నారు. నేను వారితో అతడు వారికి ఏమని చెప్పాడు?, ప్రజలు ఎందుకు గుమ్మం వైపు పరుగెత్తారు? అక్కడ ఏమి చూస్తున్నారు? అని అడిగారు. అందుకు ఖాజి సాహెబ్ ఇలా సమాధానం ఇచ్చారు. మిస్టర్ లాయిడ్ జార్జ్ గారు లార్డ్ కర్జన్‌తో నేను పిచ్చివాడిని కాదు, నేను ఇలా అటు ఇటు తిరగడానికిగల కారణం ఏమిటనగా, మిర్జా మహ్మూద్ అహ్మద్ అహ్మదియ్యా జమాఅత్ ఇమాం గారి సైన్యం క్రైస్తవులను ఓడిస్తూ, వారిని అణిచివేస్తూ వస్తున్నది. క్రైస్తవ సైన్యం ఓటమిని చవిచూస్తున్నది అనే సమాచారం నాకు ఇప్పుడే అందింది. అందుకే నేను అలా తిరుగుతున్నాను. ఆపై అతడు కూడ కదులుతూ కదులుతూ ఆ ప్రాంతం సమీపంలోకి చేరుకున్నాడు. (దౌరయే యూరప్, అన్వారుల్ ఉలూమ్, సంపుటి 8, పేజి 383)

**"విలియం ది కంక్రర్ " అనే దివ్య స్వప్నం కూడ పూర్తి గావించబడడం.**

హుజూర్ రజియల్లాహు అన్హు ఇలా తెలిపారు:

" మీ అందరికి తెలిసే ఉంటుంది! ఈ సృష్టిపై సర్వాధికారాలు కల్గియున్నటు వంటి అల్లాహ్ నాకు ఒక దివ్యస్వప్నములో ఈ విధముగా చూపాడు. నేను ఇంగ్లాండ్‌కు వెళ్ళాను. విజయం సాధించిన సైన్యాధిపతిగా ఆ దేశంలోకి ప్రవేశిస్తున్నాను. ఆ సమయంలో నాకు విలియం ఫాతెహ్ అని నామకరణం చేయడమైనది. ......నేను ఆ స్వప్నం ద్వార విశ్వసించునది ఏమనగా ఇంగ్లాండ్ యొక్క ధార్మిక విజయం కేవలం నేను ఇంగ్లాండ్‌కు వెళ్లడం వలనే సాధ్యమవుతుంది. కావున అల్లాహ్ తాలా అనుగ్రహం వలన నేను చివరికి ఇంగ్లాండ్‌కు చేరుకున్నాను. ఇప్పుడు నా దృష్టిలో ఇంగ్లాండ్‌ను జయించుటకు ఇలా ప్రారంభం చేయడమైనది. ఆకాశంపై ఈ ఇంగ్లాండ్‌ను జయించుటకు తగిన ఏర్పాట్లు చేయడమైనది. దాని సమయం వచ్చినప్పుడు ఈ విషయం ఈ భూమండలంపై కూడ ప్రకటించబడుతుంది...... ఇంగ్లాండ్ జయించబడింది. అల్లాహ్ వాగ్దానం నెరవేరింది. దాని విజయానికి కావలసిన నిబంధనలు అనగా నేను ఇంగ్లాండ్‌కు రావాలని ఆకాశంపై నిర్ణయించ బడ్డాయి. కావున నేను ఇంగ్లాండ్‌కు చేరుకున్నాను. కావున అట్టి విజయానికి సంబంధించిన కార్యకలాపాలు ఇన్షా అల్లాహ్ ప్రారంభించబడుతాయి. ఆ సమయం రాగానే ఇన్షా అల్లాహ్ నేనువ్రాసినది నిజమైనది అని ఇతర ప్రజలు కూడ నమ్ముతారు. కొన్ని ప్రత్యేక కార్యకలపాల నిర్వహణ కొంత మంది ప్రత్యేక వ్యక్తులతో ముడిపడి ఉంటుంది అనే విషయాన్ని మూర్ఖులు అర్థం చేసుకోరు. మొత్తానికి అల్లాహ్ అలా ఇంగ్లాండ్‌లో ఇస్లాం అభివృద్ది చెందు అంశంను నా ఇంగ్లాండ్ పర్యటనతోనే ముడివేసినాడు. మసీహ్ మౌవూద్ (అ) కు చూపించిన దివ్య

స్వప్నంలో కూడ హుజూర్ ఇంగ్లాండ్‌కు వెళ్ళిన తరువాతనే ఇస్లాం విజయానికి భీజం పడుతుందని తెల్పడం జరిగింది. నాకు కూడ అదే విషయాన్ని చూపించడం జరిగింది. ఎందుకనగా ప్రవక్త ఖలీఫాలు కూడ ప్రవక్తల ఉనికికి చెందినవారై ఉంటారు. కావున ఆ రెండు దివ్య స్వప్నాల అర్థం ఒక్కటే. హ్జ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం దివ్య స్వప్నం కూడ హుజూర్ (అ) ఉత్తరాధికారులు ఇంగ్లాండ్‌కు వెళ్ళుతారనే అర్థాన్ని ఇస్తుంది. నా దివ్యస్వప్నం యొక్క ఉద్దేశం కూడ హ్జ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం ఇంగ్లాండ్‌కు వెళ్ళుతారు అనియే అర్థం. కావున హ్జ్రత్ మసీహ్ మౌవూద్ (అ) తమ ఆధ్యాత్మిక ఖలీఫా ద్వారా ఇంగ్లాండ్‌కు చేరుకున్నచో ఇన్షా అల్లాహ్ ఇకపై విజయ ద్వారము కూడ తెరువబడుతుంది. ఇది అనాదే లిఖించబడింది. " (అల్ ఫజల్ ఖాదియాన్ దారుల్ అమాన్, 4 అక్టోబర్ 1924, పేజి 3, కాలం 3)

**"విలియం ది కంక్రర్ " కు చెందిన దివ్య స్వప్నం బహిర్గతముగా కూడ పూర్తి గావించబడడం.**

హ్జ్రత్ ఖలీఫతుల్ మసీహుస్సాని రజియల్లాహ్ అన్హ్‌కు ఒక దివ్యస్వప్నంలో ఇలా చూపించడం జరిగింది. వారు రజి సముద్రపు అంచున ఒక చోట దిగినారు. ఆపై వారు రజి ఒక కర్రలతో తయారు చేసిన మంచెపై నిలబడి ఒక వీరుడువలే, ఒక విజేయుడైన సైన్యాధిపతి వలే నలువైపులకు చూడసాగారు. అంతలోనే " విలియమ్ ది కంక్రర్" అనే పిలుపు వినిపించింది. హుజూర్ రజియల్లాహు అన్హ్ గారి యూరప్ పర్యటన వలన ఈ దివ్య స్వప్నం కూడ పూర్తి గావించబడింది. హుజూర్ రజియల్లాహ్ అన్హు ఈ దివ్య స్వప్నాన్ని పూర్తి చేయడం కోసం 2 అక్టోబర్ 1924వ తేదిన ప్రయాణం ప్రారంభించి పెవన్సికి చేరుకున్నారు. ఆ తరువాత అక్కడి నుండి గల్ఫ్ పెవన్సి అంచుకు చేరుకున్నారు. ఆపై ఒక పడవ ద్వారా విలియం ది కంక్రర్ దిగిన చోటుకు చేరుకున్నారు. "**(అల్ ఫజల్ ఖాదియాన్ దారుల్ అమాన్, 20 నవంబర్ 1924, పేజి 5, కాలం 2)**

హుజూర్ రజియల్లాహ్ అన్హు మరల ఇలా తెలిపారు.

" నేను యూరప్‌కు వెళ్ళాలని ఎప్పుడైతే నిర్ణయించబడిందో అప్పుడు నాకు నన్ను నేను విలియం ది కంక్రర్‌గా చూసుకున్న దివ్య స్వప్నం గుర్తుకు వచ్చింది. .......ఇంగ్లాండ్ సముద్రపు అంచున అడుగు పెట్టగానే ఇక అల్లాహ్ తాలా అనుగ్రహం వలన విజయం లభిస్తుంది అని నేను భావించు కున్నాను. అందువలన నేను ఆ రోజునే వ్యాసమును వ్రాయడం ప్రారంభించాను. ఆ వ్యాసము అల్ ఫజల్‌లో కూడ ప్రచురించబడింది. ఇంగ్లాండ్‌లో ఆధ్యాత్మిక విజయం ప్రారంభమైనది అని నేను ఆ స్వప్నంలో చూశాను. " (అల్ ఫజల్ ఖాదియాన్ 4 డిసంబర్1924, పేజి 5, కాలం3)

**దిమిష్కస్‌కు చెందిన భవిష్యవాణి ఎలా పూర్తి గావించబడింది.**

దిమిషున్‌కు చెందిన హదీస్ యొక్క పదాలు ఈ విధముగా ఉన్నాయి.

بَعَثَ اللّٰهُ تَعَالٰی الْمَسِیْحَ ابْنَ مَرْیَمَ فَیَنْزِلُ :
عِنْدَ الْمَنَارَةِ الْبَیْضَاءِ شَرْقِیَّ دِمَشْقَ بَیْنَ مَهْرُوْدَتَیْنِ وَاضِعًا كَفَّیْهِ عَلٰی اَجْنِحَةِ مَلَكَیْنِ۔

అనగా "అల్లాహ్ తాలా మసీహ్ ఇబ్నే మరియంను దిమిష్కస్‌కు తూర్పు దిశలో తెల్లటి మినార వద్ద రెండు పసుపు పచ్చని వస్త్రములు ధరించి ఉండగా ఇద్దరు దేవదూతల భుజాలపై చేతులు వేసిన స్థితిలో అవతరింప జేయును. "

**(ముస్లిం కితాబుల్ ఫతన్ బాబ్ జికరుదజ్జాల్ వ సిఫతు వ మా మఅ )**

సయ్యిదినా హ్జ్రత్ ముస్లేహ్ మౌవూద్ అలైహిస్సలాం ఈ హదీస్‌ను ఇలా విశ్లేషించారు.

ثُمَّ یُسَافِرُ الْمَسِیْحُ الْمَوْعُوْدُ اَوْخَلِیْفَةٌ مِّنْ خُلَفَآئِهٖ اِلَی الْاَرْضِ دِمَشْقَ فَهٰذَا مَعْنَی
الْقَوْلِ الَّذِیْ جَآءَ فِیْ حَدِیْثِ مُسْلِمٍ اَنَّ عِیْسٰی یَنْزِلُ عِنْدَ مَنَارَةِ دِمَشْقَ۔

(హమామతుల్ బుష్రా, పేజి 37, ఉర్దూ అనువాదం పేజి 121)

అనగా మరల మసీహ్ మౌవూద్ లేదా వారి ఖలీఫాలలో ఎవరైన దిమిష్కస్ వైపు ప్రయాణం చేయుదురు. ఈసా దిమిష్క్‌లోని మినార వద్ద అవతరించును అనే ముస్లిం హదీస్‌కు చెందిన భావం.

సయ్యిదినా హ్జ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం పైన పేర్కొనబడిన హదీస్‌ను విశ్లేషిస్తూ ఇలా తెలిపారు.

"ఒకవేళ బహిర్గతముగా ఈ కొన్ని హదీస్‌లు ప్రస్తుతం మేము ఉన్న పరిస్థితులకు అనుగుణముగా లేకపోయినప్పటికి వాటిని భావరీత్య చూసినా కూడ అందులోఎలాంటి పొరపాటు ఉండదు. ఎందుకనగా ఈ భవధీయుడిని సంపూర్ణముగా అనుసరించు వారితో మరేదేని కాలంలో అల్లాహ్ తాలా తనవైపు నుండి మసీహ్‌కు ప్రాతినిధ్యం వహిస్తున్న వారితో బహుశా అల్లాహ్ తాలా ఈ భవిష్యవాణులను పూర్తి చేయవచ్చును. తమ అనుచరుల ద్వారా పూర్తిగావించబడిన కొన్ని సేవాకార్యక్రమాలు కూడ తామే స్వయముగా తమ స్వహస్తాల ద్వారా చేసినట్లు అవుతుందని ప్రతి ఒక్కరికి తెలుసు. ప్రత్యేకించి కొంత మంది అనుచరులు మా అనుసరణలో లీనమై పూర్తిగా మమ్ము పోలిన స్థితికి చేరుకోవచ్చును. పైగా అల్లాహ్ తాలా మాకు అనుగ్రహించిన స్థితిని తన అనుగ్రహంతో వారికి కూడ ప్రతీకగా అనుగ్రహించ వచ్చును. అలాంటప్పుడు నిస్సందేహముగా వారి ప్రతికార్యక్రమాలలో మా ప్రభావం కూడ ఉన్నట్లే అవుతుంది. ఎందుకనగా ఎవరైతే మా మార్గంను అనుసరిస్తారో వారు మా నుండి వేరుగా పరిగణించబడరు. అదే విధముగా మా లక్ష్యమును మాలో ఒకరిగా నెరవేర్చినచో వారు వాస్తవానికి మాలో మమేకం అయినవారే అని అర్థం. "**(ఇజాలే అవ్‌హామ్, భాగం 1, రూహానీ ఖజాయిన్ సంపుటి 3, పేజి 316)**

సయ్యిదినా హ్జ్రత్ ముస్లేహ్ మౌవూద్ రజియల్లాహ్ అన్హు దిమిష్కస్‌లోని మినార వద్ద మసీహ్ అవతరించు భవిష్యవాణిని పూర్తి గావించ బడిన విషయాన్ని గూర్చి ఇలా తెలిపారు. వాస్తవానికి హుజూర్ రజి ఈ పర్యటనలో భాగంగా దిమిష్కస్‌కు కూడ వెళ్ళారు.

"సయ్యద్ వలిఉల్లాహ్ షా సాహెబ్ గారికి మౌల్వీ అబ్దుల్ ఖాదిర్ సాహెబ్ అనే ఒక మిత్రుడు ఉన్నాడు. నేను వారిని " మీ దృష్టిలో హ్జ్రత్ ఈసా అవతరించునట్టి మినార ఎక్కడ ఉన్నది?" అని అడిగాను. అందుకు అతడు "మస్జిద్ ఉమవియ్యకు చెందిన మినార " అని సమాధానం ఇచ్చాడు. కాని మరొక మౌల్వీ "క్రైస్తవుల వీధిలో ఉన్నది" అని చెప్పాడు. మరొక మౌల్వీ " ఈసా స్వయముగా నిర్మిస్తాడు " అని చెప్పాడు. కావున ఆ మినార ను చూడాలనే ఆత్రుతా నాలో పెరిగింది. ఉదయం వేళ నేను హోటల్‌లోనే నమాజ్ చదివించాను. ఆ సమయంలో నేను మరియు జుల్ఫిఖార్ అలీ గారు మరియు డాక్టర్ హష్మతుల్లాహ్ గార్లు ఉన్నారు. అనగా నమాజ్ చదవడం కోసం వెనకాల నిలబడ్డారు. నేను సలాం చెప్పి చూడగా, నాకు ఎదురుగా ఒక మినార కనిపించింది. మా మధ్యలో మరియు ఆ మినార మధ్యలో కేవలం ఒక దారి మాత్రమే ఉన్నది. ఇదే ఆ మినార అని నేను అన్నాను. పైగా ఆ మినార మాకు తూర్పు దిశలో ఉన్నది. ఇదొక్కటే అక్కడ ఉన్నటు వంటి తెల్లటి మినార. మరొకటి లేదు. మస్జిద్ ఉమవియ్యా వారి మినార నీలం రంగులో ఉన్నది. వెనకాల ఇద్దరే నమాజీలు ఉన్నందున నేను వారితో ఆ హదీస్‌కూడ పూర్తి గావించబడింది అని అన్నాను. **(అల్‌ఫజల్ ఖాదియాన్ 4 డిసంబర్1924, పేజి 6-7)**

మినార వద్ద హుజూర్ రజి బసచేయడం వాస్తవానికి మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి అవతరణగానే భావించవచ్చును. ప్రథమ అంశం: మసీహ్ అనగా మసీహ్ ఖలీఫా అని స్వయముగా హ్జ్రత్ మసిహ్ మౌవూద్ అలైహిస్సలాం భవిష్యవాణి చేశారు. అలా ఆ ఖలీఫా మసీహ్‌కు ప్రతినిధిగా, మసీహ్‌కు ప్రతీకగా కూడ నిలుస్తారు. జమాఅత్ సాహిత్యం పట్ల అవగాహన కల్గినవారు ఈ విషయాన్ని చాలా బాగా అర్థం చేసుకోగలరు. అయితే ఒక అపరిచిత వ్యక్తికూడ హుజూర్ రజిను మసీహ్‌గా పిలువకుండా ఉండలేదు. అందుకు కారణంను హుజూర్ రజియల్లాహు అన్హు ఇలా తెలిపారు. **( 26వ పేజిలో చదవండి)**

# సయ్యదినా హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ రజియల్లాహు అన్హు గారి యూరప్ పర్యటన 1924 కు చెందిన నివేదిక.

(హాఫిజ్ సయ్యద్ రసూల్ నియాజ్, ముబల్లిఘ్ సిల్‌సిలా నషర్ వ ఇషాఅత్ ఖాదియాన్)

**11 జులై 1924వ సం॥**

**శుక్రవారం రోజున బెహిష్తి మఖ్బరాలో మూడు సార్లు దుఆ:**

జులై 11వ తేదిన ఉదయం హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ రజియల్లాహు తాలా అన్హు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం గారి మజార్ సన్నిధిలో దుఆ చేయడం కోసం బెహిష్తి మఖ్బరకు వెళ్ళారు. హుజూర్ రజి మజార్‌కు తూర్పు దిశలో ఉన్నటు వంటి ద్వారం వద్ద నిలబడి చాలా సమయం వరకు దుఆలు చేశారు. ఆ తరువాత దక్షిణ దిశలో ఉన్నటు వంటి నంగల్ నుండి నడుస్తూ కాల్వాc సమీపంలో ఉన్నటు వంటి రహదారి వరకు చేరుకోని వేరొక దారి ద్వారా బెహిష్తి మఖ్బరాకు తిరిగి వచ్చారు. ఆ తరువాత మజార్ వద్ద రెండవసారి దుఆ చేశారు. అదే రోజు మఘ్‌రిబ్ నమాజ్ తరువాత మూడవసారి బెహిష్తి మఖ్బరాకు వెళ్ళి మరల మజార్ వద్ద దుఆ చేశారు.

**మస్జిద్ అక్సాలో వీడ్కోలు సమావేశం:**

జుమా నమాజ్ తరువాత మస్జిద్‌లో ఉన్నటు వంటి సభ్యులందరు హుజూర్ రజిను కలవడానికి వచ్చారు. వారందరు హుజూర్ రజితో కరచాలనం చేయు భాగ్యాన్ని పొందారు. హుజూర్ రజి అసర్ నమాజ్ మస్జిద్ ముబారక్‌లో చదివించారు. ఆ తరువాత హుజూర్ రజి మస్జిద్ అక్సాకు వెళ్ళారు. అక్కడ చాలా మంది హుజూర్ రజితో మరియు హుజూర్ రజితో పాటు పర్యటనకు బయలుదేరుతున్న సభ్యులందరితో కలిసి ఫోటో తీయించుకున్నారు. ఆ సమయంలో హజ్రత్ డాక్టర్‌మీర్ ముహమ్మద్ ఇస్మాయిల్ సాహెబ్ రజిగారి ఒక పద్యమును మదర్స అహ్మదియ్యకు చెందిన ఒక విద్యార్థి మలక్ అబ్దుల్ అజీజ్ గారు ఆవేదనతో కూడిన స్వరంతో వినిపించారు. ఆ పద్యమును వినిపిస్తున్నప్పుడు హుజూర్ రజి కన్నీరు కార్చారు. చివరి వరకు తమ ముఖమును చేతి రుమాలుతో తూడ్చుకుంటూనే ఉన్నారు. పద్యము యొక్క బాధతప్త పంక్తులు బాధించే మనస్సుకు మరియు ఆవేదన నిండిన మనస్సుకు ప్రతీకగా నిలిచాయి. ఆ పంక్తులు అనేక మంది కన్నులను తడుపుతూ వారి మనోభావాలను ప్రతిభింబింపజేయు హక్కును నెరవేర్చినాయి.

**ఖాదియాన్ నుండి ప్రయాణం:**

జులై 12 ప్రయాణపు రోజు. ప్రాత:కాలపు సమయంలోనే హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి మజార్ వద్ద హుజూర్ రజి దుఆ చేశారు. ఆ రోజు ప్రజలు ఫజర్ నమాజ్ తరువాత నుండే మస్జిద్ ముబారక్ ప్రక్కన ఉన్నటు వంటి దారిలో ఏకం కావడం ప్రారంభించారు. ఉదయం 8 గంటల ప్రాంతంలో హుజూర్ రజి దుఆ చేస్తున్నారు అని ప్రకటన చేయబడింది. అందరు దుఆ కోసం చేతులు ఎత్తారు. హుజూర్ రజి బైతు ద్దుఆలో కూర్చొని సుదీర్ఘమైన దుఆ చేయించారు. ఆ తరువాత ఇంటి నుండి బయటికి వచ్చారు. ప్రజలు కరచాలనం కోసం ఆత్రుతతో ముందుకు వచ్చారు. కాని దారియొక్క మూల మలుపు వద్ద కరచాలనం చేయబడు తుందని ప్రకటించడం జరిగింది. నిజానికి దారిలో నిర్వాహకులు హుజూర్ రజి చుట్టూ నిలబడి ప్రజలను వెనకకు పంపించే ఏర్పాట్లు చేసుకున్నారు, కాని జనసమూహంను అదుపు చేయలేక పోయారు. చాలా మంది ఒకరిపై మరొకరు పడిపోయారు. కాని ఎలాంటి తిరస్కరణలు లేకుండానే వెంటనే మరల నిలబడేవారు, ముందుకు వెళ్ళేందుకు తీవ్రముగా ప్రయత్నించేవారు. జనసమూహం వేగంగా నడవడం వలన దారిలో ఉన్నటు వంటి దుమ్ము, దూళి మేఘాల వలే ఆకాశాన్ని విస్తరించింది. హుజూర్ రజికు ఎక్కడ ఇబ్బంది కల్గుతుందో అనే ఆలోచనతో నిర్వాహకులు ప్రజలను హుజూర్ సమీపంనకు రాకుండా అడ్డుపడినారు. కాని హుజూర్ రజి అట్టి చర్యను అయిష్ట పడినారు. ఎవరిని అడ్డుకోవద్దు అని ఆదేశించారు. అదే విధముగా నేను కూడ నెమ్మదిగానే నడుస్తాను, మీరు కూడ నెమ్మదిగానే నడవండి. ఫలితముగా దుమ్ము, దూళి పైకి ఎగరదు అని తెలిపారు. హుజూర్ రజి మూల మలుపుకు చేరుకున్నారు. అక్కడికి ముందు నుండే చాలా మంది ప్రజలు ప్రత్యేకించి మహిళలు పెద్ద ఎత్తున చేరుకున్నారు. ప్రజలందరితో కలిసి మరల దుఆ చేయించారు.

దుఆ చేసిన తరువాత సమూహంతో ఫోటో దిగారు. హుజూర్ రజి తమ తల్లిగారైన హజ్రత్ ఉమ్ముల్ మోమినీన్ రజి గారి ఆదేశం మేరకు వారిని మర్యాద పూర్వకముగా కలవడం కోసం పురుషుల సమూహం నుండి బయటికి వచ్చారు. హజ్రత్ ఉమ్ముల్ మోమినీన్ రజియల్లాహ్ తాలా అన్హా గారు చాలా సమయం హుజూర్ రజిను ఆలింగనం చేసుకోని తల్లిప్రేమ, ఆప్యాయత, అభిమానంలను అందించారు. ఆపై వేలాది ఆశిస్సులను ఇచ్చారు. ఆ తరువాత హుజూర్ రజి మోటర్‌వాహనం వద్ద నిలబడ్డారు. సభ్యులు ఒకరి తరువాత మరొకరుగా వచ్చి హుజూర్ రజితో కరచాలనం చేసి, దారికి మరోవైపు వరుసగా నిలబడేవారు. సభ్యులందరు కరచాలనం చేసిన తరువాత హుజూర్ రజి వాహనంలో కూర్చున్నారు. హుజూర్ రజితో పాటు పర్యటనకు వెళ్ళుచున్న వారు కూర్చున్న వాహనంతో కలిసి రెండు వాహనాలు అల్లాహ్ అక్బర్ అనే నినాదాల మధ్యలో బయలుదేరినాయి. **(అల్ ఫజల్ 15 జులై 1924, పేజి 1-2)**

ఈ బృంధం బటాలకు చేరుకోవడంలో ఆలస్యమైనది. రైల్వే స్టేషన్‌లో ప్లాట్‌ఫారంపై రైలు సిద్ధముగా ఉన్నది. బటాల జమాఅత్‌కు చెందిన మరియు ఇతర మిత్రులతో కూడిన అసంఖ్యాకమైన జనసంద్రోహము హుజూర్ రజిను చూడడానికి వేచియున్నది. మరోవైపు హుజూర్ రజి తమ తోటివారితో కలిసి బటాల స్టేషన్‌కు చేరుకున్నారు. అల్లాహ్ అక్బర్ అనే నినాదాలు మిన్నంటాయి.

**బటాల నుండి ప్రయాణం:**

రైలు బటాల నుండి జయంతిపూర్ స్టేషన్‌కు చేరుకున్నది. అక్కడ కూడ హుజూర్ రజిను చూడడానికి ప్రజలు తండోపతండాలుగా రైలుకు ఎదురు వచ్చారు. అమృతసర్ స్టేషన్‌లో జమాఅత్ సభ్యులు ఇంకా అధికముగా ఎదురు చూడసాగారు. లాహోర్ మరియు అమృతసర్ మరియు చుట్టు ప్రక్కల ఉన్నటు వంటి జమాఅత్ సభ్యులందరు హుజూర్ రజి గారు వస్తున్న విషయాన్ని తెలుసుకోని అక్కడ ఏకమయ్యారు. లాహోర్ మరియు అమృతసర్ జమాఅత్ సభ్యులు ఫోటో కూడ దిగారు.

**బ్యాస్:**

రైలు అమృతసర్ నుండి బ్యాస్ స్టేషన్‌కు చేరుకోగా, ముందస్తు సమాచారం ప్రకారం హుజూర్ రజి ఫోటో కొరకు బయటికి వచ్చారు, అక్కడ హుజూర్ రజి గారివి మూడు విభిన్న ఫోటోలు తీసుకోవడం జరిగింది.

**జలంధర్, ఫగ్వాడ, ఫలోర్:**

జలందర్ నగరం, జలందర్ క్యాంట్, ఫగ్వాడ మరియు ఫలోర్ స్టేషన్‌లకు కూడ చాలా పెద్ద సంఖ్యలో హుజూర్ రజి గారి అభిమానులు చేరుకున్నారు. అక్కడ జలంధర్ మరియు హోషియార్ పూర్ జిల్లాలకు చెందిన జమాఅత్ సభ్యులు ఏకమై, తమ తమ అభిమానాలను, స్వచ్ఛతను వ్యక్తపరిచారు.

**లుధియానా:**

లుధియానాలో ఆ నగర జమాఅత్ సభ్యులే కాకుండా, చుట్టు

ప్రక్కల ఉన్నటు వంటి గ్రామీణ ప్రాంతాలకు చెందిన జమాఅత్ సభ్యులు ఏకమైనారు. లుధియాన జమాఅత్ ఈ శుభసందర్భమును పురస్కరించుకోని సంతోషంతో రైలులో ఉన్న వారందరికి పాలు మరియు చల్లటి పానియాలను పంచిపెట్టారు. జలంధర్ స్టేషన్‌లో జమాఅత్ సభ్యులు చల్లటి సోడాలను పంచిపెట్టగా, హోషియార్ పూర్ జమాఅత్ వారు మామిడి పండ్లను పంచిపెట్టారు.

**ఖన్నా:**

హజ్రత్ మున్షి అబ్దుల్లాహ్ సాహెబ్ సన్నూరీ రజి గారి ప్రచారం వలన ఏర్పడిన గౌస్‌ఘడ్ జమాఅత్ సభ్యులు 18 మైళ్ళ దూరం కాలినడకన ప్రయాణించి ఖన్నా రైల్వే స్టేషన్‌కు చేరుకున్నారు. .... ఒక మహిళ చాలా ధైర్యమును ప్రదర్శించినది. రైలు బయలుదేరుటకు ఈలను ఊదడం జరిగింది. అందుకు రైలు బయలుదేరబోతుంది, కావున క్రింది నుండే సలాం తెలియజేయుము అని మిత్రులు ఆ మహిళను అడ్డుకున్నారు. కాని ఆ మహిళ ఎవరి మాటలను వినకుండా బురఖాతోనే రైలులోకి చేరుకోని హుజూర్ రజి సన్నిధికి చేరుకోని సలాం తెల్పినది. అప్పటికే రైలు బయలుదేరింది. ఆ మహిళ దిగడానికి ప్రయత్నించింది కాని ఫలితం లేకపోయింది. అందువలన పరుగులుతీస్తున్న రైలు నుండి క్రిందికి దూకింది. క్రింద పడినచో బహుశా తల పగిలిపోయేది, శరీరం మొత్తం రక్తంతో నిండిపోయేది, కాని ఒక అహ్మది మిత్రుడు ముందుకు పరుగెత్తి చిన్న పిల్లలను చేతులోకి తీసుకున్నట్లుగా చేతులు ముందుకు చాపి ఆ మహిళను చేతిలోకి తీసుకున్నాడు.

**రాజ్‌పూర స్టేషన్:**

రాజ్‌పూర స్టేషన్‌లో పటియాల జమాఅత్ సభ్యులు భోజన ఏర్పాట్లు చేశారు. భోజనమును మిత్రులందరికి సరిపడా వడ్డించడం జరిగింది. అంబాలా క్యాంట్ వరకు మిత్రులు భోజనాన్ని వడ్డిస్తూ, పానియాలను త్రాపించుతూ వెళ్ళారు.

**ముజఫ్ఫర్ నగర్ మరియు మీరట్:**

ముజఫర్ నగర్ మరియు మీరట్ క్యాంట్‌కు చెందిన జమాఅత్ సభ్యులు హుజూర్ రజి గారి మర్యాద పూర్వకముగా కలవడం కోసం మరియు హుజూర్ రజి చేతిని ముద్దాడడం కోసం వచ్చారు. అట్టి భాగ్యమును పొందిన తరువాత తిరిగివెళ్ళిపోయారు. ఆ తరువాత గాజియాబాద్ నుండి చివరికి డిల్లికి రైలు చేరుకున్నది.

**డిల్లి స్టేషన్, జులై 13వ తేది:**

జమాఅత్ సభ్యులు ఎంతో వైభవముగా స్వాగత బ్యానర్‌ను సిద్ధము చేసుకోని ప్లాట్‌ఫారంపై హుజూర్ రజిను స్వాగతించడం కోసం వేచి యున్నారు. ఫోటో కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేయబడ్డాయి. డిల్లి జమాఅత్ సభ్యులు మధ్యాహ్న భోజన ఏర్పాట్లు కూడ చేశారు. పాలు, టీ, చల్లటి పానియాలను కూడ తగిన ఏర్పాట్లు చేశారు. బరేలీ, షాజహాన్ పూర్ జమాఅత్‌లకు చెందిన సభ్యులు మరియు ఖాయిమ్ గంజ్ జమాఅత్‌కు చెందిన అబ్దుల్ గఫ్ఫార్ ఖాన్ గారు కూడ డిల్లి స్టేషన్‌కు చేరుకున్నారు. అలీఘడ్ నుండి డాక్టర్ ఎక్బాల్ అలీ సాహెబ్ అఫీ అన్‌హూ గారు కూడ విచ్చేశారు.

డిల్లి నుండి బయలుదేరి అనేక స్టేషన్‌లు దాటిన తరువాత ఒక చోట రైలు ఆగింది. అక్కడ కూడ ఇద్దరు ముగ్గురు మిత్రులు హుజూర్ రజిను కలవడానికి వచ్చారు. బహుశా వారు బల్బ్ గఢ్ జమాఅత్‌కు చెందిన వారై ఉండవచ్చును. రైలు ప్రయాణంలో మిత్రులకు డిల్లి జమాఅత్ ఏర్పాటు చేసిన భోజనాన్ని వడ్డించడం జరిగింది.

**మథురా:**

మథురా స్టేషన్‌లో ఆగ్రా జమాఅత్ సభ్యులు వేచి ఉన్నారు. అల్లరులను, అలజడులను, మార్గభ్రష్టతమును అణివేయునట్టి మన నాయకుడు కూడ వచ్చారు. ఫరఖ్ ఆబాద్ మరియు మైన్ పూర్ ప్రాంతానికి చెందిన మాస్టర్ ముహమ్మద్ షఫీ సాహెబ్ అస్లం మరియు మౌల్వీ గులాం ముహమ్మద్ సాహెబ్‌లు కూడ వచ్చారు. ఫోటో దిగుటకు ఏర్పాట్లు చేయబడినందున వారు ఫోటో దిగారు. ఆపై మిత్రులందరు మథురా నుండి ఆగ్రా జంక్షన్ వరకు హుజూర్ రజితో కలిసి ప్రయాణం చేశారు.

భూపాల్: ఆగ్రా నుండి బయలుదేరినా రైలు గ్వాలియర్, జాన్సీ, బీనా నుండి ప్రయాణిస్తూ మధ్యరాత్రి వరకు భూపాల్ స్టేషన్‌కు చేరుకున్నది. అక్కడ గౌ॥ బాబూ అలీ భక్ష్ గారు మరియు మిగిలిన జమాఅత్ సభ్యులందరు ఒక టిన్ నెయ్యి డబ్బాతో స్టేషన్‌కు చేరుకున్నారు. వారితో పాటు హజ్రత్ మౌల్వీ ఉబైదుల్లాహ్ సాహెబ్ బిస్మిల్ మరియు ఇతర ఒకరిద్దరు మిత్రులు కూడ ఉన్నారు. భూపాల్ నుండి ముంబై చివరి స్టేషన్ అయినా విక్టోరియా టెర్మినల్ వరకు మరెలాంటి జమాఅత్ మార్గ మధ్యలో కలువలేదు.

**అజ్‌హా (బక్రీద్) పండుగ నమాజ్, జులై 14:**

14 జులై 1924వ తేదిన బక్రీద్ పండుగ వచ్చినందున హుజూర్ రజి మన్మాడ్ రైల్వే స్టేషన్‌లోని ప్లాట్‌ఫారంపై పండుగ నమాజ్ చదువించారు, ఆ తరువాత సంక్షిప్తముగా ప్రసంగించారు. ప్లాట్‌ఫారంపై నుండి రైలులోకి వెళ్ళిన తరువాత రైలులోపల దుఆ చేయించారు.

**ఆంగ్లములో సంభాషించడం:**

13వ తేది సాయంత్రం హుజూర్ రజి మిత్రులందరు పరస్పరం ఆంగ్లభాషలో మాట్లాడుకోవాలని, ఒకవేళ ఎవరైన ఉర్దూలో మాట్లాడినచో వారు ఒక అణ ను జరిమానగా చెల్లించాలని ఆదేశించారు. ఆంగ్ల భాష తరువాత అరబి భాషలో కూడ మాట్లాడుకోవడానికి అనుమతించారు. కాని ఎవరైన అన్యులు ప్రక్కన ఉన్నచో అప్పుడు మాత్రమే ఉర్దూ మాట్లాడుటకు అనుమతినిచ్చారు.

**ముంబై చేరుకోవడం:**

ముంబై స్టేషన్‌కు మధ్యాహ్నపు చివరి సమయమైన 5 గంటలకు రైలు చేరుకున్నది. జమాఅత్ సభ్యులు కూడ చేరుకున్నారు. వాహనాలు కూడ అందుబాటులో ఉన్నాయి. ఫోటో గ్రాఫర్ కూడ అందుబాటులో ఉన్నాడు. కరచాలనం చేసిన తరువాత ఫోటోలు దిగారు. మైముని బిల్డింగ్ పేరు గల భవనానికి సాయంత్రం 7 గంటలకు చేరుకున్నారు.

ముంబై చేరుకోవడంతోనే థామస్ కిక్ కంపెని నుండి ఎస్ ఎస్ ఆఫ్రీకా పేరు గల వారి నౌక ఉదయం 8గంటల 30 నిమిషాలకు బయలు దేరుతుంది అనే సమాచారం అందినది. కావున ప్రాత:కాలం 6 గంటల సమయానికే మనం బయలుదేరాలని హుజూర్ రజి తెలిపారు.

**ముంబై:**

ముంబై చేరుకోని రైలు నుండి దిగడంతోనే మాకు మొదటి సందేశంగా నౌక ప్రాత:కాలం బయలుదేరుతుందనే సమాచారం అందినది. ఆ వార్త మా అందరిని ప్రభావితం చేసింది. ఎందుకనగా కావలసిన సమాగ్రి ముంబైలోనే కొనుగోలు చేయవచ్చునని మేము ఎలాంటి కొనుగోలు చేయలేదు. కాని ఇప్పుడు అది సాధ్యం కాదు. చాలా వరకు ప్రయత్నించాము. చాలా కష్టపడ్డాము. రాత్రి మొత్తం మేలుకువగానే గడిపాము. అయినా కూడ ఎలాంటి ప్రయోజనం లేకుండా పోయింది. నిత్యవసర సరుకులలో అధిక భాగం కొనుగోలు చేయకుండానే మిగిలిపోయాయి.

**ముంబై నుండి ప్రయాణం మరియు అదన్‌లో పర్యటన:**

మరుసటి రోజు అనగా 15 జులై 1924 సం॥ లో సుమారు ఉదయం 7 గంటలకు హుజూర్ రజి తమ మిత్రులతో కలిసి ముంబై ఓడరేవుకు చేరుకున్నారు. వీడుకోలు పలుకుటకు జమాఅత్ సభ్యులు ఓడరేవు వద్దకు అధిక సంఖ్యలో చేరుకున్నారు. హుజూర్ రజి ఆ సందర్భములో ఒక సుదీర్ఘమైన, మనస్సు చెలించు విధముగా దుఆ చేయించారు. ఒకవైపు ఓడ బయలుదేరు సమయమైనది. కాని ఓడలో ఉన్నటు వంటి అధికారులపై కూడ ఆ దృశ్యం ఎంతటి ప్రభావాన్ని చూపిందనగా వారు దుఆను

ముగించమని చెప్పలేక పోయారు, ఓడను ప్రారంభించలేక పోయారు. చివరికి హుజూర్ రజి దుఆ ముగించారు. హుజూర్ రజి దుఆలతో జమాఅత్ సభ్యులను సాగనంపారు. అస్సలాము అలైకుం, ఖుదా హాఫిజ్‌లతో కూడిన నినాదాలతో ఆకాశం మారుమ్రోగసాగింది. ఓడను ఒక చిన్నపాటి నౌక తో కదిలించారు. జమాఅత్ సభ్యులు మరోకవైపు నిలబడి ఉన్నారు. హుజూర్ రజి మనస్సులోనే దుఆలు చేస్తున్నారు. ఒక్కసారిగా హుజూర్ రజిలో ఉత్సాహం పొంగుకొచ్చింది. ఫలితముగా చెమ్మగిల్లుతున్న కన్నులతోనే జమాఅత్ కొరకు హుజూర్ రజి ఎంతో దగ్ధతతో, విలాపనతో సుదీర్ఘమైన దుఆ చేశారు.

ఓడ బయలుదేరింది, మిత్రులు చాలా వేగంగా కన్నుల నుండి దూరముగా వెళ్ళుచున్నారు. కాని హుజూర్ రజి ప్రేమాభిమానం మరియు ఆప్యాయతల అద్భుత దృశ్యం ఆ సందర్భములో చూడడానికి లభించింది. అనగా ఓడకు చెందిన ఏ భాగంలో జమాఅత్ సభ్యులు సమీపంలో కనిపిస్తున్నారో ఆ భాగం వైపు హుజూర్ రజి స్వయముగా వెగంగా వెళ్ళేవారు. కొన్ని సార్లు ఒక వైపు, మరికొన్నిసార్లు మరొక వైపు. కొన్నిసార్లు మధ్యలో నిలబడి జమాఅత్ సభ్యుల సమీపంనకు చేరుకోని దుఆ చేసేవారు. ఆ సమయంలో వర్షం కురుస్తుంది. హుజూర్ రజి దుస్తువులు తడిసిపోసాగాయి. అయినప్పటికి హుజూర్ రజికు జమాఅత్ సభ్యుల పట్ల ఉన్నటు వంటి మనస్ఫూర్తి ప్రేమాభిమానపు జ్వాల హుజూర్ రజి ఆందోళనకు గురి చేయుచున్నది. అందువలన హుజూర్ రజి ఆ ఓడలో నలువైపుల ఎంతో ఆత్రుతతో చుట్టు తిరిగేవారు. అలా నెమ్మది నెమ్మదిగా ఓడరేవులో ఉన్నటు వంటి జమాఅత్ సభ్యులు కన్నుల నుండి పూర్తిగా దూరమైపోయారు. (అనగా అప్పటికే ఓడ చాలా దూరం ప్రయాణించింది).

**టెలిగ్రాం ద్వారా సందేశం:**

ముంబై నుండి ఓడ బయలుదేరిన విషయాన్ని వివిధ నగరాలకు తెలియజేయుటకై మౌల్వీ రహీం భక్ష్ సాహెబ్ గారు అజీజ్ బాబూ అబ్దుల్ ఘని గారిని పంపించారు. ఉదా॥ లండన్, ఈజిప్ట్, ఖాదియాన్ మొ॥. ఆ అజీజ్ గారు పై సందేశాన్ని తెలియజేయుటకై ఒక టెలిగ్రాంను పంపించారు. ఆ సందేశం మూడు రోజుల తరువాత ఒక వైర్లెస్ సెట్ ద్వారా ఓడలో ఉన్నటు వంటి మాకు కూడ అందినది. ఆ సందేశమేమనగా " ఆదేశాలన్నింటిని తూచ తప్పకుండా పాటించడం జరిగింది." ఈ టెలిగ్రాం కూడ అల్లాహ్ తాలా యొక్క అద్భుత అవిష్కరణలో ఒకటి. ఇజ స్సుహుపు నుషిరత్ (అత్తక్వీర్:11) అనే వాగ్దానం ప్రత్యేకించి హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం కోసమే. ఆ దైవ వాగ్దానం పూర్తి గావడంను చూసినప్పుడు అల్లాహ్ సన్నిధిలో మోకరిల్లవలెనని మనస్సు తపించిపోయింది. ఆ రోజునే హజ్రత్ ఖలీఫతుల్ మసీహుస్సాని రజి గారి ఆదేశం మేరకు ఒక టెలిగ్రాంను ఖాదియాన్‌కు కూడ పంపించడం జరిగింది. ఆ టెలిగ్రాం సందేశమేమనగా, " సముద్రం ప్రయాణానికి అనుకూలంగా లేదు, భాయి సాహెబ్ మరియు సియాల్ గార్లు కాకుండా మిగిలిన వారందరు అనారోగ్యమునుకు గురైనారు. హజ్రత్ గారి ఆరోగ్యం క్షేమముగానే ఉన్నది." ఈ టెలిగ్రాం 35 పదాలతో కూడినది. 26 రూపాయలు ఖర్చు అయినది. ఆ సందేశం పంపిన ప్రాంతం నుండి టెలిగ్రాం వెళ్ళిన వేగంగా చూసినచో 26 కోడీల కంటే తక్కువ ఖర్చుయే అనిపించింది. టెలిగ్రాం పంపిన తరువాత ఖాదియాన్‌కు మా పరిస్థితులను గూర్చి తెలిసింది, కావున వారు మా కోసం తప్పకుండా దుఆలు చేస్తారు, ఫలితముగా అల్లాహ్ తాలా కరుణిస్తాడు, మా ప్రయాణం అల్లాహ్ సహకరంతో సాగుతుంది అని ఓడలో ఉన్నటు వంటి మిత్రులందరికి మనశ్శాంతి, ప్రశాంతత లభించింది. (సఫరే యూరఫ్ : పేజి 17)

**ఒక సుదీర్ఘమైన చింతన:**

యూరోపియన్‌ల సాంప్రదాయం మరియు వారి మేథోశక్తిని ఎలా ఎదుర్కొగలము? అనే చింతన మరియు ఆందోళన ఈ ప్రయాణంలో హజ్రత్ ఖలీఫతుల్ మసీహుస్సాని రజికు అన్నింటి కంటే ఎక్కువగా మరియు రాత్రింభవళ్ళు కలుగసాగింది. ఈ క్రమంలోనే హుజూర్ రజి తమ మిత్రులతో ఇలా అన్నారు.

" యురోపియన్‌ల మతంను మనం ఎలా జయిస్తాము? అనే ఆంశంను గూర్చిన చింతన, ఆందోళన వంటివి నాకు ఏమాత్రం లేవు. ఇస్లాం ధర్మము ముందు క్రైస్తవ ధర్మం అతి తొందరగా ఓడిపోతుందనే నమ్మకం నాకు ఉన్నది. కాని ఒకవేళ చింతన ఉన్నచో అది కేవలం యూరోపియన్‌ల సాంప్రదాయాలు, అభివృద్ధి, మేథోశక్తిని మనం ఏ విధముగా ఎదుర్కొగలము అనే చింతన ఒక్కటే ఉన్నది. ఈ రెండు విషయాలను గూర్చియే నేను రాత్రింభవళ్ళు అన్వేషిస్తున్నాను, గంటల కొద్ది ఆలోచిస్తున్నాను." మరల ఇలా తెలిపారు "ఆంగ్లేయుల దుస్తువులను చూసినచో నాకు నచ్చదు. ఒకవేళ మన పిల్లలలో ఎవరైన ఆంగ్లేయుల వంటి టోపిని, కోటును ధరించినచో వారిని కఠినముగా శిక్షించాలి. ఏ జాతి ప్రజలకైతే తమకంటూ ఒక దుస్తువులు లేనప్పుడు, ఇతరుల దుస్తువులను వారు తమ దుస్తువుల కంటే గొప్పవిగా భావించి, వాటిని ధరించడం ప్రారంభించినచో అలాంటి వారు ఆయా జాతి ప్రజలను ఎలా ఎదురించగలరు?. ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం అరబ్బులలో జన్మించడంతోనే వాస్తవాన్ని గ్రహించారు. అందుకే హుజూర్ (స) ఇలా ప్రవచించారు. ఖాలఫూల్ యహూద వన్నసారా మరల ఇలా తెలిపారు. మన్ తషబ్బహ బి ఖౌమిన్ ఫహువ మిన్‌హుం. వాస్తవం కూడ అదే. ఏ జాతి వస్త్ర అలంకరణను ఒక జాతి అలవర్చుకుంటుందో, ఆ అలవర్చుకునే జాతి ప్రజలు మనోఫలముగా ఆయా జాతికి చెందినవారై పోతారు. ఎందుకనగా వారి మనస్సులో వారి గౌరవం, మర్యాదలు స్థానంను కల్పించుకుంటాయి. "(అల్ ఫజల్, 23 ఆగష్టు 1924, పేజి 8-9)

హజ్రత్ ఖలీఫతుల్ మసీహుస్సాని రజి తూఫాన్ నెలకొన్న స్థితిలో కూడ సాధారణముగా సామూహిక నమాజ్‌ను సల్పుటకే ప్రాధాన్యతను ఇచ్చేవారు. తమ తోటి ప్రయాణిక మిత్రుల కోసం, జమాఅత్ కోసం చాలా దుఆలు చేసేవారు. చివరికి 5 రోజుల తరువాత అనగా 19 జులై నుండి తూఫాన్ పరిస్థితులు మారిపోయాయి. 6వ రోజు అనగా జులై 20వ తేదిన తూఫాన్ పరిస్థితులు పూర్తిగా మారిపోయాయి.

**ఒక ఆసక్తి కరమైన ఉపన్యాసం:**

7వ రోజు అనగా జులై 21వ తేదిన హుజూర్ రజి తమ యువకుల మధ్య సుమారు రాత్రి ఒకటిన్నర గంటల వరకు కూర్చొని ఉన్నారు. నాగ్పూర్‌కు చెందిన ఒక హైందవ యువకుడు మిస్టర్ జోషి పి ఎస్ సి, మెకానికల్ ఇంజనీరింగ్ విద్యను అభ్యసించడం కోసం జర్మనీ వెళ్ళుచున్నాడు. అతడు హుజూర్ సన్నిధిలో కూర్చున్నాడు. ఆ క్రమంలో హుజూర్ రజి సత్య ధర్మమును అన్వేషించు విధానం, సజీవ దేవున్ని విశ్వసించుటకు సరైన మార్గములు అనే శీర్షికపై ఎంతో ఆసక్తికరమైన ఉపన్యాసాన్ని ఉపన్యసించారు. ఆ ఉపన్యాసానికి మిస్టర్ జోషి చాలా ప్రభావితుడై " నిజానికి ఈ రోజే నాకు నూతన విజ్ఞానం లభించింది" అని అన్నాడు.

**ఒక హాస్యం:**

ఒకరోజు చౌద్రీ ముహమ్మద్ షరీఫ్ రజి గారు ఒక లైమ్ జ్యూస్‌ను ఆడర్ ఇచ్చారు. ఓడలో ఉన్నటు వంటి సేవకుడు దానిని తీసుకవచ్చాడు. రాజకుమారులు హజ్రత్ మియాం షరీఫ్ అహ్మద్ రజి గారు కూడ అక్కడే కూర్చొని ఉన్నారు. కావున వారికి ఆ జ్యూస్‌ను అందించడం జరిగింది. అందుకు మియాం సాహెబ్ రజి గారు "నేను ఆడర్ ఇవ్వలేదు, బహుశా చౌద్రీ ముహమ్మద్ షరీఫ్ రజి గారు ఆడర్ ఇచ్చి ఉండవచ్చును" అని అన్నారు. అప్పుడు ఆ ఓడకు చెందిన సేవకుడు " నేను ఏమి చేయాలి?, మీలో ప్రతి ఒక్కరికి గడ్డం ఉన్నది. అందుకే గుర్తుపట్టడంలో పొరపాటు పడుతున్నాను" అని అన్నాడు. అందుకు హజ్రత్ మియాం సాహెబ్ రజి అతనితో " మీకు గడ్డం లేక పోయినా కూడ మిమ్ములను గుర్తుపట్టడంలో మాకు పొరపాటు జరుగుచున్నది" అని అన్నారు.

**(సఫరే యూరఫ్: పేజి 25)**

8వ రోజు అనగా జులై 22వ తేదిన ఓడ అదన్‌కు సమీపంలోకి రాగానే హుజూర్ రజి అర్ధరాత్రి వేళ తమ కలంతో జమాఅత్‌ను ఉద్దేశించి ఒక వివరణాత్మక లేఖను వ్రాసారు. (ఆ లేఖను సఫరే యూరప్ అనే పుస్తకంలో చదవవచ్చును).

ఓడ జులై 23వ తేది 1924 ఉదయం 9 గంటలకు ఇంచుమించు సురక్షితముగా అదన్‌కు చేరుకున్నది. హుజూర్‌రజి టెలిగ్రాం ద్వారా తమ సురక్షిత ప్రయాణంను గూర్చి సమాచారంను పంపించారు.

**అదన్ నుండి పోర్ట్ సయీద్ వరకు:-**

ఇప్పుడు ఓడ అదన్ నుండి పోర్ట్ సయీద్ వైపుకు బయలుదేరినది. హజ్రత్ ఖలీఫతుల్‌మసీహుస్సాని రజియల్లాహు తాలా అన్హు గారు ఇంతకు ముందు కంటే ఎక్కువగా దుఆలు చేస్తూ, ఈ ప్రధానమైన పర్యటనకు చెందిన ఆచరణాత్మకమైన కార్యక్రమాలను గూర్చి ఆలోచించసాగారు. ఈ క్రమంలోనే జులై 24, 1924వ తేదిన హుజూర్ రజి సిరియా మరియు ఈజిప్ట్‌లో ప్రచార కార్యక్రమమును నిర్వహించు ఆంశంను గూర్చి కొన్ని గంటల వరకు బృంధ సభ్యులతో చర్చించారు. ఆపై ఒక ప్రణాళికను సిద్ధము చేశారు. ఆపై ఈ పర్యటన యొక్క లక్ష్యము, ఉద్దేశము మరియు ప్రాధాన్యతను , కష్టాలను దృష్టియందుంచుకొని పూర్తి సమయాన్ని ప్రణాళికకు అనుగుణముగా ఖర్చుచేయాలని, ఇందుకోసం అల్లాహ్ తాలాతో దుఆలు చేయాలని, ఫలితముగా తమకు అన్ని రకాల శుభముల అందగలవు అని హుజూర్ రజి బృంధ సభ్యులకు తాకీదు చేశారు. మొత్తానికి కూర్చునప్పుడు, నిలబడినప్పుడు ఎల్లవేళల హుజూర్ రజి దృష్టిలో “ఏ క్షణం కూడ వృధా కాకూడదు” అనే ఆంశమే కొనసాగుతున్నది. ఆ తేదినే అనగా జులై 24న హుజూర్ రజి చాలా సమయం వరకు “ఇస్లామీయ ప్రపంచంలో ఐక్యతను నెలకొల్పు ఒక ప్రభావంతమైన పథకము” ను స్థాపించు ఆంశంను గూర్చియే సంభాషణలు కొనసాగించారు. జులై 25వ తేదిన 11 మరియు 12 గంటల మధ్యలో ఓడ జిద్దా మరియు మక్కా షరీఫ్ నగరాల ముందు నుండి ప్రయాణించబోతున్నందున హుజూర్ రజి ఆ సమయంలో ప్రత్యేకముగా దుఆలు చేయాలని సంకల్పించుకున్నారు. అందువలన హుజూర్ రజి రెండు రకాతుల నమాజ్‌ను సామూహికముగా చదివించారు. ఆ నమాజ్‌లో ఎంతో ఉద్వేగంతో దుఆలు చేశారు. ఆ తరువాత జులై 26వ తేదిన హుజూర్ రజి పగలు మొత్తం వ్యాసంను వ్రాయడంలోనే నిమగ్నమైపోయారు.

**పోర్ట్ సయీద్ నుండి ఖాహిర, బైతుల్ ముఖద్దస్ మరియు రోమా:-**

హుజూర్ రజి ఆ రోజే తమ బృంధ సభ్యులతో కలిసి పోర్ట్ సయీద్ నుండి ఎక్స్‌ప్రెస్ వాహనంలో ఖాహిరకు వెళ్ళారు. షేక్ మహ్మూద్ అహ్మద్ ఇర్ఫానీ గారి ఇంటిలో బస చేశారు. హుజూర్ రజి ఖాహిరలో కేవలం రెండు రోజులు మాత్రమే బస చేశారు. అయినా కూడ హుజూర్ రజి గారి శుభముల వలన ప్రత్యేక శ్రద్ధ వలన రెండు రోజులలోనే ఖాహిర మొత్తం మీద జమాఅత్‌ను బలపర్చు ఒక నూతన వాతవరణం ఏర్పడింది.

హుజూర్ రజి ఇలా తెలిపారు. “ రెండు రోజులు బస చేసిన తరువాత మేము దిమిష్క్‌కు బయలుదేరినాము. కాని మార్గమధ్యలో బైతుల్ ముఖద్దస్ ఉన్నందున, ప్రవక్తల మంధిరాలను చూడకుండా ముందుకు వెళ్ళడం సరికాదు కావున. రెండు రోజుల కొరకు అక్కడే బస చేశాము. … ఇక్కడ యూదుల ధీన స్థితి మరెక్కడ కనిపించనంతటి ధయనీయముగా ఉన్నది. బైతుల్ ముఖద్దస్‌యొక్క అత్యంత ప్రధానమైన ప్రార్థన మంధిరాన్ని గతంలో క్రైస్తవులు యూదుల నుండి లాగుకున్నారు. ఆ తరువాత క్రైస్తవుల నుండి ముసల్మానులు తీసుకొని దానిని మస్జిద్‌గా నిర్మించారు. వారంలో రెండు రోజులు ఆ మస్జిద్ గోడను పట్టుకొని నిలబడి గత రెండు వేల సంవత్సరాలుగా యూదులు ఏడుస్తూనే ఉన్నారు. మేము సందర్శించుటకు వెళ్ళిన రోజు కూడ దైవికముగా యూదులు ఏడ్చునట్టి రోజుయే. మహిళలు, పురుషులు, వృద్ధులు, పిల్లలు ఆ గోడ వెనకాల నిలబడి బైబిల్ దుఆలు చదువుతూ ఎంతో వినమ్రతను ప్రదర్శిస్తూ ఏడవడం చాలా ధయనీయ స్థితికి ధర్పణం. బైతుల్ ముఖద్దస్ యొక్క ముఖ్యమైన ప్రాంతాలలో “ ప్రవక్తలందరి తండ్రి హజ్రత్ ఇబ్రాహీం(అ), హజ్రత్ ఇస్‌హాఖ్ (అ), హజ్రత్ యాకూబ్ (అ), హజ్రత్ యూసూఫ్ (అ) ల సమాధులు మరియు హజ్రత్ ఉమర్ రజి నమాజ్ చదివిన ప్రాంతం. తరువాత కాలంలో ఆ ప్రాంతాన్ని మస్జిద్‌గా నిర్మించారు. అదే విధముగా హజ్రత్ ఈసా (అ) జన్మించిన ప్రాంతంలు” చూడదగినవి, ప్రస్తావించదగినవి. ” హుజూర్ రజి మరల ఇలా తెలిపారు. “ అక్కడి పేరు ప్రఖ్యాతలు కల్గిన అనేక మంది ముసల్మానులను కలిసాను. వారందరు యూదులను తరిమివేయడంలో విజయం సాధిస్తామనే సంతృప్తిలో ఉన్నట్లు కనిపించింది. కాని నా దృష్టిలో వారు ఈ విషయంలో తప్పుడు భావనలో ఉన్నట్లు కనిపించింది. యూద జాతి తమ పూర్వీకుల దేశాన్ని ఆధీనపర్చుకోవడం కోసం పడరాని పాట్లు పడుతుంది. …….. ఖుర్ఆన్ షరీఫ్ భవిష్యవాణులు మరియు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారిపై అవతరించిన కొన్ని దైవవాణుల ద్వారా తెలియునదేమనగా, యూదులు తప్పకుండా ఈ దేశంను ఆధీనపర్చుకోవడంలో విజయాన్ని సాధిస్తారు. కావున నా దృష్టిలో ముసల్మానులు ఇంత సంతృప్తిగా వ్యవహరించడం చివరికి వారి వినాశనానికి దారి తీస్తుంది అని అనిపిస్తుంది. …… ఫలస్తీన్‌కు చెందిన గవర్నర్‌ను హైకమీష్నర్ అని పిలుస్తారు. కాని ప్రస్తుతం ఆ హై కమీష్నర్ ఇంగ్లాండ్‌కు వెళ్ళాడు. వారి స్థానంలో సర్ గల్బర్ట్ క్లింటన్ పనులను చక్కబెడుతున్నాడు. నేను అతనిని కలిసాను. ఒక గంట పాటు దేశ పరిస్థితులను గూర్చి చర్చించుతూ కూర్చున్నాను. ……. విద్యా వ్యవహారంలో తమకు స్వతంత్ర్యం లేదని సాధారణముగా ముసల్మానులు ఫిర్యాదు చేస్తున్నారు. కావున నేను ఈ ఆంశంను గూర్చి అతనితో చర్చించాను. అతడు కూడ ఈ ఫిర్యాదును సరైనదిగా తెల్పినాడు. అంతేగాకా ముసల్మానుల ఈ ఫిర్యాదు కొంత మేరకు సరైనదే అని, దీనిని దూరం చేయడానికి ఒక రోజు ముందే ఒక ప్రణాళికను ఇంగ్లాండ్‌కు చెందిన మంత్రివర్యులకు పరిశీలనకు పంపించాను అని నాతో అన్నాడు. సర్ క్లింటన్‌కు మొదటి సమావేశంలోనే మన జమాఅత్ పట్ల చాలా ఆసక్తి కల్గినది. కాని రెండవ రోజే మేము బయలుదేరవలసి ఉండెను. అయినా కూడ మధ్యాహ్నం ఒంటి గంట ముప్పై నిమిషాలకు అతడు మమ్ములను భోజనానికి ఆహ్వానించాడు. కావున మరుసటి రోజు సుమారు గంటన్నర పాటు అతనితో మరల వివిధ ఆంశాలపై చర్చించడం జరిగింది. అతని ద్వారా ఫలస్తీన్‌కు చెందిన అనేక విషయాలు నాకు తెలిసాయి. ”**(అల్ ఫజల్ 13 సెప్టెంబర్ 1924, పేజి 3-6)**

హుజూర్ రజి బైతుల్ ముఖద్దస్ నుండి దిమిష్క్‌కు బయలుదేరినారు. ప్రారంభములో ప్రజలు ఎలాంటి ఆసక్తిని కనబర్చలేదు. కాని దుఆలు చేసిన తరువాత ప్రజలు తండోప తండాలుగా హుజూర్ రజిను కలవడానికి వచ్చారు. అక్కడ బస చేసిన వివరాలను గూర్చి స్వయముగా హుజూర్ రజి ఇలా తెలిపారు:

“ దిమిష్క్‌లో అంచనాకు మించిన విజయం లభించింది. …. పత్రికలవారు చాలా ప్రశంసనీయతతో కథనాలను ప్రచురించారు. దిమిష్క్ లో ఉన్నటు వంటి మేధావులు చాలా ఆసక్తిని కనబర్చారు. మా లక్ష్యమును గూర్చి కథనాలు మరియు వార్తలు వ్రాసిన, ప్రచురించిన పత్రిక లన్నియు వెనువెంటనే విక్రయించబడేవి. ”**(అల్ ఫజల్ 28 ఆగష్టు 1924, పేజి 2)**

హుజూర్ రజి 10 ఆగష్టు 1924వ తేదిన దిమిష్క్ నుండి బయలు దేరి బేహ్‌రూత్ మార్గం ద్వారా హీఫా నగరానికి చేరుకున్నారు. అక్కడి నుండి అక్కాలో ఉన్నటు వంటి బహాయీల కేంద్రాన్ని చూడడానికి వెళ్ళారు. అక్కాలో ఏ ఒక్క బహాయి వ్యక్తి లేడు. అక్కడి నుండి 3 నుండి 4 మైళ్ళ దూరంలో ఉన్నటు వంటి మన్నియా పేరు గల గ్రామంలో ఈ బహాయీలు నివసిస్తున్నారు. 2 గంటల తరువాత హుజూర్ రజి హీఫాకు తిరిగి వచ్చారు. 13 ఆగష్టు 1924వ తేదిన హుజూర్ రజి పోర్ట్ సయీద్ నుండి బిరెండిజి కొరకు పల్నా అనే పేరుగల ఓడలో బయలుదేరినారు. 16 ఆగష్టు 1924వ

తేదిన ఉదయం 9 గంటల 30 నిమిషాలకు ఇటలీకి చెందిన బరెండ్‌జీ ఓడరేవుకు ఓడ చేరుకున్నది. హుజూర్ రజి తమ బృంధ సభ్యులతో కలిసి బరెండ్‌జి నుండి సాయంత్రం 7 గంటల 30 నిమిషాలకు అందుబాటులో ఉన్నటు వంటి వాహనంలో ప్రయాణిస్తూ 17 ఆగష్టు 1924వ తేదిన 9 గంటల 30 నిమిషాలకు క్రైస్తవుల పోప్ ఉన్నటు వంటి కేంద్రమైన రోమాకు చేరుకున్నారు. రోమాలో హుజూర్ రజి 4 రోజులు బస చేశారు. ఈ 4 రోజులు హుజూర్ రజి నిరంతరం ఇస్లాంను ప్రచారం చేయు పనిలోనే నిమగ్నమై ఉన్నారు. వార్త పత్రికలకు చెందిన ప్రతినిధులు మరియు ఫోటో గ్రాఫర్‌లు హుజూర్ రజిను ఇంటర్వ్యూ చేశారు. హుజూర్ రజి ఇటలీకి చెందిన ప్రధాన మంత్రి మిస్వోలేని గారిని కూడ కలిసారు. అతనికి అహ్మదియ్య జమాఅత్ స్థాపన యొక్క ముఖ్యోద్దేశము మరియు లక్ష్యములను గూర్చి వివరించారు. మిస్వోలేని గారు ఎంతో గౌరవంగా వ్యవహరించారు.

**ఇటలీలో పోప్‌కు ఇస్లాం సందేశం:-**

పోప్‌ను కలిసి, వారికి కూడ ఇస్లాం సందేశాన్ని అందించాలనే సంకల్పంతో హుజూర్ రజి ఉన్నారు. కాని పోప్ హుజూర్ రజి వచ్చిన విషయాన్ని తెలుసుకొని భేటి కార్యక్రమాలన్నింటిని రద్దు చేశాడు. అయితే హజ్రత్ ఖలీఫతుల్ మసీహుస్సాని రజి వారికి ఏ సందేశాన్ని అందించాలని సంకల్పించుకున్నారో అట్టి సందేశాన్ని అల్లాహ్ తాలా ఇతర మార్గాల ద్వార చేరవేశాడు. అనగా రోమా దేశానికి చెందిన అత్యంత ప్రాచుర్యంను పొందిన, అధిక పత్రులు ప్రచురించునట్టి వార్త పత్రిక " లాటర్ బుయూనా " హుజూర్ రజి గారి ఇంటర్వ్యూను చాలా వివరముగా ప్రచురించింది. "మీరు పోప్‌ను కలిసినచో వారికి మీరు ఏ సందేశాన్ని ఇవ్వాలనుకున్నారు?" అని హుజూర్ రజిను పత్రిక వారు ప్రశ్నించగా, హుజూర్ రజి ఇలా సమాధానం ఇచ్చారు.

" నేను పోప్‌ను కలిసినచో నా వద్ద ఉన్నటు వంటి అత్యుత్తమైన బహుమానంను వారికి కానుకగా ఇచ్చేవాడిని. ఆ బహుమానం ఏమిటనగా, వారికి నేను ఇస్లాం సందేశాన్ని అందించేవాడిని. సృష్టి కర్తవరకు చేర్చునట్టి ఆ దివ్య తేజస్సు వైపు నేను ఆహ్వానించేవాడిని. ఆ తేజస్సు కేవలం పదాలనే కాకుండా అల్లాహ్ సామిప్యతకు చెందిన సంకేతాలను తనలో కల్గియున్నది.... క్రైస్తవమతంలో గొప్ప గొప్ప వ్యక్తులు ఉన్నారు, వారిని చాలా పుణ్యాత్ములు, పావనులుగా పిలుస్తారు. కాని వారు తమ సత్యత కోసం ఎలాంటి సంకేతమును చూపించలేక పోతున్నారు. దీని ద్వారా సృష్టికర్త యొక్క సామిప్యతను పొందునట్టి మార్గం ఇది కాదని అర్థమవుతుంది. నిజానికి (దేవుని సామిప్యతను పొందు ) అట్టి మార్గం, తేజస్సు నేడు ఇస్లాంలోనే ఉన్నదని నిరూపించుటకే అల్లాహ్ తాలా మసీహ్‌మౌవూద్ (అ)ను ఈ ప్రపంచానికి పంపించాడు..... కావున నేను దైవమహాత్యంను పొందిన వారికి లభించునట్టి సంకేతాలు మాకు కూడ లభిస్తున్నాయని తెల్పుచూ పోప్‌కు ఇస్లాం యొక్క శుభవార్తను అందిస్తుండేవాడిని. "

**(అల్ ఫజల్, 23 సెప్టెంబర్ 1924, పేజి 3-4)**

రోమాలో హుజూర్ రజి కఅఫ్ అనుచరులు తల దాచుకున్న గుహలను కూడ సందర్శించారు. వాటి వివరములను హుజూర్ రజి కఅఫ్ అధ్యాయపు విశ్లేషణలో పేర్కొన్నారు. హుజూర్ రజి ఇలా తెలిపారు. " ఆ గుహలు మూడు అంతస్థులలో నిర్మించబడ్డాయి. 1924లో నేను ఇంగ్లాండ్‌కు వెళ్ళుతున్న క్రమంలో వాటిని రోమ్ నగరంలో స్వయముగా నా కన్నులతో చూశాను. " (తఫ్సీరే కబీర్, సంపుటి 6, పేజి 485, ఎడిషన్ 2023)

**లండన్‌లో పర్యటన:**

రోమన్ నుండి 20 ఆగష్టు 1924న సాయంత్రం బయలుదేరి మరుసటి రోజు ఉదయం (21 ఆగష్టుకు) 9 గంటల సమయానికి పేరిస్ ఫ్రాన్స్‌కు చేరుకున్నాము. ఓడ ద్వారా ఇంగ్లాండ్ ముందు నుండి ప్రయాణిస్తూ డూవర్‌కు వచ్చాము. మరల డూవర్ నుండి వాహనం తీసుకోని 22 ఆగష్టు 1924న 6 గంటల ప్రాంతానికి లండన్‌కు చెందిన ప్రముఖ విక్టోరియా స్టేషన్‌కు చేరుకున్నాము. అచట ఇస్లాం ప్రచారకులు మరియు ఇతర అనుచరులు స్వాగతం పలుకుటకు సిద్ధముగా ఉన్నారు.

హుజూర్ రజి ఫ్లాట్ ఫారంపై అడుగు పెట్టడంతోనే తమ బృంధ సభ్యులతో కలిసి దుఆ చేశారు. ఆ దృశ్యమునకు చెందిన ఫోటోను లండన్‌కు చెందిన పత్రికలు ప్రచురించాయి. స్టేషన్ నుండి హుజూర్ రజి లడ్‌గేట్‌కు చేరుకున్నారు. మరియు సేయింట్ పాల్ చర్చి ద్వారము వద్ద ఉన్నటు వంటి ప్రాంగణంలో హుజూర్ రజి ఇస్లాం విజయం కొరకు మరియు క్రైస్తవ మతం ఓడిపోవడం కోసం దుఆ చేశారు. ఇలాంటి దృశ్యాన్ని లండన్ ప్రజలు ఎన్నడు చూడలేదు కావున చుట్టు ప్రక్కల ఉన్నటు వంటి ప్రజానికం అక్కడ ఏకమైనారు. హుజూర్ రజి సుదీర్ఘమైన దుఆ చేసిన తరువాత తమ బృంధ సభ్యులతో కలిసి వాహనంలో కూర్చొని తమ నివాస స్థావరమైన చీషం ప్యాలెస్ నెం 6కు చేరుకున్నారు. ఆ భవనంలోకి ప్రవేశించుటకు ముందు దుఆ చేశారు.

వార్త పత్రికల ద్వారా హుజూర్ రజి వచ్చిన విషయం నలువైపులకు విస్తరించింది. హుజూర్ రజి లండన్‌కు చేరుకున్న తరువాత చేపట్టిన మొట్ట మొదటి కార్యక్రమమేమనగా, తమ బృంధ సభ్యులకు వివిధ బాధ్యతలను అప్పగిస్తూ ఒక కార్యనిర్వాహక కమిటీని ఏర్పాటు చేశారు. ఆ కమిటీకి చౌద్రీ ఫతహ్ ముహమ్మద్ సియాల్ గారిని ప్రెసిడెంట్‌గా, మరియు మౌల్వీ ముహమ్మద్ ద్దీన్ సాహెబ్ గారిని కార్యదర్శిగా నియమించారు. ఆ తరువాత హుజూర్ రజి లండన్‌లో బస చేసిన మొదటి వారంలోనే "అవేనింగ్ స్టాండర్డ్" మరియు " స్టార్ "అనే పత్రికా ప్రతినిధులకు ఇంటర్వ్యూ ఇచ్చారు. హజ్రత్ హాఫిజ్ రోషన్ అలీ సాహెబ్ గారు " తసూఫ్ "కు చెందిన వ్యాసాన్ని పున: పరిశీలించారు. కొన్ని ముఖ్యమైన సూచనలు ఇస్తూ ఆ వ్యాసాన్ని అనువాదం చేయమని మౌల్వీ ముహమ్మద్ దీన్ సాహెబ్ గారికి ఇచ్చారు. ఈ వ్యాసంను 25 సెప్టెంబర్ 1924 తేదిన మౌల్వీ ముహమ్మద్ ద్దీన్ సాహెబ్ గారే సాయంత్రం 5 గంటలకు సర్ పీటర్ నిగన్ అధ్యక్షతన చదివి వినిపించారు. ఈ వ్యాసం చాలా ఆధరణను పొందినది. ఆ వారంలోనే హుజూర్ రజి చౌద్రీ ముహమ్మద్ జఫరుల్లాహ్ ఖాన్ గారితో కలిసి వెంబులే మరియు ఇండియా కార్యాలయానికి వెళ్ళారు. హజ్రత్ మౌల్వీ అబ్దుర్రహీం గారు మరియు ఇంగ్లాండ్‌కు చెందిన ముబల్లిఘ్ గారు పత్రికా ప్రతినిధులకు విందును ఏర్పాటు చేశారు. ఆ విందులో ధార్మిక సమ్మేళనంకు చెందిన నిర్వాహణ కమిటీకి చెందిన కొందరు సభ్యులు కూడ పాల్గొన్నారు. ఆ విందు కార్యక్రమములో హుజూర్ రజి ఇంగ్లాండ్ ప్రజలకు చాలా వివరణాత్మకమైన ఒక సందేశాన్ని ఇచ్చారు. ఆ సందేశాన్ని ఆంగ్లభాషలో అనర్గళముగా, స్పష్టముగా, చౌద్రీ ముహమ్మద్ జఫరుల్లాహ్ ఖాన్ గారు వినిపించారు. ఆ సందేశానికి చెందిన కొంత భాగం ఇలా గలదు.

" నాకు మానవజాతి పట్ల ఉన్నటు వంటి నిస్వార్థత, అభిమానం వలన, మరియు అహ్మదియ్య జమాఅత్ స్థాపకుల సాన్నిహిత్యం మరియు ఇస్లాం బోధనల ఫలితముగా నేను ఇంగ్లాండ్‌కు వచ్చాను అని అనుకుంటున్నాను. అహ్మదియ్య జమాఅత్ స్థాపకులు చేసిన భవిష్యవాణుల పరంగా, వాగ్దాత మసీహ్‌గా, వాగ్దాత మహ్దీగా, అన్నిమతాల వాగ్దాత అవతారుడిగా అహ్మదియ్య జమాఅత్ స్థాపకులు ప్రకటించినందున వారు తీసుకొచ్చిన సత్యములన్నింటిని ఈ పాశ్చాత్య దేశాలు త్వరలోనే స్వీకరిస్తాయని నేను విశ్వసించుచున్నాను...... తాను సంధిని కుదుర్చు రాజకుమారుడిని అని, తమ హస్తములపై ఈ ప్రపంచం ఏకమవుతుందని, శాంతి, సామరస్యతలు స్థిరపడుతాయని మసీహ్ మౌవూద్ గారు ప్రకటన చేశారు. కావున శాంతికాముకులైన ప్రతిఒక్కరి బాధ్యత ఏమిటనగా, ప్రజలందరు వారి వాగ్దానాలను క్షుణ్ణముగా అధ్యాయణం చేయాలి. అంతేగాని ఏ లక్ష్యసాధన కొరకు వారు ప్రయత్నిస్తున్నారో దానిని తమ అలసత్వం వలన దాటవేయువారిగా కాకూడదు. అల్లాహ్ తాలాతో అనుబంధము అనే పునాదిని ఏర్పర్చుకోకుండానే ఎలాంటి నిజమైన సోదర బాంధవ్యం ఏర్పడదు.

ఎందుకనగా సోదరత్వంతో కూడిన బాంధవ్యం తండ్రి ద్వార ఏర్పడుతుంది. కావున తండ్రిని గుర్తించినవారే తండ్రి ఆకాంక్షను కూడ గుర్తించగలరు. నేటి కాలంలో మసీహ్ మౌవూద్ ఒక్కరే ఈ ప్రపంచంలోనే తండ్రితో మానవులను కలుపుతానని వాగ్దానం చేశారు. కేవలం వాగ్దానం చేయడమే కాదు, నిజానికి ఏ విధముగానైతే గత కాలపు ప్రవక్తల అనుచరులు దేవుని వాక్యములను విన్నారో అదే విధముగా వారి బోధనలను అనుసరించిన వేలాది మంది కూడ దేవుని వాక్యములను విన్నారు. ఈ వ్యాసకర్త కూడ అలా విన్నవారిలో ఒకడు........ దేవుని మరియు అతని దాసుల మధ్య, దాసులు మరియు దాసుల మధ్య స్వచ్ఛమైన అనుబంధాన్ని ఏర్పర్చడమే మా లక్ష్యం.....కావున రండి!. మన అందరం కలసి అభ్యుదయం కోసం కృషిచేద్దాం!. కుటుంబాలను కూల్చేవారిలా కాకుండా కుటుంబాలను నిలబెట్టే వారిలా నిలుద్దాం!. **(తారీఖే అహ్మదియ్యత్, సంపుటి 4, పేజి 447)**

లండన్ బస చేసిన రెండవ వారం అనగా 29 ఆగష్టు నుండి 4 సెప్టెంబర్ 1924 వరకు హుజూర్ రజి బ్రిటెన్ ప్రాంతానికి వెళ్ళారు. ప్రపంచ యుద్ధంలో వీరమరణం పొందిన అమరవీరుల గుర్తుగా నిర్మించిన స్థూపంలో " ఏ విధముగానైతే ప్రాపంచిక ప్రయోజనాల కోసం ఐక్యతను చాటిచెప్పిన వారికి ఈ చిహ్నమును ఏర్పాటు చేశారో అదే విధముగా అల్లాహ్ తాలా హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి గొప్ప గొడుగు క్రింది తూర్పు, పడమరల ప్రజలను ఏకం చేయును" అని దుఆ చేశారు. హుజూర్ రజి దుఆ చేయుటకు ముందు ఒక చిన్న ప్రసంగం కూడ చేశారు. ఆ దృశ్యాలను సినిమా వారు తమ సినిమాలలో చూపించారు. ఆ దృశ్యాలు ఇరాక్, అరబ్, ఈజిప్ట్, సిరియా, అమెరికా మరియు ఆఫ్రికాలో మొత్తానికి ప్రపంచమంతట ఈ దృశ్యాలు ప్రదర్శింపబడుతున్నాయి. 7 సెప్టెంబర్ 1924వ తేదిన, బ్రిటీష్ జాతికి చెందిన అనేక మంది పురుషులను, స్త్రీలను, భారత దేశపు విద్యార్థులను, టర్కి రాయబార కార్యాలయంలో పని చేయువారిని, ఇతర ప్రముఖ ముస్లిం పెద్దలనుకూడ విందుకు ఆహ్వానించడం జరిగింది. ఆ విందులో హుజూర్ అయ్యదహుల్లాహు తాలా గారి మరొక ప్రేమ పూర్వక సందేశాన్ని గౌ॥ చౌద్రీ జఫరుల్లాహ్ ఖాన్ గారు ఎంతో గొప్పగా చదివి వినిపించారు. 9 సెప్టెంబర్ 1924నాటి సాయంత్రం హుజూర్ రజి గారు " ఈస్ట్ అండ్ వెస్ట్ యూనియన్ " అనే శీర్షికపై గల్డ్ హౌజ్‌లో నిర్వహించిన కార్యక్రమంలో మొదటిసారిగా ఆంగ్లభాషలో ప్రసంగించారు. దానిని చాలా ఇష్టపడ్డారు. మరల 11 సెప్టెంబర్ 1924వ తేదిన "శాంతి స్థాపన" అనే శీర్షికపై లీగ్ ఆఫ్ నేషన్స్‌కు చెందిన మతం మరియు మానవత సుగుణాలు అనే శాఖకు చెందిన కార్యదర్శులు మిస్టర్ ఎల్ సన్ మరియు మిస్టర్ రైన్‌లతో వివరముగా చర్చించారు. అంతేగాకా ఎప్పటి వరకైతే ఇస్లాం తెల్పిన నిబంధనల మేరకు ఈ లీగ్ ఆఫ్ నేషన్స్‌ను కొనసాగించరో అప్పటి వరకు ఈ సంస్థ తన లక్ష్యసాధనలో ఏ మాత్రం విజయాన్ని సాధించలేదు అని ఎంతో వినమ్రత పూర్వకముగా తెలియజేశారు. " **(అల్ ఫజల్ , 14 అక్టోబర్ 1924, పేజి 3-4)**

12 సెప్టెంబర్ 1924వ తేదిన హుజూర్ రజి జుమా నమాజ్ చదివించారు. జమాఅత్ సభ్యులకు " అఫ్గానిస్తాన్ అమరుడు మౌల్వీ నెమతుల్లాహ్ ఖాన్ గారి వలె జమాఅత్ సభ్యులుకూడ వీరమరణం పొందుటకు ఎల్లప్పుడు సిద్ధముగా ఉండాలని " శ్రద్ధను కల్పించారు. 13 సెప్టెంబర్ 1924వ తేదిన హుజూర్ రజి పోర్ట్ సిమిత్‌లో రెండు ప్రసంగాలు చేశారు. ఒకటి " మసీహ్ రెండవ రాకడ" పై మరియు రెండవది " ఆకాశ సందేశం" పై. 15 సెప్టెంబర్ 1924 వ తేదిన హుజూర్ రజి భారతదేశ విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. 16 సెప్టెంబర్ 1924వ తేదిన హుజూర్ రజి సమ్మేళనం కోసం నిర్దేశిత వ్యాసంకు సారాంశంను వ్రాసారు. 17 సెప్టెంబర్ 1924వ తేదిన హుజూర్ రజి అమరులు మౌల్వీ నెమతుల్లాహ్ ఖాన్ సాహెబ్ కాబుల్ గారి హత్యను వ్యతిరేకిస్తూ ఒక సమావేశంలో ప్రసంగించారు.

19 సెప్టెంబర్ 1924వ తేదిన హుజూర్ రజి జుమా నమాజ్ తరువాత వెంబులే సమ్మేళనంనకు అధ్యక్షులైన సర్ ఈ, డి రాస్ గారితో భేటి అయ్యారు. వారు ఇంగ్లాండ్‌లోనే అత్యంత ప్రముఖ ఆధునిక విజ్ఞాన వేత్తగా పరిగణించబడుతారు. కుశల సంభాషణల పర్వం ముగిసిన తరువాత వారు హుజూర్ రజితో "మీ రాకతో ఇంగ్లాండ్‌కు చెందిన ప్రాత్రికేయులు చాలా ఆసక్తిని కనబర్చుతున్నారు " అని అన్నారు. ఆరోజు సాయంత్రం హుజూర్ రజి గారు "మరణం తరువాత జీవితం " అనే అంశంపై గొప్పగా ప్రసంగించారు. 20 సెప్టెంబర్ 1924న లీగోస్ (నైజీరియా) కు చెందిన ఇరువురు హాజీలు (వారిలో ఒకరు అహ్మదీయుడు) హుజూర్‌రజిను మర్యాద పూర్వకముగా కలిసారు.

**కర్నల్ డెగ్లస్‌తో భేటి:**

సెప్టెంబర్ 21, 1924వ తేదిన సాయంత్రం హుజూర్ రజి కర్నల్ డెగ్లస్‌ను కలిసారు. ఈ డెగ్లస్ భారతదేశంలోని, పంజాబ్ రాష్ట్రానికి చెందిన జిల్లా గుర్దాసుపూర్ లో జిల్లామెజిస్ట్రేట్‌గా డ్యూటి చేశాడు. ఆ సమయంలో హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంకు వ్యతిరేకముగా హెనరి మార్టన్ క్లర్క్ వేసిన వ్యాజ్యము నిరాధారమైనది అని కొట్టివేశారు. న్యాయం, ధర్మంను పాటించుటలో అసాధారణమైన ఉదాహరణను చూపించారు.

**యూరప్‌లో ఇస్లాం యొక్క ఆధ్యాత్మిక విజయానికి పునాది:**

22 సెప్టెంబర్ 1924న వెంబులే కాన్ఫరెన్స్ (ధార్మిక సమ్మేళనం) ప్రారంభమైనది. హుజూర్ రజి తమ బృంద సభ్యులతో కలిసి ఆ సమ్మేళనంలో పాల్గొన్నారు. 23 సెప్టెంబర్ 1924వ తేది యూరప్ పర్యటనకు చెందిన అత్యంత వైభవంతమైన రోజు. ఎందుకనగా ఆరోజు ధార్మిక సమ్మేళనంలో హుజూర్ రజి గారి అసాధారణమైన వ్యాసాన్ని చదివి వినిపించడం జరిగింది. ఆ వ్యాసం అహ్మదియ్య జమాఅత్ పేరును నలువైపుల ప్రకాశించునట్లు చేసింది. యూరప్‌లో ఇస్లాం యొక్క ఆధ్యాత్మిక విజయానికి పునాది వేసింది. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం లండన్‌లో ఉపన్యసించుచున్నట్లుగా కనిపించిన దివ్య స్వప్నం ఆ రోజున పూర్తి గావించబడింది.

సెప్టెంబర్ 26న హుజూర్ రజి కనజ్ రూయూ గారి అభ్యర్థన మేరకు డచ్ హాల్‌లో భారతదేశ ప్రస్తుత పరిస్థితులు మరియు ఐక్యతను పెంపొందించు మార్గములు అనే శీర్షికపై ఒక వివరణాత్మకమైన లెక్చర్‌ను ఇచ్చారు. 28 సెప్టెంబర్ న హుజూర్ రజి గారి అత్యంత ప్రతిష్టాత్మకమైన వ్యాసం " రసూలే కరీం సల్లల్లాహు అలైహి వసల్లం జీవితం మరియు బోధనల నుండి యువకులు ఎలాంటి ప్రయోజనాన్ని పొందవచ్చును?. " లండన్ ఫీల్డ్‌లో చదివి వినిపించడం జరిగింది. ఆ వారములోనే హుజూర్ రజి " రియాయూ ఆఫ్ రిలీజియన్స్ " ఆంగ్ల ఎడిషన్ ఇక నుండి లండన్‌లో ప్రచురించబడును అని నిర్ణయించారు.

**విజేయుడైన సైన్యాధిపతి:**

2 అక్టోబర్ న హుజూర్ రజి " విలియం ది కంక్రర్ " అనే కలను పూర్తి చేయడం కోసం గల్ఫ్ దీవులకు చేరుకున్నారు. ఒక పడవను తీసుకోని ఎక్కడైతే విలియం కంక్రర్ పాదం మోపినాడో అక్కడి ఆ దీవుల వైపు వెళ్ళారు. హజ్రత్ భాయి అబ్దుర్రహ్మాన్ సాహెబ్ ఖాదియాని రజి ఇలా తెలిపారు. ఆ సమయంలో హుజూర్ రజి గారి ముఖము ఎంతో తేజస్సుతో కళకళ లాడ సాగింది. వాటితో పాటు భక్తిపరవశం కూడ కనిపించసాగాయి. ఆ తరువాత హుజూర్ రజి మౌనంగా దుఆ చేయించారు. హుజూర్ రజి నమాజ్‌లను ఖసర్ ( ప్రయాణం కారణంగా రకాతులను తగ్గించి) చేసి చదివించారు. నమాజ్‌లలో కూడ సుదీర్ఘమైన దుఆలు చేయించారు. ఆపై నేలపై కూర్చొని చిన్న చిన్న రాళ్ళను చేతి నిండా తీసుకోని " కిస్రా ఆస్థానంలో ఒక అనుచరుడికి మట్టిని ఇచ్చినప్పుడు ఆ అనుచరుడు దానిని శుభ సూచికముగా భావిస్తూ, కిస్రా స్వయముగా తన దేశాన్ని అప్పగించాడు

అని పలుకుతూ అక్కడి నుండి బయలుదేరినాడు. అందుకు ఈరాన్ రాజైన కిస్రా ఆ మట్టిని తిరిగి తీసుకరమ్మని సైనికులను పంపాడు కాని ఆ అనుచరుడు ఆ మట్టిని ఇవ్వలేదు. అల్లాహ్ తాలా కూడ ఆ శుభసూచికమును స్వీకరిస్తూ ఆ రాజ్యాన్ని అనుచరులకు అప్పగించాడు " అని తెలిపారు. అందుకు భాయి అబ్దుర్రహ్మాన్ సాహెబ్ ఖాదియాని గారు మరియు దర్ద్ సాహెబ్ ఇరువురు తమ రెండు పిడికిళ్ళ నిండా ఆ చిన్న చిన్న రాళ్ళను తీసుకోని తమ జేబులో వేసుకున్నారు. అక్కడి నుండి బయలుదేరడంతోనే భాయి సాహెబ్ మనస్సుకు ఒక అత్యుత్సాహమైన పథకం తట్టింది. వారు రజి గట్టిగా శుభాకాంక్షలు తెలిపారు. చాలా ఉత్సాహంతో హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి ఈ పద్యపు పంక్తిని చదివారు.

తూ సచ్చే వాదోం వాలా మున్‌కిర్ కహాం కిదర్ హై.

**(అల్ ఫజల్ 20 నవంబర్ 1924, పేజి 5)**

3 అక్టోబర్ 1924వ తేదిన హుజూర్ రజి ధార్మిక సమ్మేళనం కాన్ఫరెన్స్ కు చెందిన చివరి సమావేశంలో ఉర్దూలో ప్రసంగించారు. అందుకు అందరు చాలా హర్షంను వ్యక్తం చేశారు. ఆ సమయంలో హాల్ పూర్తిగా నిండియున్నది. **(అల్ ఫజల్ 6-15 నవంబర్ 1924)**

4అక్టోబర్ 1924వ తేదిన హుజూర్ రజి తమ బృంధ సభ్యులతో కలిసి ఇంగ్లాండ్‌లో ఉన్నటు వంటి నూతన ముబల్లిఘ్ మౌల్వీ అబ్దుర్రహ్మాన్ సాహెబ్ దర్ద్ ను తీసుకోని పటినిలో ప్రస్తుతం ఉన్నటు వంటి మిషన్ హౌజ్ ద్వారం వద్దకు తీసుకవచ్చారు. అక్కడ మస్జిద్ కోసం ద్వారంను ఏర్పాటు చేయబోతున్నారు. ఆ ప్రాంతంలో నిలబడి హుజూర్ రజి మస్జిద్ నిర్మాణ రూపురేఖలను గూర్చి సంక్షిప్తముగా చర్చించారు. ఆ తరువాత ఆ రోజులలో ఆ ఇంటిలో ఉన్నటు నమాజ్ చేసే గది వైపు వెళ్ళారు. అక్కడ చాలా సుదీర్ఘమైన దుఆ చేశారు. ఆ తరువాత తమ శుభప్రదమైన చేతితో మౌల్వీ అబ్దుర్రహ్మాన్ సాహెబ్ దర్ద్ గారికి ఆ ఇంటి తాళం చెవిని ఇచ్చారు. ఆ తరువాత మౌల్వీ అబ్దుర్రహ్మాన్ సాహెబ్ దర్ద్ మరియు వారి ఉప ముబల్లిఘ్ మలక్ గులాం ఫరీద్ సాహెబ్ ఎం.ఏ కు వివరణాత్మకమైన సూచనలు ఇచ్చారు. అక్టోబర్ 7వ తేదిన హుజూర్ రజి మంత్రుల సమావేశ కార్యక్రమాన్ని వీక్షించారు. ఆ తరువాత అక్టోబర్ 8, 9వ తేదిలలో పార్లమెంట్ సభ్యుల సమావేశ కార్యక్రమాలను వీక్షించుటకు వెళ్ళారు.

అక్టోబర్ 12వ తేదిన నూతన అహ్మదియులకు 5 గంటల పాటు ప్రచారం మరియు మార్గదర్శకాలను గూర్చి తెలియజేశారు. అదే విధముగా ఆంగ్లేయ స్త్రీ, పురుషుల వివిధ ప్రశ్నలకు ఆసక్తికరమైన ధార్మిక సమాధానాలను ఇచ్చారు. 15 అక్టోబర్‌న హుజూర్ రజి ఓరియంటల్ స్కూల్ ఆఫ్ స్టాడీస్" పాఠశాలను సందర్శించారు.

(అల్ ఫజల్ 11 నవంబర్ 1924)

**19 అక్టోబర్1924 ఒక మధురమైన రోజు:**

19 అక్టోబర్ 1924వ తేదినాటి రోజు ఒక మధురమైన రోజుగా మిగిలిపోయింది. హుజూర్ అయ్యదహుల్లాహ్ తాలా సాయంత్రం 4 గంటలకు అసంఖ్యాకమైన ప్రజానికం మధ్యలో తమ శుభప్రదమైన హస్తములతో " మస్జిద్ ఫజల్ " కు శంకుస్థాపన చేశారు.

**(అల్ ఫజల్ 25 అక్టోబర్ 1924)**

లండన్‌లో మొట్ట మొదటి మస్జిద్‌కు శంకుస్థాపన చేసిన సందర్భములో, అట్టి సందర్భమును పురస్కరించుకోని అహ్మదియ్యా జమాఅత్ భారతదేశం తరుపున శుభాకాంక్షలు తెల్పుచూ పంపిన టెలిగ్రాంను మౌల్వీ అబ్దుర్రహ్మాన్ సాహెబ్ దర్ద్ రజి గారు గట్టిగా చదివి వినిపించారు. ఆ తరువాత హుజూర్ రజి సుదీర్ఘమైన దుఆ చేయించారు. ఆ ప్రాంతంలోనే అసర్ నమాజ్ చదివించారు. ఆ తరువాత హుజూర్ రజి " ఈ మస్జిద్‌కు సాంప్రదాయ బద్ధముగా శంకుస్థాపన చేయడం జరిగిందని నేను తెల్పుచున్నాను " అని ప్రకటించారు. నమాజ్ తరువాత నలువైపుల నుండి అభినందనలు వెల్లువెత్తాయి. మస్జిద్ మెహ్రాబ్ ప్రాంతంలో హైదరాబాద్‌కు చెందిన హెూం శాఖ కార్యదర్శి నవాబ్ అక్బర్ నవాజ్ జంగ్ సాహెబ్ అందించిన పతాకమును ఎగరవేయడం జరిగింది.

(అల్ ఫజల్ 20 నవంబర్ 1924)

**లండన్ నుండి తిరుగు ప్రయాణం మరియు ముంబైకు చేరుకోవడం:**

హజ్రత్ ఖలీఫతుల్ మసీహుస్సాని రజియల్లాహ్అన్హు చాలా దుఆలు చేసిన తరువాత మరియు అనేక మంది జమాఅత్ ప్రముఖులతో చర్చించిన తరువాత స్వయముగా యూరప్ స్థితిగతులను తెలుసుకోవడానికి ఈ పర్యటన కోసం బయలుదేరాలని నిశ్చయించుకున్నారు. లండన్‌లోనే ఒక రెవరండ్ సెక్రటరి హజ్రత్ అఖ్దస్‌ను " మీకు ఈ పర్యటన ద్వారా చేకూరిన అతి పెద్ద ప్రయోజనం ఏమిటి? " అని అడిగాడు. అందుకు హుజూర్ రజి " మానవునికి రాత్రింభవళ్ళు రకరకాల ఆలోచనలు, రకరకాల ఊహాగానాలు వేలాది సంఖ్యలో వస్తుంటాయి. కాని వాటి అన్నింటిని గూర్చి అతడు అన్వేషించాలనే ఆలోచనల అతని మనస్సులో మాత్రం రాదు. ఏదేని అంశం పట్ల ప్రత్యేకత, ప్రాధాన్యత ఏర్పడినప్పుడే అతని మనస్సులో అన్వేషించాలనే ఆలోచనలు కల్గుతాయి.


నేటి వరకు మా జమాఅత్‌ను గూర్చి తెలుసుకోవాలనే ఆలోచనయే ఇక్కడి ప్రజలకు కలుగలేదు. ఒక విధముగా చెప్పదలచినచో ఏ ఒక్కరికి కూడ సరిగా పేరు కూడ తెలియదు. కాని ఇప్పుడు మా పర్యటన వలన అల్లాహ్ తాలా ఎంతటి ప్రచారాన్ని, ప్రాముఖ్యతను, ప్రాధాన్యతను కల్పించు సామాగ్రిని ఏర్పాటు చేశాడనగా, అన్ని రకాల అడ్డంకులు తొలిగిపోయాయి. ప్రజలందరు మా గురించి తెలుసుకోవడం ప్రారంభించారు. అందరి చూపు మాపై మరలుచున్నది. " అని సమాధానం ఇచ్చారు.

ఆ సమాధానంను విన్న తరువాత ప్రిన్సిఫల్ మరియు అతని సెక్రటరి ఇరువురు " వేరి గ్రేట్ అఛీవుమెంట్ " అని పొగిడారు. అల్లాహ్ తాలా అనుగ్రహం వలన ఈ జల్సా వలన చాలా పెద్ద పెద్ద ప్రయోజనాలు చేకూరినాయి. **(సఫరే యూరప్, పేజి 393)**

అల్లాహ్ తాలా దయానుగ్రహాల వలన నేడు 100 సంవత్సరాల తరువాత మనం యూరప్‌లో ఇస్లాం అహ్మదియ్యత్ కు చెందిన ప్రచార కార్యక్రమాలను పై పైన చూసిన కూడ మనం నిశ్చయముగా " ఆ పర్యటన యొక్క లక్ష్యాలు మరియు ఉద్దేశాలు వందకు వందశాతం పూర్తి గావించబడాయని, అదే విధముగా హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి ఈ భవిష్యవాణి ఎంతో వైభవంగా, గొప్పగా పూర్తి అయ్యిందని గట్టి నమ్మకంతో చెప్పవచ్చును.

చివరిలో చేయు దుఆ ఏమిటనగా, అల్లాహ్ తాలా మనకు ఇస్లాం అహ్మదియ్యత్ యొక్క బోధనలకు అనుగుణముగా, వాస్తవమైన విధానములో నడుచుకునే భాగ్యమును కల్పించుగాకా! ఆమీన్.

J.K WOOD WORKS Mob.9393727201
Spl.Capboard & Interior 7989385296
#8-125/A, Chandanagar, Hyderabad
దుఆ ఆశించువారు: SK Meera sb, Jagadth giri gutta, Hyderabad, (Telangana)



Love for All Hatred for None
99493-56387
Prop:Muhammad Saleem
MASROOR HOTEL
TEA, TIFFIN, MEALS, CHICKEN-BIRYANI, FAST-FOOD AVAILABLE HERE
Near Naidu Petrol Pump, Khammam Rd. Warangal (Telengana)
Mohammad Saleem (Naib Ameer Zila Jamat Ahmadiyya Warangal (Telengana)

# హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ రజి గారి ప్రథమ పర్యటన యూరప్ 1924 కు చెందిన శుభములు, ప్రతి ఫలములు.

**(ఆరిఫ్ అహ్మద్ రబ్బాని, ముబల్లిఘ్ సిల్‌సిలా నషర్ వ ఇషాఅత్ ఖాదియాన్)**

సయ్యదినా హజ్రత్ ఖలీఫతుల్ మసీహుస్సాని రజియల్లాహు అన్‌హు ఖిలాఫత్ అధిష్టానంను అధిరోహించిన వెంటనే అన్నింటికి కన్న ఎక్కువగా జమాఅత్ సభ్యులలో జమాఅత్ ప్రచారం, విస్తరణకు చెందిన ఒక నూతన ఉత్సాహంను నింపునట్టి పుణ్యకార్యమునకు ప్రాధన్యతను ఇచ్చారు. అంతేగాకా ఇస్లాంను వ్యాపింపజేయడం కోసం దుఆలు, జల్సాలు, చర్చలు, సమావేశాలు, ఉపన్యాసాలు, చాలెంజ్‌లు, వాగ్వివాధములతో పాటు ఇతర అనేక మార్గముల ద్వారా కూడ ఈ కార్యక్రమములను హుజూర్ రజి తమ ఖిలాఫత్ కాలంలో ఎంతో విజయవంతముగా నిర్వహించారు. మరోవైపు అల్లాహ్ తాలా సహాయ, సహకారముల దృశ్యాలు కూడ చిత్రవిచిత్రముగా అడుగడుగున కనిపిస్తూ ఉండేవి. ఈ క్రమంలోనే అల్లాహ్ తాలా కేవలం తన అనుగ్రహం మరియు మహత్యంతో ధార్మిక సమ్మేళనంను నిర్వహిస్తున్నటు వంటి నిర్వాహకుల మనస్సులో "తమ సమ్మేళనంలో స్వయముగా పాల్గోని, ప్రసంగించాలని హుజూర్‌కు అహ్వానమును పంపునట్టి ఆలోచనలను " కల్పించాడు. హుజూర్ రజి ఇస్లాం ప్రచారాన్ని అంతర్జాతీయ స్థాయిలో విస్తరింపజేస్తూ, వర్తమాన అవతారుడితో పాటు అవతరించిన శుభములను, తేజస్సులను సాధ్యమైనంత మేరకు వ్యాపింపజేయుటకు తగిన ఏర్పాట్లు చేయబడడం నిజంగా దీనిని దేవుని మహత్యముగానే చెప్పుకోవచ్చును. ఈ క్రమంలోనే 1924వ సంవత్సరంను అహ్మదియ్య జమాఅత్ చరిత్రలో ప్రచారం దృష్ట్యా ఎంతో శుభప్రదమైన, విప్లవాత్మకమైన సంవత్సరముగా పేర్కొనవచ్చును. ఎందుకనగా ఆ సంవత్సరంలోనే హజ్రత్ ఖలీఫతుల్ మసీహుస్సాని రజియల్లాహ్ అన్‌హు గారు యురప్‌ను పర్యటించారు. అట్టి పర్యటన ఫలితముగా అహ్మదియ్య జమాఅత్ ఒక నూతన మరియు శుభప్రదమైన కాలంలోకి ప్రవేశించినది. హజ్రత్ ఖలీఫతుల్ మసీహుస్సాని రజి గారు 14 మే 1924న ఈ పర్యటనకు గల కారణాలు, ఉద్దేశాలు, ఆశయాలు మరియు శుభములను గూర్చి తెలియ పర్చుతూ జమాఅత్ సభ్యులను ఉద్దేశిస్తూ తమ లేఖలో ఇలా పేర్కొన్నారు.

" బహుశా మీ అందరికి తెలుసునని నేను భావిస్తున్న విషయమే మనగా, ఇంగ్లాండ్‌లో గత 2 సంవత్సరాలుగా ఒక వ్యాపార ప్రదర్శన కోసం ఏర్పాట్లు చేస్తున్నారు. ఆంగ్లేయ ప్రభుత్వం పాలిస్తున్న రాజ్యాలన్నింటిలో పండిస్తున్న పంటలకు, కొనసాగుతున్న కళలకు చెందిన రకరకాల సామాగ్రిని ఆ ప్రదర్శనలో చూపించడం జరుగుతుంది. ఆ ప్రదర్శన ఈ మధ్య కాలంలో ప్రారంభమైనది. ఇది ఎంత పెద్ద ప్రదర్శన అనగా వ్యాపార అభివృద్ధిని దృష్టి యందుంచుకోని మరియు వివిధ దేశాల మధ్య సత్సంబంధాలను కొనసాగించుటకు సుమారు 2 కోట్ల మంది ఆ ప్రదర్శనను చూడడానికి వస్తారని అంచనా వేస్తున్నారు. మొత్తానికి భూమండలపు అన్ని దిక్కులలో ఉన్నటు వంటి విద్యావేత్తలందరు ఈ రోజులలో ఇంగ్లాండ్‌లో ఏకమవు తుంటారు. ఒక విధముగా చెప్పదలచినచో ఒక చిన్నపాటి ప్రపంచమే ఆ ప్రాంతంలో ఏకమవుతుంది. చైనా, జపాన్, అమెరికా, రష్యా, ఫ్రాన్స్, జర్మనీ, టర్కీ, అరబ్, ఈజిప్ట్, ఈరాన్, అఫ్ఘనిస్తాన్, భారతదేశంతో పాటు ఇతర చిన్నా, పెద్ద దేశాలకు చెందిన వివిధ జాతుల విద్యావంతులు, విజ్ఞాన వంతులు అక్కడ ప్రోగుఅవుతారు. సుమారు 6 నెలల వరకు ఇలాంటి సందడియే అక్కడ కొనసాగుతుంది.

కావున ఇంగ్లాండ్‌కు చెందిన ధార్మికభావజాలం కల్గిన ప్రజలు ఇట్టి సమావేశం నుండి ప్రయోజనంను పొందుతూ సెప్టెంబర్ చివరిలో మరియు అక్టోబర్ ప్రారంభంలో అక్కడ ఒక ధార్మిక సమ్మేళన సమావేశాన్ని నిర్వహించాలని, ఆ సమావేశంలో వివిధ మతాలకు చెందిన ప్రజలు తమ తమ మతాల వాస్తవికతను స్పష్టముగా వివరించాలని, ఫలితముగా ఆయా మతాలకు చెందిన సరైన విశ్వాసాలు, ఉద్దేశాలు, బోధనలను గూర్చి ప్రపంచం మొత్తం తెలుస్తుంది అని అభిప్రాయపడ్డారు. కావున ఆ నిర్వాహక కమిటీ సభ్యులు వారి సమావేశంలో నేను కూడ ప్రసంగించాలని కోరుతూ నాకు కూడ ఆహ్వానమును పంపించారు. అంతేగాకా నేనే స్వయముగా అక్కడికి చేరుకోని, మన జమాఅత్‌ను గూర్చి వారికి తెలియజేయాలని, అవగాహనను కల్పించాలని ఆహ్వానములో అభ్యర్థించారు. ఇలాంటి అద్భుత సందర్భాల నుండి ప్రచార ప్రయోజనాలను పొందడం మన ప్రథమ బాధ్యత. ఎందుకనగా, ప్రపంచంలోని అన్ని దేశాలకు చెందిన విద్యావంతులు, మేధావులు ఇంత పెద్ద సంఖ్యలో ఏకమయ్యే సందర్భాలు, ఒక విధముగా చెప్పదలచినచో ప్రపంచం మొత్తం ఒకే సమయంలో ఏకమయ్యే సందర్భాలు చాల తక్కువగా ఉంటాయి. ఇలాంటి అవకాశాలు పదే పదే రావు. ఇలాంటి ప్రదర్శనను మరల ఏర్పాటు చేయడానికి బ్రిటీష్ వారికే మరో 100 సంవత్సరాల సమయం పడుతుందని, అప్పుడు కూడ కష్టమని, ఈ ప్రదర్శనను గూర్చి చాలా గొప్పగా మాట్లాడుకుంటున్నారు. ఇలాంటి సమయంలో మనం ఇంగ్లాండ్‌లో కూర్చొని ప్రపంచ మొత్తానికి అల్లాహ్ సందేశాన్ని చేరవేయ వచ్చును. మరియు కోట్లాది మందికి అహ్మదియ్య జమాఅత్‌ను గూర్చి అవగాహనను కల్పించవచ్చును. ఈ మార్గం ద్వారా జమాఅత్ పరిచయం చేరుకోని ప్రపంచపు కోణమంటూ ఏది ఉండదు.

**(తారీఖే అహ్మదియ్యత్, సంపుటి 4, పేజి 423-424)**

హుజూర్ రజి యూరప్ పర్యటనను గూర్చి జమాఅత్ సభ్యుల అభిప్రాయాలను సేకరించారు మరియు ఇస్తఖారా చేయించారు. ఆ తరువాత దైవనిర్ణయంపై భారం వేస్తూ హుజూర్ రజి ఈ శుభప్రదమైన పర్యటనకు శ్రీకారం చుట్టారు.

**(తారీఖే అహ్మదియ్యత్ సంపుటి 4, పేజి 427)**

హజ్రత్ ఖలీఫతుల్ మసీహుస్సాని అయ్యదహుల్లాహ్ తాలా గారు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి రచనలను ఇంకా క్షుణ్ణముగా పరిశీలించగా ఎంతో స్పష్టముగా తెలిసిన విషయమేమనగా, ఖుర్‌ఆన్ మజీద్‌లో "జుల్ ఖరనైన్ (మసీహ్ మౌవూద్) గాని లేక వారి ప్రతినిధి గాని యూరప్‌ను పర్యటించునని మరియు హదీస్‌ల ప్రకారంగా చూసినచో దిమిష్కస్ వైపు పర్యటించునని స్పష్టమైన భవిష్యవాణులు ఉన్నాయి." జుల్ ఖరనైన్ గూర్చి ఇంకా క్షుణ్ణముగా పరిశీలన చేస్తూ హుజూర్ రజి ఇలా తెలిపారు. "ఈ పర్యటన (ప్రాథమిక లక్ష్యమును చూసినచో) ప్రచారం కోసం కాకుండా పాశ్చాత్య దేశాలలో ఇస్లామీయ విస్తరణకు కావలసిన ప్రచార స్కీంలను రూపొందించుటకు చేయబడునని పేర్కొనబడింది." ఈ క్రమంలోనే హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి దివ్య స్వప్నం కూడ అనగా " నేను లండన్ నగరంలో ఒక వేదికపై నిలబడి ఉన్నాను మరియు ఆంగ్ల భాషలో ఎంతో ఆధార భరితంగా, స్పష్టంగా ఇస్లాం యొక్క సత్యనిదర్శనలను ప్రసంగిస్తున్నాను. ఆ తరువాత నేను చాలా పక్షులను పట్టుకున్నాను. అవి చిన్న చిన్న చెట్లపై కూర్చొని ఉన్నాయి. పైగా అవి తెలుపు రంగులో ఉన్నాయి." హుజూర్ రజి ముందుకు వచ్చింది.

**(తారీఖే అహ్మదియ్యత్, సంపుటి 3, పేజి 427)**

ఈ దివ్య స్వప్నమే గాకుండా హుజూర్ రజికు కూడ స్వయముగా ఒక దివ్య స్వప్నంలో యూరప్‌ను పర్యటిస్తున్నట్లుగా చూశారు. ఈ క్రమంలోనే ఆ దివ్య స్వప్నంలో హుజూర్ రజి లండన్ నగరంలో ఉన్నారు. ఒక సభలో పాల్గొన్నారు. మిస్టర్ లాయిడ్ జార్జ్ (పూర్వపు ఇంగ్లాండ్ ప్రధాన మంత్రి)

ఈ సభలో ప్రసంగిస్తున్నాడు. ఒక్కసారిగా అతని స్థితి మారిపోయింది. అతడు తీవ్రభయానికి గురై ఇలా ప్రకటించాడు. " అహ్మదియ్యా జమాఅత్ ఇమాం మిర్జా మహ్మూద్ తన సైన్యాన్ని తీసుకోని క్రైస్తవ సైన్యాన్ని ఓడిస్తూ వస్తున్నాడు. క్రైస్తవ సైన్యం పరాజయం పొందినది " అని నాకు ఇప్పుడే సమాచారం అందినది.

మరొక దివ్య స్వప్నంలో (ఈ కాన్ఫరెన్స్ జరగడానికి 3 నెలల ముందుకు చెందినది ) హుజూర్ రజి ఇలా చూశారు. " నేను ఇంగ్లాండ్‌కు చెందిన సముద్రపు తీరంలో నిలబడి ఉన్నాను. అప్పుడే దిగి వచ్చిన వ్యక్తి వలే, పైగా నేను యుద్ధపు దుస్తువులలో ఒక సైన్యాధిపతి స్థానంలో ఉన్నాను. .......... ఆ సమయంలో ఏదో యుద్ధం జరిగినట్లు, అందులో నాకు విజయం లభించినట్లు గుర్తున్నది. ఆ తరువాత ఆ ప్రాంతాన్ని ఒక దూరదృష్టి ఉన్నటు వంటి సైన్యాధిపతి వలే ఈ విజయం నుండి నేను అత్యధికమైన ప్రయోజనాన్ని ఎలా పొందాలి? అని క్షుణ్ణముగా పరిశీలిస్తున్నాను. ..... అంతలోనే " విలియం ది కంక్రర్ "అనే పిలుపు వినిపించింది. అనగా విలియం (ధృడసంకల్పం గల) విజేయుడు."

ఈ అంశాలను పరిశీలించి, అధ్యాయనం చేసి, నిరంతరం దుఆలు , ఇస్తిఖారాలు చేసిన తరువాత ఇంగ్లాండ్ కాన్ఫరెన్స్‌కు చెందిన ఆహ్వానంను స్వీకరించుట దైవాకాంక్షగా భావించారు. ఇంత సుదీర్ఘమైన ప్రయాణం చేయడం వలన హుజూర్ రజి మార్గమధ్యలో అనేక సమస్యలు ఎదురవుతాయని తెలిసినా కూడ, ఈ బాధ్యతను నెరవేర్చడం వారికి చాలా కష్టమని తెలిసినా కూడ హుజూర్ రజి తమ ధార్మిక భాధ్యతలకు ప్రాధాన్యతను ఇస్తూ, మనస్ఫూర్తిగా యూరప్ పర్యటనకు బయలుదేరాలని నిర్ణయించుకున్నారు. మరియు 12 జులై 1924వ తేదిన పర్యటన ప్రారంభించాలని నిశ్చయించుకున్నారు.

జూన్ 24, 1924వ తేదిన తమ నిర్ణయాన్ని గూర్చి తెలియజేస్తూ హుజూర్ రజి ఇలా ప్రకటించారు.

"మన జమాఅత్ బాధ్యత ప్రపంచం మొత్తం ఇస్లాం సందేశాన్ని చేరవేయడం. ప్రపంచీకులందరిని ఇస్లాంలో చేర్పించడం మన బాధ్యత అయినందున ఇందుకోసం మనం ఒక సంపూర్ణమైన వ్యవస్థను ఏర్పాటు చేయవలసిన అవసరం కూడ ఉన్నది. ...... అలాంటి వ్యవస్థను ఏర్పాటు చేయడానికి స్వయముగా ఖలీఫా పాశ్చిమ దేశాలను పర్యటించి, అక్కడి పరిస్థితులను చూసి, వాటిని గూర్చి అవగాహనను పెంచుకోవలసిన అవసరం అంతకన్న ఎక్కువగా ఉన్నది. ....... కావున పశ్చిమ దేశాలలో మనం ప్రచార కార్యక్రమాలను నిరంతరం కొనసాగించాలనుకున్నచో, ఆ దేశాలలో ఖర్చు చేయబడుతున్న రూపాయాలకు అల్లాహ్ సన్నిధిలో సరైన సమాధానం ఇవ్వాలనుకున్నచో వర్తమాన ఖలీఫా ఆయా దేశాలను పర్యటించి అక్కడి సమస్యలను క్షుణ్ణముగా తెలుసుకోవలసిన మరియు అక్కడ ఉన్నటు వంటి అన్ని వర్గాలకు చెందిన ప్రజలతో సంప్రదింపులు జరపవలసిన అవసరం ఎంతైన ఉన్నది. అప్పుడే ఒక సంపూర్ణ వ్యవస్థను ఏర్పాటు చేయగలము..... కావున ఈ అవసరాలన్నింటిని దృష్టియందుంచుకోని తీసుకున్న నిర్ణయమేమనగా, ధార్మిక సమ్మేళనంలో పాల్గొనాలనే ఆహ్వానంను ఒక దైవాకంక్షగా భావిస్తూ, ప్రస్తుతం అనేక ఇబ్బందులు ఉన్నప్పటికి ఈ ప్రయాణంను చేపట్టాలని నిర్ణయించడమైనది. కేవలం ధార్మిక సమ్మేళనంలో పాల్గొనడం కోసమే కాకుండా, పాశ్చాత్య దేశాలలో నిరంతర ప్రచారం కొనసాగించడం కోసం ఒక ప్రణాళికను రూపొందించడం కోసం, అక్కడ పరిస్థితులను క్షుణ్ణముగా అధ్యాయణం చేయడం కోసం ఈ ప్రయాణం చేయడం జరుగుతుంది. ఎందుకనగా ఇస్లాం మార్గంలో పాశ్చాత్య దేశాలే అవరోధాలుగా నిలుస్తున్నాయి. కావున వాటిని కూల్చివేయడం మన ప్రాథమిక బాధ్యత. "

**(తారీఖే అహ్మదియ్యత్ సంపుటి 4, పేజ 427-428)**

ఈ పర్యటన ఫలితముగా వెలువడిన గొప్ప గొప్ప ఫలితాలు, శుభములలో నుండి కొన్నింటిని ఇక్కడ పేర్కొనడం జరుగుతుంది.

**1- వెంబులే కాన్ఫరెన్స్ కోసం "అహ్మదియ్యత్ అనగా నిజమైన ఇస్లాం " అనే వ్యాసాన్ని రచించడం.**

హుజూర్ రజి గారు ఈ కాన్ఫరెన్స్ కోసం " అహ్మదియ్యత్ అనగా నిజమైన ఇస్లాం " అనే శీర్షికపై ఒక వ్యాసాన్ని వ్రాసారు. హుజూర్ రజి గారి రాత్రింభవళ్ళు కృషి, ప్రయత్నం తరువాత కేవలం దైవదూతల సహాయ సహకారాలతో సంపూర్ణ స్థాయికి చేరుకున్నది. కాని ఆ వ్యాసం చాలా పెద్దదిగా ఉన్నందున హుజూర్ రజి ఆ వ్యాసం నుండి ముఖ్యమైన అంశాలతో కూడిన ఒక సంక్షిప్త వ్యాసాన్ని రూపొందించాలని నిర్ణయించుకున్నారు. కావున 9 జులై 1924వ తేదిన "అహ్మదియ్యా జమాఅత్ " (అహ్మదియ్యా మూమెంట్) అనే శీర్షికతో మరొక వ్యాసాన్ని వ్రాయడం ప్రారంభించి, దానిని పూర్తిచేశారు. ఆ సంక్షిప్త వ్యాసమునే హుజూర్ రజి సూచనల మేరకు హజ్రత్ చౌద్రీ ముహమ్మద్ జఫరుల్లాహ్ ఖాన్ గారు 23 సెప్టెంబర్ 1924వ తేదిన హుజూర్ రజి ప్రతినిధిగా కాన్ఫరెన్స్‌లో చదివి వినిపించారు. హుజూర్ రజి కూడ తమ బృంధ సభ్యులో ఆ సమావేశంలోనే కూర్చొని ఉన్నారు. ఈ వ్యాసాము చాలా ఆసక్తితో విన్నారు. ఇతర వ్యాసాల కంటే ఈ వ్యాసాన్నే ఎక్కువ ఇష్టపడ్డారు. ముందుగా తెల్పినట్లుగా ఈ కాన్ఫరెన్స్‌లో అన్ని మతాలకు చెందిన ప్రతినిధులు పాల్గొన్నారు. అనగా క్రైస్తవులు, యూదులు, బౌద్ధులు, హైందవులు, ముస్లింలు అందరు పాల్గొన్నారు. కాని హజ్రత్ ఖలీఫతుల్ మసీహుస్సాని రజి గారి వ్యాసమే చాలా ప్రత్యేకముగా నిలిచింది. అంతేగాకా ఈ కాన్ఫరెన్స్ వందకు వంద శాతం విజయం వంతం కావడానికి హజ్రత్ ఖలీఫతుల్ మసీహ్ మరియు వారి జమాఅత్‌యే కీలక పాత్రను పోషించదని అందరు నిర్మొహమాటంగా అంగీకరించారు.

**(కాన్ఫరెన్స్ మజాహిబ్ వేదిక పీఠం, ప్రచురణ లండన్ 1925, సేకరణ అహ్మదియ్యా జమాఅత్ పేజ 369)**

" అహ్మదియ్యత్ అనగా నిజమైన ఇస్లాం" వ్యాస రచన నిజానికి కొన్ని రోజులలోనే పూర్తి అయినది. ఆ వ్యాసంలో హుజూర్ రజి అల్లాహ్ తాలా అనుగ్రహంవలన అహ్మదియ్య కోణంలో ఇస్లాం యొక్క సౌందర్యాన్ని మరియు విభిన్న రూపాలను ప్రదర్శించింది. పూర్తి రూపురేఖలను పాశ్చాత్య దేశాల ముందు ప్రవేశపెట్టింది. అల్లాహ్ తాలాతో ఏర్పర్చుకునే అనుబంధం ఇస్లామీయ కోణంలో ఎంతో వివరముగా ఈ విధముగా తెలియజేశారు. ఇస్లాంయే సజీవ ధర్మం, దీని ద్వారనే సర్వజ్ఞుడైన అల్లాహ్‌ను గుర్తించగలము . దీని ద్వారనే మానవుడు అల్లాహ్ తాలాతో అనుబంధమును ఏర్పర్చుకోగలడు అని ప్రారంభంలోనే తెల్పడం జరిగింది. ఆ తరువాత హుజూర్ రజి నైతిక విలువల విధానం, సంప్రదాయ బద్ధమైన వ్యవస్థ, దేశ వ్యవస్థలను గూర్చి వ్రాసిన తరువాత నేటి నుండి 1400ల సంవత్సరాలకు ముందు ఖుర్‌ఆన్ మజీద్, లీగ్ ఆఫ్ నేషన్ అనే ఆలోచనయే లేని కాలంలో ఒక అంతర్జాతీయ స్థాయికి చెందిన ఇస్లామీయ వ్యవస్థను గూర్చిన రేఖా చిత్రంను ప్రవేశపెట్టింది. ఆ రేఖా చిత్రంకు అనుగుణముగా ఎప్పటి వరకైతే లీగ్ ఆఫ్ నేషన్‌ను పునరుద్దరించడం జరుగదో అప్పటి వరకు ప్రపంచంలో ఎన్నడు శాంతియుత వాతవరణం నెలకొనదు అనే అద్భుతమైన ఆవిష్కరణను పేర్కొన్నారు. హుజూర్ రజి గారి ఈ భవిష్యవాణి నేడు ఒక్కొక్క పదం పూర్తి అవుతుంది. దీనిని గూర్చి మాట్లాడవలసిన అవసరమే లేదు.

**(తారీఖే అహ్మదియ్యత్, సంపుటి 4, పేజ 429-430)**

వివరణాత్మకమైన వ్యాసంను హుజూర్ రజి ఖాదియాన్‌లోనే రచించారు. ఆ వ్యాసం " అహ్మదియ్యత్ అనగా నిజమైన ఇస్లాం " అనే పేరుతో పుస్తకముగా ప్రచురించబడింది. పైగా ఇది ఎంత గొప్ప రచన అనగా దాని విలువ మరియు ప్రాధాన్యత చూడగానే అర్థమవుతుంది. ఈ

వ్యాసంలో అహ్మదియ్య కోణంలో ఇస్లాం యొక్క సౌందర్యాన్ని, అసాధారణమైన రేఖా చిత్రాన్ని ప్రదర్శించడం జరిగింది. ఏ ముస్లిమేతరులు దీనిని చదివినా కూడ ఇస్లాం యొక్క విశిష్టతలకు ఆకర్షితుడు అవకుండా ఉండలేదు. నిశ్చయముగా ఈ పుస్తకం అహ్మదియ్య జమాఅత్ యొక్క లిటరేచర్‌లో ఎంతో ఉన్నత స్థాయిని కల్గినటు వంటి పుస్తకం. ఇస్లాం మరియు అహ్మదియ్య ప్రచారం కొరకు ఎంతో లాభధాయకమైనది.

ఈ వ్యాసపు ప్రభావాలు మరియు శుభములను గూర్చి ప్రస్తావించుతూ హజ్రత్ భాయి అబ్దుర్రహ్మాన్ ఖాదియాని రజియల్లాహ్ అన్హు గారు ఇలా తెలిపారు:

“హుజూర్ వ్యాసము ఆసక్తి రేకించిన అంశాలు చాలా విస్తృతముగా ఉన్నాయి. అల్లాహ్ తాలా అనుగ్రహం వలన ప్రజలపై ఎంతటి ప్రభావాన్ని చూపిందనగా దానిని వివరముగా తెలియపర్చుటను ప్రక్కకు పెట్టి సంక్షిప్తముగా కూడ ప్రస్తావించలేను. హజ్రత్ అఖ్దస్ వెళ్ళిన ప్రతిచోట ప్రజలు గుంపుగుంపులుగా ఏకమయ్యేవారు. పొగడ్తలను ప్రత్యేకతలను ఎంతగా వర్ణించేవారనగా, ఇప్పుడు అధిక సంఖ్యలో ప్రజలు మన లిటరేచర్‌ను కొనుగోలు చేసి రాత్రింభవళ్ళు చదవం ప్రారంభించారు. ఆ తరువాత కలవడానికి వస్తున్నారు. నిన్న హజ్రత్ అఖ్దస్ గారు హాఫిజ్ సాహెబ్ ప్రసంగం కోసం హాలులోకి వెళ్ళారు. లెక్చర్ పూర్తి అయిన తరువాత విలేజ్‌కు చెందిన ఒక ప్రొఫేసర్ హుజూర్ రజి సన్నిధికి ఎంతో వినమ్రతతో వచ్చి కరచాలనం చేశాడు. కాని అతని పరిస్థితిని చూసినచో అభిమానం మరియు ప్రభావం వలన అతని చేతులు వణికిపోసాగాయి. నోటి నుండి ఒక్క మాట కూడ రావడం లేదు. ఎంతో కష్టముగా, ప్రయత్నంతో తనను తాను స్వహలోకి తెచ్చుకుంటూ మాట్లాడడం ప్రారంభించాడు. ఆపై ఇలా అన్నాడు. నేను మొన్న మీ పుస్తకం “ అహ్మదియ్యత్ ”ను తీసుకవెళ్ళాను, రాత్రి మరియు పగలు దానిని చదివాను. ఆ పుస్తకం ఎంతో అద్భుతమైన, ఆసక్తికరమైన వ్యాసంల సమ్మేళనముగా, ఆధారభరితముగా ఉన్నట్లుగా గ్రహించాను. నేను ఇంతకు ముందు నా జీవితంలో ఇలాంటి లిటరేచర్‌ను మరే ఇతర మతంలో చదవలేదు. చూడలేదు. చాలా సమయం వరకు గౌరవంగా, స్వచ్ఛతతో మాట్లాడినాడు. తన ఒక మిత్రుడిని కూడ హుజూర్ రజికు పరిచయం చేశాడు. అతనికి పరిస్థితులను గూర్చి వివరించాడు. ఒక విధముగా చూసినచో అతడు మన ముఖల్లిఫ్‌గా మారి అతనికి జమాఅత్ ప్రచారం చేశాడు. ఆపై జమాఅత్ పుస్తకాలను చదువునట్లుగా అతని నుండి కూడ వాగ్దానం తీసుకున్నాడు. ....... మొత్తానికి అల్లాహ్ తాలా అనుగ్రహం హుజూర్ రజి గారి ఈ దేశ పర్యటనను చాలా లాభదాయకంగా, శుభప్రదంగా చేసింది. అప్పటి వరకు ఆ దేశంలో మన జమాఅత్‌కు ఎలాంటి ప్రాధాన్యత, ప్రత్యేకత లేకుండెను. అందువలన భయం కూడ కల్గినది. ఇది వాస్తవం కూడ. హుజూర్ రజి చేపట్టిన ఈ దేశ పర్యటన బహుశా సమయానికి ముందే అయినప్పటికి అల్లాహ్ తాలా “ ఇలాంటి కలలను చాలా తక్కువగా చూపిస్తుంటారు ” కంటే ఎక్కువగానే చూపించాడు. ప్రముఖులు మరియు ప్రగతి పథంలో ఉన్న ప్రజలనుకూడ అల్లాహ్ తాలా వెనకకు త్రోసివేశాడు. **జాలిక ఫజులుల్లాహి యూతీహి మన్‌య్యషాఉ** . ఈ అనుగ్రహమే మన ప్రియతమ నాయకుని కొరకు ఆది నుండి నిర్ణయించ బడింది మరియు హుజూర్ ఉనికితోనే ముడిపడి యున్నది. ”

**(దౌరాయే యూరప్, పేజి 296-297)**

**అహ్మదియ్య జమాఅత్ కీర్తిప్రతిష్టలు, అంతర్జాతీయ్య స్థాయిలో ప్రచారం, వివిధ జాతులు శుభములను పొందుట.**

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం కొన్ని దైవస్వప్నాలను మరియు దివ్య స్వప్నాలు, ప్రత్యేకించి ముస్లేహ్ మౌవూద్ భవిష్యవాణిలో అంతర్జాతీయ స్థాయిలో ప్రచారం చేయడం, వివిధ జాతుల ప్రజలు శుభములను పొందడంను గూర్చిన ప్రస్తావన కూడ ఈ గొప్ప పర్యటననే సూచిస్తున్నది. జమాఅత్ సభ్యులు మరియు కొందరు జమాఅత్ యేతరులు కూడ ఈ పర్యటన గత అనేక భవిష్యవాణులను పూర్తి చేయునదిగా, శుభప్రదమైనదిగా నిలుస్తుందగా చూశారు. హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ రజియల్లాహు అన్హు గారికి ఈ ప్రయాణం ఫలితముగా విజయం చేకూరుతుంది అనే శుభవార్తలు అందినాయి. వాటిని గూర్చి ప్రస్తావించుతూ హుజూర్ రజి ఇలా తెలిపారు.

“ నేను ఇంగ్లాండ్‌కు వెళ్ళడం వలన ఇస్లాంకు విజయాలు లభిస్తాయని అల్లాహ్ తాలా నాకు ముందే శుభవార్తల ద్వారా తెలియజేశాడు. ..... నేను ముందుగానే తెల్పిన విషయమేమనగా, నేను ఇంగ్లాండ్‌కు వెళ్ళగానే ప్రజలు అహ్మదీయులుగా మారుతారని జమాఅత్ సభ్యులు భావించకండి. నేను అక్కడ ప్రచారం చేయడానికి కావలసిన మౌలిక అవసరాలను గూర్చి తెలుసుకోవడానికి వెళ్ళుచున్నాను. ఆ తరువాత పరిస్థితుల ద్వారా తెలిసిన దేమనగా, నేను అక్కడికి వెళ్ళడంలోని అల్లాహ్ తాలా అంతర్యమేమనగా, నేను అక్కడ పర్యటించిన తరువాత నేడు వెలువడుతున్నటువంటి ఫలితాలు మరే ఇతర వ్యక్తికి ఆపాదించకూడదని అల్లాహ్ తాలా కోరుకున్నాడు. అంతేగాకుండా ఇస్లాంపై మరే ఇతర వ్యక్తి యొక్క ఉపకారం ఏ మాత్రం ఉండకూడదు అని భావించాడు. నిస్సందేహముగా హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంకే ఆ శుభములను ఆపాదించాలని నిశ్చయించుకున్నాడు. నేను మరల తెల్పుచున్నాను. ఏ ప్రవక్త కూడ ఒక్క రోజులోనే విజయాన్ని సాధించలేదు. అలాంటప్పుడు ఒక ఖలీఫాకు ఒక్క రోజులోనే విజయాలు లభించడం ఎలా సాధ్యమవుతుంది?. కాని నేడు అల్లాహ్ తాలా అనుగ్రహం వలన ఈ జమాఅత్ చాలా వేగంగా అభివృద్ధి చెందుతుంది. ఒక ఆంగ్లేయుడు ఇలా వ్రాసాడు. ఈ జమాఅత్ అభివృద్ధి చెందినంత వేగంగా గత శతబ్దాలలో మరే సమాజం కూడ అభివృద్ధి చెందినట్లు ఎక్కడ కనిపించలేదు.”

**(జల్సా సాలాన ఉపన్యాసం 27 డిసంబర్ 1925, అల్ ఫజల్ 14 జనవరి 1927, సవాం ఫజ్‌లే ఉమర్ సంపుటి 3, పేజి 58)**

మరల హుజూర్ రజి ఇలా తెలిపారు:

“ అల్లాహ్ తాలా ఈ పర్యటనను శుభప్రదం చేశాడు, అహ్మదియ్య జమాఅత్‌కు పేరు ప్రఖ్యాతలను కల్పించాడు. ఈ పర్యటన ద్వారా ప్రపంచపు నలుమూలలకు జమాఅత్ పేరును కీర్తింపజేశాడు. వెలాది మంది ప్రజల హృదయాలలో జమాఅత్ యొక్క ప్రాధాన్యతను, ప్రాముఖ్యతను స్థిర పర్చినాడు. దానిని ప్రస్తావించవలసిన అవసరం లేదు. ప్రజలందరికి తెలుసు. ఇప్పుడు లభించిన పేరు ప్రతిష్టలు ఖాదియాన్‌లో కూర్చొని లక్షల రూపాయలను వెచ్చించిన లభించేవి కావు. కాని ఇప్పుడు చేయబడిన ప్రయత్నం ఒక భీజం లాంటిది. 1300ల సంవత్సరాల భవిష్యవాణులలో కేవలం ఈ మాత్రం పేరు ప్రతిష్టలను ప్రస్తావించిన ముగించడం ఏ మాత్రం ఉద్దేశం కాదు. ఈ పర్యటన ఫలితాలు ఇప్పుడు వెలువడుతున్న వాటికంటే చాలా రెట్టింపు స్థాయిలో ఇన్షా అల్లాహ్ తదుపరి కాలంలో వెలువడుతాయి.”

**(మన్ అన్సారి ఇలల్లాహ్, అన్వారుల్ ఉలూమ్, సంపుటి 9, పేజి 32-33)**

మరొక సందర్భములో ఈ పర్యటనకు చెందిన ఫలితాలాను గూర్చి అహ్మదియ్య జమఅత్ కీర్తి ప్రతిష్టలను గూర్చి, ప్రచారం మరియు విస్తరణను గూర్చి హుజూర్ రజి ఇలా తెలిపారు:

“ మా రాకతోనే అల్లాహ్ తాలా అసాధారణమైన సామాగ్రిని ఏర్పాటు చేశాడు. అనగా ఇక్కడ జమాఅత్‌ను గూర్చి ఎవరికి సరిగ్గా తెలియదు. కేవలం కొంత మంది పరిమిత ప్రజలకు మాత్రమే. అలాంటిది ఇప్పుడు ఆ జమాఅత్‌కు ఎంతటి కీర్తి ప్రతిష్టలు లభించాయో చూడండి. ఎక్కడికి వెళ్ళినా కూడ అహ్మదియ్యత్‌ను గూర్చియే చర్చలు కొనసాగుతున్నాయి అని అన్య మతస్థులు కూడ తెల్పుచున్నారు. ఎక్కడ చూసిన, ఏమి చదివిన

వార్తలు, సంభాషల శీర్షిక అహ్మదియ్యత్‌పైనే చర్చలు కొనసాగుతున్నాయి. ప్రజలు అక్కడ నిర్వహించబడిన కాన్ఫరెన్స్‌ను కూడ అహ్మదియ్య కాన్ఫరెన్స్ అనియే పిలువడం ప్రారంభించారు. మౌల్వీ నెమతుల్లాహ్ ఖాన్ గారి వీరమరణపు ఘటన కూడ జామఅత్ కీర్తి ప్రతిష్టలను నలుమూలలకు వ్యాపించుటకు కారణంగా నిలిచింది. కాని నా రాక మరియు మౌల్వీ నెమతుల్లాహ్ ఖాన్ గారి వీరమరణం పొందదం వంటి ఈ రెండు ఘటనలను ఎవరు ఏకం చేశారు?. ఈ విషయాలను ఆలోచించేవారు, పరిశీలించేవారు ఇది దైవాకంక్షా అని, దైవ సంకల్పం అని అర్థం చేసుకుంటారు. ఫలితముగా దైవజ్ఞానం వారికి సమీపిస్తుంది. ఒకవేళ నేను వచ్చినచో, ఈ ఘటన చోటు చేసుకోకుండా ఉన్నచో లేదా ఒకవేళ నేను రాకుండ ఉన్నచో, ఈ ఘటన చోటు చేసుకున్నచో?.కావున ఇది కూడ అల్లాహ్ తాలా యొక్క పనియే. అతడే ఈ రెండింటిని కలిపాడు. వీటి వలన మన జమాఅత్ కీర్తి ప్రతిష్టలు పెరిగిపోయాయి. ఇది బంగరాన్ని మరింత మెరుగు పర్చినట్లుగా ఉన్నది. ఇంతకు ముందు కూడ రెండు వీరమరణాలు జరిగాయి. నాటి పరిస్థితుల దృష్ట్యా నేటితో పోల్చినచో చాలా ఎక్కువ స్థాయి కల్గినవి. కాని వాటి వలన మన జమాఅత్ కీర్తి ప్రతిష్టలపై ఎలాంటి ప్రభావం పడింది?. మొత్తానికి ఈ ప్రయాణం యొక్క ముఖ్యోద్దేశంలోని బాహ్వతతో ముడిపడి ఉన్న ఒక భాగం అల్లాహ్ తాలా అనుగ్రహం వలన పూర్తి గావించబడింది. మిగిలిన భాగం కూడ పూర్తి అవుతుంది అనే గట్టి నమ్మకం నాకు ఉన్నది. దేవుని రహస్య శక్తి నేడు తప్పకుండా బహిర్గతం కాబోవుచున్నది. ”

**(యూరప్ పర్యటన, పేజి 305-307, జుమా ప్రసంగపు సారంశం, అబ్దుర్రహ్మాన్ ఖాదియాని)**

### 3- మూడవ అతి పెద్ద శుభము యూరప్ ప్రజల ఆసక్తి అహ్మదియ్యత్ అనగా నిజమైన ఇస్లాం వైపు మరలడం:-

జిల్హాంలో మౌల్వీ బురహానోద్దీన్ సాహెబ్ చేసిన ప్రసంగానికి సమాధానంగా హుజూర్ రజి ముంబైలో యూరప్ పర్యటన యొక్క గొప్ప శుభములు మరియు ఫలములు, విజయాలను గూర్చి ప్రస్తావించుతూ ఇలా తెలిపారు.

“పొగడ్తలు మరియు కృతజ్ఞలకు నిజమైన అర్హుడు అల్లాహ్ తాలాయే. ఎందుకనగా అన్ని రకాల శుభములు అనుగ్రహాలు అతని నుండే వచ్చాయి. ఇకపై కూడ వస్తాయి. అతడే అనుగ్రహాలకు మూలధారము, అతడే అన్ని శుభములకు, శ్రేష్టతలకు ఆరంభం. కావున నిజమైన కృతజ్ఞతలు అతనికే తెలుపవలెను. మిగిలిన విషయానికి వచ్చినచో నేను పర్యటించిన దేశాలను చూసినచో అక్కడి ప్రజలు తమకు తాము పాలకవర్గీయులమని ఒకరకమైన గర్వం మరియు అహంతో ఉన్నారు. ఇంగ్లాండ్ గాకుండా ఇతర దేశాల ప్రజలు కూడ భారతీయులను హేళనగా, అమానీయంగా చూస్తున్నారు. ఇలాంటి పరిస్థితులలో తమ జమాఅత్‌కు చెందిన ఒక వ్యక్తి పిలుపుపై ఆసక్తిని కనబర్చడం నిజానికి చాల ఆశ్చర్యకరం. కాని ఇప్పటి వరకు జరిగినవన్నియు అల్లాహ్ తాలా అనుగ్రహం వలనే సాధ్యమైనాయి. మరోవైపు వారు తమ విజ్ఞాన శాస్త్రము మరియు సామాజిక వ్యవహారంలో తమకు తాము చాలా అభివృద్ధి చెందామని భావించుకుంటారు. అందువలన వారు మిగిలిన ప్రపంచీకులను చిన్న చూపు చూస్తుంటారు. మతపరంగా వారికి ఏ విషయాన్ని చెప్పిన వినడానికి సిద్ధముగా ఉంటారు, కాని వారి సంస్కృతి, సాంప్రదాయాలకు వ్యతిరేకముగా ఏమైన మాట్లాడినచో వారి కన్నులు ఎరుపు ఎక్కుతాయి, వారి ముఖము ఆవేశంతో రగిలిపోతుంది. ఆపై ఇలా అంటారు. కొన్ని వందల సంవత్సరాల పరిశోధనలు మరియు కృషి, ప్రయత్నం వలన మేము ఇలాంటి విషయాలను కనుగొన్నాము. ఇలాంటి వాటికి వ్యతిరేకముగా మాట్లాడుటకు ఎవరికైన ఏమి హక్కు ఉంటుంది?. అలా మాట్లాడేవారిని పిచ్చోడిగా, మూర్ఖుడిగా భావిస్తుంటారు. కాని ఇస్లాం విశాల విజ్ఞానంను కల్గియున్నందున, సంపూర్ణ ధర్మచట్టాన్ని కల్గియున్నందున, మానవుని జీవితపు ప్రతి కోణంలో ఇస్లాం ప్రమేయాన్ని చూపవలసి వస్తుంది. అందువలన వారి సాంప్రదాయాలకు భిన్నమైన ఆంశాలను గూర్చికూడ మనకు మాట్లాడవలసి వస్తుంది. కాని అలాంటి మాటలకు వారు ఉల్కిపడుతుంటారు..... మొత్తానికి వారు తమ సాంప్రదాయాలకు భిన్నముగా ఏదేని విషయాన్ని ప్రస్తావించినచో వారు భరించలేరు. కాని అల్లాహ్ తాలా అనుగ్రహంవలన నేను ఆయా విషయాలను ప్రస్తావించాను. ఎంత సున్నితముగా ప్రస్తావించాను అనగా వారు తలలు దించుకున్నారు. ఆపై వారు మేము విజ్ఞాన పరంగా అర్థం చేసుకున్నాము, మీరు చెప్పునవి సరైనవే అని అంగీకరిస్తున్నాము. కాని ఇప్పుడు మేము ఈ దేశ కట్టుబాట్లు, సిద్ధాంతాలను వ్యతిరేకించలేము అని అన్నారు. ఒక మహిళ లెక్చర్ విని నా వద్దకు వచ్చి, నన్ను విశ్వాసురాలిగా మార్చుము అని అడిగింది. అందుకు మేము వారిని వెనుకకు పంపాము. మీరు ఇంకా పుస్తకాలను చదవండి. ఇంకా ఎక్కువగా పరిశోధనలు చేయండి

**బదర్ వార పత్రికను స్వయముగా చదువండి, మీ మిత్రులతో కూడ చదించండి.**

సయ్యద్నా హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ గారు 2004 సం॥ ప్రత్యేక సంచికను ప్రచురించు సమయంలో తమ సందేశమును పంపుచూ ఇలా తెల్పినారు:-

“బదర్ నిర్వాహకులు, పాఠకులు ఎల్లప్పుడు గుర్తుంచుకోవలసిన విషయం ఏమిటనగా, ఈ బదర్ వార పత్రికను జమాఅత్ సభ్యుల ఆధ్యాత్మిక సంస్కరణ మరియు ప్రగతి కోసం జారి చేయబడినది. మన పూర్వీకులు క్లిష్టపరిస్థితులలో కూడ తమవంతు గా ప్రయత్నం చేస్తూ ఈ వార పత్రికను కొనసాగిస్తూ వచ్చారు. వారి స్వచ్ఛమైన సంకల్ప సిద్ధి, దుఆల వలనే నేడు ఈ పత్రిక మన వరకు చేరుకుంది. కావున అహ్మదీయులు అధిక సంఖ్యలో ఈ పత్రికను చదువుటకు ప్రయత్నించవలెను. దీని నుండి ప్రయోజనం పొందుటకు ప్రయత్నించవలెను. అల్లాహ్ తాలా భారతదేశ అహ్మదీయులందరికి ప్రత్యేకించి, ప్రపంచ అహ్మదీయులందరికి సాధరముగా ఈ పత్రికను చదువు భాగ్యము ప్రసాదిస్తూ, దీని శుభములను పొందుటకు అర్హులను చేయుగాకా! (ఆమీన్). ”

హుజూర్ అన్వర్ గారి ఈ ఆదేశము మేరకు భారత దేశ అహ్మదీయ సభ్యులందరితో చేయు విన్నపం ఏమనగా, ప్రతి అహ్మదీయుడు ఈ వార పత్రికను తప్పక చదువుటకు ప్రయత్నించాలి. ఇందులో కేవలం హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం మరియు హుజూర్ అన్వర్ జుమా ప్రసంగములు ప్రచురించబడుతాయి. అంతేగాకా ఈ వార పత్రిక ఉర్దూ, హిందీ, బెంగాళీ, తెలుగు, మలయాలం, తమిళం, కన్నడం, ఒరిస్సా వంటి భాషలలో కూడ ప్రచురించబడుతుంది. కావున ఈ పత్రికను మీరు స్వయముగా చదువుచు, మీ మిత్రులతో కూడ చదువించగలరని మా ప్రార్థన. ఇట్లు

Tel: +91-1872-224757 Mobile. : +91 9915379255 e-mail:managerbadrqnd@gmail.com MANAGER

అని సమాధానం ఇచ్చాము. మరికొందరు వార్త పత్రికలను చదివి ఇస్లాంలో చేరుతామని వస్తున్నారు. అలాంటి వారికి మేము ఇచ్చిన సమాధానం ఏమిటనగా, మీరు ఇంకా పరిశోధనలు చేయండి. మేము ఆచరణాత్మకమైన విశ్వాసులు కావాలని ఆశిస్తున్నాము. అంతేగాని కేవలం నామ మాత్రముగా ఇస్లాంను స్వీరించేవారు కాదు, అలాంటి వారితో మాకు ఎలాంటి పని లేదు. చాలా మంది మేము ఉన్నటు వంటి ఇంటికి వచ్చారు. మనం ఏర్పాటు చేసిన సమావేశాలలో పాల్గొనేవారు. వారిని ఎవరు తీసుకవచ్చే వారు. కేవలం అల్లాహ్ తాలాయే తీసుకవచ్చేవాడు. అల్లాహ్ తాలా ఒక ఆకర్షణ శక్తిని పుట్టించాడు. ........ వారి హృదయాలు ప్రభావితం చెందాయి. ఇస్లాం పట్ల వీరాభిమానులైనారు. నేను అక్కడికి వెళ్ళడం వలన అడ్డుగా ఉన్నటు వంటి అవరోధాన్ని అల్లాహ్ తాలాయే తొలిగించినట్లుగా, ఒక ప్రత్యేక వాతవరణంను సృష్టించినట్లుగా ఫలితముగా ప్రజలు తండోప తండాలుగా వస్తున్నట్లుగా అనిపిస్తున్నది. కావున ఇక్కడ జరుగుతున్నదంతయే అల్లాహ్ తాలా అనుగ్రహం వలనే జరుగుతున్నది. అన్ని వర్గాలకు చెందిన ప్రజలు వచ్చారు. కలిసారు. ఆలోచించుటకు, పరిశోధించుటకు ఆసక్తిని కనబర్చుతున్నారు. మన యువకుల మాటలను చాలా గౌరవంగా, అభిమానంతో ఆలకించారు. ప్రస్తుతం ఇంగ్లాండ్‌లో వేలాది మంది మన ప్రతి విషయాన్ని వ్యతిరేకించేవారు ఉన్నారు. కాని వారు మన మాటలను శ్రద్ధతో వింటున్నారు. వినుటకు సిద్ధముగా ఉన్నారు. ఎందుకనగా ఈ జమాఅత్ అభివృద్ధి చెందుతుందని వారు గ్రహించారు. ఇలాంటి ఆలోచనలు, భావాలు జనించడం మాములు విషయం కాదు. వాస్తవానికి ప్రగతికి ఇదే మొదటి మరియు అసలైన మెట్టు. అల్లాహ్ తాలా ప్రపంచీకుల దృష్టిని మన వైపు మరల్చాడు. ఆలోచించండి, అన్వేషించండి అని అతడు వారి మనస్సులో ఆసక్తిని పెంచాడు. ఒక కాళశాలకు చెందిన ప్రెసిడెంట్ మరియు సెక్రటరి ఇద్దరు వచ్చారు. మీకు ఈ ప్రయాణం వలన ఏ విధమైన విజయం లభించింది? అని అడిగారు. అందుకు నేను "చూడండి!, ఆసక్తి కలుగునట్లు చేయడం మానవుని వలన జరిగే పని కాదు. ప్రజలు ఒక అంశం వైపు ఆసక్తిని కనబర్చడం, వారి మనస్సు ఇటువైపు ఆకర్షించబడడం, వారి మాటలను విన్నచో స్వీకరించు భాగ్యము లభిస్తుందని భావించేలా చేయడం వంటివి కేవలం అల్లాహ్ తాలా పని. మా ఫోటోలు, చిత్రాలను చూసి, వార్త పత్రికలలో ప్రచురించబడే కథనాలను చదవి నేడు లండన్‌కు చెందిన ప్రతి పిల్లవాడు మనలను చూసి గుర్తుపడుతాడు. జమాఅత్‌ను గూర్చి పరిచయం ఎంత విశృతముగా జరిగిందనగా, ఒకవేళ మనం ఒక 12 సంవత్సరాల బాలుడిని ఇంగ్లాండ్‌కు ప్రచారం కోసం మనం పంపినచో, ప్రజలు ఆ బాలుడి మాటలను కూడ వినుటకు సిద్ధముగా ఉన్నారు. అంతేగాని ఇతడొక పిచ్చివాడు అని మాత్రం అనుకోరు. ఎందుకనగా ఈ జమాఅత్ సత్యమైనదని, వివేకవంతమైనదని, వైభవం గలదని, పేరు ప్రతిష్టలు గలవని, ఆ జమాఅత్‌ను గూర్చి ఆలోచించవచ్చునని, పరిశోదించవచ్చునని వారు అర్థం చేసుకున్నారు. కావున అల్లాహ్ తాలా మనకోసం ఈ ఏర్పాట్లు చేయడం వంటివి, ఇవేమి సామాన్యమైన విషయాలు కావు. " అని అన్నాను. నా సమాధానం విన్న తరువాత వారు ఇరువురు " నిజంగా ఇది అసాధారణమైన విజయం " అని పలికారు.

మొత్తానికి ఇది అల్లాహ్ తాలా కార్యం. అతని భవిష్యవాణులకు అనుగుణముగా జరిగింది. 10 మంది, 20 మంది, 50 మంది, 100 మంది కూడ విశ్వసించిన కూడ దానిని కొంత పరిమితిగానే చెప్పవచ్చును. కాని ఒక లక్ష మంది, లేదా కోటి మంది ఆసక్తిని కనబర్చినచో విషయం చాలా పెద్ద విజయానికి చెందినది. పైగా ప్రగతి పథానికి సూచకం. కేవలం పేరుకే విశ్వాసులుగా చెప్పుకునే వారు 50 మంది కాదు 50 కోట్ల మంది ఉన్న వారితో ఏం ప్రయోజనం?. నేడు అల్లాహ్ తాలా మన కోసం ఒక విశాల భూభాగాన్ని సిద్ధం చేస్తున్నాడు. మా ఈ ప్రయాణం కూడ జిహాలం ప్రయాణం వలే అల్లాహ్ తాలా కరుణా మరియు అనుగ్రహాలతో పూర్తి గావించబడింది. విజయం కూడ అల్లాహ్ తాలా అనుగ్రహంతోనే లభించింది. ఏ విధముగానైతే హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి జీహాలం ప్రయాణంలో అల్లాహ్ తాలా తన ప్రత్యేక ఆకాంక్ష మేరకు ప్రయాణ ఏర్పాట్లు చేశాడో, విజయాన్ని అనుగ్రహించాడో, అదే విధముగా ఈ ప్రయాణానికి తగిన సామాగ్రిని ఏర్పాటు చేశాడు. ఫలితముగా అల్లాహ్ తాలా ఒక ప్రత్యేక వాతవరణంను సృష్టించాడు.

**(దౌరయే యూరప్, పేజి 489-491)**

**4- దైవభవిష్యవాణులు పూర్తిగావించబడ్డాయి.**

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి దైవవాణులు మరియు దివ్యదృశ్యాలు ఉదా॥ "నేను నీకు భూమండలపు అంచుల వరకు గౌరవ ప్రదమైన కీర్తి ప్రతిష్టలను అందజేస్తాను. " యద్ఊన లక అబ్‌దాలు షామి వ ఇబాదుల్లాహి మినల్ అరబి మరియు లండన్ నగరంలో తెలుపు రంగు పక్షులను పట్టుకోవడం వంటివి స్వయముగా లక్ష్యపు మార్గమును నిర్ణయించాయి. కావున వాటికి అనుగుణముగా ప్రయాణం చేయడమే ఆలస్యం. అందుకే హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ రజియల్లాహు అన్హు ఖిలాఫత్ ప్రారంభకాలంలోనే ఈ గమ్యాల వైపు ప్రయాణించడం ప్రారంభించారు.

**5- ఆమోధయోగ్యమైన దుఆలు చేయునట్టి భాగ్యము లభించుట.**

హుజూర్ రజి ఈ యూరప్ ప్రయాణం కంటే ముందు ఈ పర్యటన విజయవంతం కావడం కోసం, శుభములు మరియు సత్ఫలితాలు వెలువడడం కోసం దుఆలు చేశారు. అదే విధముగా పదే పదే జమాఅత్ సభ్యులకు కూడ దుఆలు చేయమని సూచించేవారు. అంతేగాకుండా హుజూర్ రజి ఈ ప్రయాణం కోసం స్వయముగా కూడ మరియు మరి కొంత మంది జమాఅత్ సభ్యులతో కలిసి ఇస్తెఖారా చేయించారు. అదే విధముగా ప్రయాణం కొనసాగుతున్న తరుణంలో కూడ అడుగడుగునా మరియు అనుక్షణం హుజూర్ రజి తమ బృంధ సభ్యులతో కలిసి హదీస్‌లలో పేర్కొన్నట్లుగా ప్రయాణంలో కూడ ఆమోదయోగ్యమైన దుఆలు చేయు భాగ్యమును కూడ పొందారు. ఫలితముగా అల్లాహ్ తాలా కేవలం ఈ పర్యటనలోనే అసాధారణమైన మరియు అంచనాలకు పైబడిన విజయాలను అందించడమే కాకుండా, భవిష్యత్తులో కూడ ఇట్టి ఆమోధయోగ్యమైన దుఆల ఫలితాలను జమాఅత్‌కు వైభవంతమైన అభివృద్ధిని అందించడానికి మూలంగా చేశాడు.

కావున హుజూర్ రజియల్లాహు అన్హు జమాఅత్ సభ్యులను దుఆలు చేయమని ప్రోత్సహిస్తూ ఒక సందర్భమున ఇలా తెలిపారు.

"నేను చాలా న్యాయబద్ధముగా ఏర్పాట్లను చేశాను. దీనిని విజయ వంతం చేయుటలో మీరు అన్ని విధాలుగా సహాయం చేస్తారని, దుఆల ద్వారా నాకు సహకరిస్తారని నేను ఆశిస్తున్నాను. అల్లాహ్ తాలా అన్ని రకాల దుష్ప్రాభావాల నుండి కాపాడుగాకా!, ఈ ప్రయాణంను విజయ వంతం చేయును గాకా!. మేము చేపట్టబోతున్న కార్యక్రమము సాధారణమైన కార్యక్రమము కాదు. ఎంతో వైభవం కల్గిన కార్యక్రమము. అల్లాహ్ తాలా సహాయ సహకారాలు లేనిచో విజయం లభించదు. .... నిర్దేశించబడిన పని, దాని ఫలితాలను వెనువెంటనే వెలువడించనటు వంటి పని. కాని ఆశించిన ఫలితాలను పొందడం కోసం ఆ కార్యక్రమమును చేపట్టడం చాలా అవసరం. కావున దుఆలు చేయనంత వరకు మనం విజయాన్ని సాధించలేము. అందుకే నేను మిత్రులకు పదే పదే తెల్పునదేమనగా, మీరు ప్రత్యేకించి ఈ సమయంలో అధికముగా దుఆలు చేయండి. యూరప్ ప్రజలను ఇస్లాంలోకి తీసుకవచ్చు భాగ్యమును అల్లాహ్ తాలా మనకు

కల్పించుగాకా! ఇస్లాం కూడ హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం తీసుకవచ్చిన ఇస్లాం. అట్టి ఇస్లాం నేడు వ్యాపిస్తుందని ప్రపంచం విశ్వసించుటకు సిద్ధముగా లేదు. ..... కావున దుఆల అవసరం చాలా ఎక్కువగా ఉన్నది." **(జుమా ప్రసంగం 26 సెప్టెంబర్ 1924. లండన్ అల్ ఫజల్ 6 నవంబర్ 1924)**

ఖాదియాన్ నుండి బయలుదేరిన రోజు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి మజారే ముబారక్‌పై ఉద్వేగంతో దుఆలు చేశారు. బయలుదేరుతున్న సమయంలో కూడ జమాఅత్ సభ్యులతో కలిసి సామూహికంగా సుదీర్ఘమైన, ఆవేదభరితమైన దుఆ చేశారు. ఓడ మక్కా మరియు జిద్దా నగరాల ముందు నుండి వెళ్ళుచుండగా హుజూర్ రజి రెండు రకాతుల నఫిల్ నమాజ్‌ను సామూహికముగా చదువుతూ ఉద్వేగంతో దుఆలు చేశారు. ఆ తరువాత హుజూర్ రజి దిమిష్కస్‌లో ఓ అల్లాహ్ దిమిస్కస్‌కు చెందిన భవిష్యవాణి ఎలా పూర్తి అవుతుంది? అని దుఆలు చేశారు. అందుకు అల్లాహ్ తాలా దిమిష్కస్ భవిష్యవాణిని పూర్తి చేశాడు. చాలా పెద్ద విజయాన్ని అందించాడు. ఆ తరువాత విక్టోరియా స్టేషన్‌లో బృంధ సభ్యులతో కలిసి దుఆ చేశారు.

లండన్ నుండి తిరిగి వస్తున్నప్పుడు కూడ హుజూర్ రజి మరియు బృంధ సభ్యులందరు దుఆలు కొనసాగిస్తూనే ఉన్నారు. చివరికి హుజూర్ రజి ముంబై చేరుకోని టెలిగ్రాం ద్వారా అహ్మదియ్య జమాఅత్ పేరున సందేశాన్ని పంపుతూ అందులో దుఆల ఆమోదంలను గూర్చి ప్రస్తావించారు.

" నేను నా వైపు నుండి నా బృంధ సభ్యుల వైపు నుండి జమాఅత్ సభ్యులందరికి మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు తెల్పుచున్నాను. వారందరు మన లక్ష్య సాధనకోసం దుఆలు చేస్తూనే ఉన్నారు. ఈ ప్రయాణం వలన లభించినటు వంటి ఎంతో ఆశ్చర్యకరమైన, అద్భుతమైన విజయం కేవలం అల్లాహ్ తాలా అనుగ్రహం, కరుణల వలనే సాధ్యమని నేను నమ్ముచున్నాను. అతడే మా ప్రతి అడుగులో మాకు సహాయంను అందించాడు. మాకు ఎలాంటి మార్గం కనిపించని సమయంలో ద్వారములను తెరిచినాడు. నేను మరల జమాఅత్ సభ్యులను కోరునదేమనగా, మీరు మీ ప్రియమైన, ఆరాధ్యుడైన అల్లాహ్ యొక్క ఈ ప్రత్యేక కృపను ఎల్లప్పుడు గుర్తుంచుకోండి. మిమ్ములను మీరు ఇలాంటి పెద్ద పెద్ద త్యాగాల కోసం సిద్ధం చేసుకోండి. ఇలాంటి ప్రతిఫలములను పొందడానికి చేయవలసి ఉంటుంది. గత 4 నెలలుగా చేసిన ప్రయత్నములకు ఫలితముగా అల్లాహ్ తాలా వైపు నుండి ఇవి బహిర్గతమైనవి. ... అల్లాహ్ తాలా మనం అందరిని తన శుభములతో సత్కరించుగాకా!."

**(తారీఖే అహ్మదియ్యత్, సంపుటి 4, పేజి 462)**

తిరిగి ఖాదియాన్ చేరుకున్న తరువాత దుఆ కోసం నేరుగా ఒక్కరే హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి మజార్ ముబారక్ వద్దకు చేరుకున్నారు. కొంత సమయం తరువాత హుజూర్ రజి తమ బృంధ సభ్యులను కూడ తమ వద్దకు పిలిపించుకున్నారు. అందరు కలిసి సామూహికముగా దుఆలు చేశారు. ..బెహిష్తి మక్బరా నుండి గ్రామంలోకి ప్రవేశిస్తున్నప్పుడు హుజూర్ రజి " హాఫిజ్ రోషన్ అలీ సాహెబ్ నగరంలోకి ప్రవేశించు దుఆను చదవండి. మిత్రులందరు ఆ దుఆను గట్టిగా పఠిస్తూ నడవండి." అని అన్నారు. అందుకు హాఫిజ్ రోషన్ అలీ సాహెబ్ దుఆ పదాలను గట్టిగా చదవడం ప్రారంభించారు. మిగిలిన సభ్యులందరు ఆ దుఆను చదువుతూ ఉండేవారు. ఆ దుఆ ఇలా గలదు.

**ఆఅయిబూన తాయిబూన ఆబిదూన లి రబ్బినా హామిదూన సదఖ ల్లాహు వఅదహు వనసర అబ్‌దహూ వ హజమల్ అహ్‌జాబ వహదహూ**

అహ్మదియ్య చౌరస్తాకు చేరుకోని హుజూర్ రజి సమూహంతో పాటు ప్రయాణం నుండి తిరిగి వచ్చిన దుఆ చదివారు. ఆ సమయంలోని దృశ్యం చాలా ఉద్వేగభరితముగా, ప్రభావవంతముగా ఉన్నది. స్వయముగా హుజూర్ రజి గారి కన్నుల వెంట కన్నీరు మరియు మాటలో ఉద్వేగం కనిపించ సాగాయి. ప్రజలు కూడ ఆనందంతో ఏడుస్తున్నారు. కొందరు గగ్గోలు పెట్టి ఏడ్చారు. ఆ ఉద్వేగభరితమైన సమయంలో హుజూర్ రజి కన్నీరుతో నిండి, సద్దుమణిగిన స్వరముతో ఇలా అన్నారు.

"రసూలేకరీం సల్లల్లాహు అలైహి వసల్లం గారి ఈ దుఆ ఎంత అద్భుతముగా ఉన్నదో చూడండి!. ఈ రోజు మనం ఆ దృశ్యాన్ని చూస్తున్నాము. ఇదే చోట, ఇదే స్థానం, ఇదే ఇంటిలో హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ప్రకటన చేసినప్పుడు వారు (అ) ఒంటరిగా, ఒక్కరిగానే ఉన్నారు. ఎవరు తోడుగా లేరు, ఎవరు సహాయకులు లేరు. ఆ సమయంలో నలువైపుల నుండి నవూజు బిల్లాహ్ ఇతడు మోసగాడు, అసత్యపరుడు అని అరుపులు వినిపించేవి. మేము వీరిని పురుగును నలిపినట్లు నలిపివేస్తాము అని వ్యతిరేకులు ప్రగల్భాలు పలికేవారు. కాని అల్లాహ్ తాలా తన వాగ్దానం ప్రకారంగా వారికి సహాయ సహకారములను అందించాడు. నేడు వారి నాయకత్వంలో మనం అందరం ఇక్కడ ఏకమైనాము. వారి కారణంగానే అల్లాహ్ తాలా మనకు అన్ని రంగాలలో విజయాన్ని ప్రసాదించాడు. అతని ద్వారనే, అతని వాగ్దానాల ప్రకారమే నిజానికి వారి కోసం వచ్చినటు వంటి గౌరవ మర్యాధలను అనుగ్రహించాడు. వారితో చేసిన వాగ్దానాల ప్రకారమే అల్లాహ్ తాలా మనలను తన అనుగ్రహాలకు వారసులను చేశాడు. కావున ఒకవేళ వాస్తవాన్ని, సత్యాన్ని దృష్టియందుంచుకున్నచో నిజానికి ఈ పొగడ్త లన్నియు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం కొరకు మరియు హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం కొరకు మరియు అల్లాహ్ తాలా కొరకే ప్రత్యేకించబడ్డాయి. "

**(తారీఖే అహ్మదియ్యత్, సంపుటి 4, పేజి 465-466)**

**6-త్రిఏక సిద్ధాంతపు స్థావరంలో ఏకేశ్వరుడైన అల్లాహ్ ఆరాధన కొరకు దైవ గృహం " మస్జిద్ ఫజల్ " కు శంఖుస్థాపన.**

మస్జిద్ ప్రారంభోత్సవం మరియు అరుదైన అద్భుతమైన ఘట్టం నుండి నిజమైన ప్రయోజనాలను పొందాలని సూచిస్తూ హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ రజి ఇలా తెలిపారు.

" ఈ కార్యక్రమము మరియు ఈ అరుదైన అద్భుత ప్రారంభోత్సవం ద్వారా అల్లాహ్ తాలా ఈ ప్రపంచంలో ఒక విప్లవాన్ని, కంపనమును సృష్టించాడు. ఒక అలజడిని ఏర్పాటు చేశాడు. ప్రపంచీకులందరి దృష్టిని ఇటువైపు మళ్ళించాడు. ఇంతకు ముందు ఇలాంటి గొప్ప కార్యక్రమము ఎన్నడు కూడ ఇంగ్లాండ్ చరిత్రలోనే కనిపించలేదు. ఈ క్రమంలోనే యూరప్‌కు చెందిన ప్రముఖ వార్త పత్రికలు కూడ "ఇంగ్లాండ్‌లో ఇలాంటి అద్భుతమైన దృశ్యాన్ని క్రైస్తవ మత కార్యక్రమాలలో గతంలో ఎన్నడు చూడలేదు" అని ప్రచురించారు. ఇవి ఇంగ్లాండ్‌కు చెందిన క్రైస్తవుల మాటలు. మొదటిది వారు ఇంగ్లాండ్‌కు చెందినవారు, ఆపై క్రైస్తవులు, అది కూడ పచ్చి క్రైస్తవ మతానికి చెందినవారు. దానికితోడు అసూయను కల్గియున్నవారు. జాతి విషయంలో కూడ ప్రపంచ క్రైస్తవులందరి కంటే గొప్పగా భావించుకునేవారు. ఈ జాతి భేదం వలన ఎన్నడు కూడ ఎలాంటి అద్భుతమైన విషయాన్ని ఇతర జాతులకు ఆపాదించుటకు ఏ మాత్రం ఇష్టపడనివారు. ఇలాంటి స్వభావాలు, లక్షణాలు ఉన్నప్పటికి ఇంగ్లాండ్‌కు చెందిన ప్రముఖ పత్రికలు " ఇలాంటి అద్భుతమైన సమావేశం, ఆసక్తికరమైన కార్యక్రమము ఇంతకు ముందు ఇంగ్లాండ్‌లో ఎక్కడ చూడలేదు అని అంగీకరిస్తూ ప్రచురించారు. ..... ఆ తరువాత కేవలం ఒక్క ఇంగ్లాండ్‌లోనే ఈ మస్జిద్ ప్రారంభోత్సవ చర్చ జరుగలేదు. నిజానికి ప్రపంచంలో ఉన్నటు వంటి అన్ని దేశాలలో, అన్ని భాషలలో ఈ ప్రారంభోత్సవ విషయం చర్చాంశముగా మారింది. కొన్ని పత్రికలలో వరుసగా మూడు రోజులు

ప్రారంభోత్సవ వార్తలు ప్రచురించబడ్డాయి. యూరప్‌కు చెందిన వార్త పత్రికలు ఎంతటి విలువలను కల్గియున్నవనగా, ఒక వార్తను ప్రచురించుటకు, ముందుకు తీసుకపోవడం కోసం వేలాది రూపాయలను ఖర్చు చేస్తూంటారు. అయినా కూడ ఒకసారి ప్రచురించబడిన తరువాత మరల వాటిని పట్టించుకోరు. ..... కాని మస్జిద్ ప్రారంభోత్సవం గూర్చి ఇంగ్లాండ్‌కు చెందిన ఒక్కొక్క పత్రిక ఉదా॥ టైమ్స్ వంటి పత్రికలు వరుసగా మూడు రోజుల వరకు కథనాలను ప్రచురిస్తూనే ఉన్నది. అంతేగాని ఈ వార్త పాతబడిందని ఏ మాత్రం ఆలోచించలేదు. ఎందుకనగా ఇంగ్లాండ్‌కుచెందిన ప్రతి ఇంటిలో మస్జిద్‌ను గూర్చి చర్చయే జరుగుతుందని, మాట్లాడుకుంటున్నారనే విషయాన్ని వారు గ్రహించారు. ”

**(సవానేహ్ ఫజలే ఉమర్, సంపుటి 3, పేజి 90-91)**

హజ్రత్ మౌలానా షేర్ అలీ సాహెబ్ గారు మస్జిద్ ఫజల్ యొక్క ప్రాధాన్యత మరియు శుభములను గూర్చి తెల్పుచూ ఇలా వ్రాసారు:

“అల్లాహ్ తాలా అనుగ్రహం వలన మస్జిద్ ఫజల్ లండన్ నిర్మాణం కూడ ఒక మంచి ప్రచార మాధ్యముగా నిరూపితమైనది. విదేశీయులు ఉదా॥ యూరప్, ఆసియా, అమెరికా, ద్వీపాలకు చెందిన ప్రజలు విహార యాత్రపై లండన్‌కు వచ్చినప్పుడు వారిలో చాలా మంది మస్జిద్‌ను చూడడానికి వస్తుంటారు. వారిలో చాల మంది విద్యావంతులు, మేధావులు కూడ ఉంటారు. విదేశాల నుండియే గాకుండా స్వయముగా ఇంగ్లాండ్‌కు చెందిన వివిధ నగరాల ప్రజలు కూడ లండన్‌కు వచ్చినప్పుడు వారిలో కూడ చాల మంది మస్జిద్‌ను చూడడానికి వస్తుంటారు. ఈ విధముగా చూసినచో మన మస్జిద్ లండన్‌లో పర్యాటక క్షేత్రాలలో ఒకటిగా నిలిచింది. అంతేగాకా పర్యాటకుల కోసం ఏర్పాటు చేసిన గైడ్ పుస్తకాలలో కూడ మన మస్జిద్‌ను గూర్చిన ప్రస్తావన ఉన్నది. మస్జిద్ ఇంతగా ప్రాచుర్యం పొందడానికి గల ఒక కారణమేమనగా, ప్రతి కొంత సమయం తరువాత ఇక్కడ ఎంతో విజయవంతమైన జల్సాలను నిర్వహిస్తుండడం. ఈ జల్సాలలో లండన్‌కు చెందిన ప్రముఖ వ్యక్తులు పాల్గొంటూనే ఉంటారు. వారి ప్రస్తావన లండన్‌కు చెందిన అనేక ప్రముఖ పత్రికలలో ప్రచురించబడుతుంది. ...... ఈ లండన్ మస్జిద్ ప్రజలను ఆకర్పించుటకు ఒక బలమైన మాధ్యమేగాకుండా ఆ మస్జిద్‌యే స్వయముగా ఒక నిలువెత్తు ప్రచార అస్థిత్వంగా నిలిచింది. మన ముబల్లిఘ్‌లు ఏ ఇస్లామీయ బోధనలను తమ మాటల ద్వారా ప్రజలకు ప్రచారం చేస్తుంటారో వాటిని ఈ మస్జిద్ ఒక చిత్రరూపక ఉదాహరణ. కావున ప్రచార కార్యక్రమాలలో లండన్ మస్జిద్ చాలా సహాయముగా నిలుస్తుంది. ఆ మస్జిద్‌యే ఒక భవిష్య ముబల్లిఘ్. ఆ మస్జిద్ ఎంతో శుభప్రదమైనది.” **(అల్ ఫజల్ 28 ఆగష్టు 1937, సవానే ఫజలే ఉమర్ సంపుటి 3, పేజి 92-95)**

ఈ దైవ ఏకత్వపు కేంద్రం ద్వారా ఇస్లాం ప్రచారం మరియు ఇస్లాం వ్యాప్తి మరియు ముసల్మానుల శిక్షణల కోసం ఎన్నడు మర్చిపోలేని ఎన్నో గొప్ప గొప్ప కార్యక్రమాను చేపట్టి ఇస్లాం అహ్మదియ్యత్ చరిత్రలో మరుపురాని జ్ఞాపకంగా మిగిలిపోయింది. ముస్లిం సమాజానికి చెందిన అనేక మంది మహోన్నతులు ఈ కేంద్రం యొక్క అసాధారణమైన సేవలను కొనియాడారు. హజ్రత్ ఖలీఫతుల్ మసీహురాబేహ్ రహ్మ గారు అక్కడ నివాసం ఉండడం, ఇస్లాంకు సేవలు చేయడం ద్వార అహ్మదియ్య జమాఅత్ అభివృద్ధికి నూతన మార్గాలను అన్వేషించబడ్డాయి. మరియు ఖిలాఫతే ఖామిస (5వ ఉత్తరాధికారత్వం) శుభప్రదమైన కాలంలో కూడ ఈ మస్జిద్ ద్వారనే ప్రపంచ అన్ని కోణముల వైపు దైవ ఏకత్వపు ప్రచారంలు ప్రతిధ్వనించాయి. నేటికి ప్రతి ధ్వనిస్తున్నాయి. ఈ అంశం ఒక ప్రత్యేకత మరియు వివరణాత్మకతతో కూడినది. ఇవన్నియు 1924లో ఈ మస్జిద్‌కు శంఖుస్థాపన చేస్తూ అల్లాహ్ యొక్క ఒక సన్నిహితుడు హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ రజి ఒక ప్రత్యేకమైన దుఆల ఆమోదిత సమయంలో చేసిన ప్రయత్నాల ఫలితముగానే చెప్పవచ్చును. హుజూర్ రజి ఇలా పేర్కొన్నారు:

“ అల్లాహ్ తాలాతో చేయు దుఆ ఏమిటనగా, అహ్మదియ్య జమాఅత్ సభ్యులు స్త్రీలు, పురుషులు ఎంతో స్వచ్ఛతతో చేసిన త్యాగాలన్నింటిని స్వీకరించుగాకా!, ఈ మస్జిద్‌ను జనావాసంగా మార్చును గాకా!. ఈ మస్జిద్‌ను ఎల్లప్పుడు పుణ్య, ధార్మిక, న్యాయబద్ధ, ప్రేమాభిమానాలతో కూడిన భావాలను విస్తరింపజేయు కేంద్రముగా తీర్చుదిద్దునుగాకా!. ఈ ప్రాంతాన్ని హజ్రత్ ముహమ్మద్ ఖాతమున్నబియ్యీన్ సల్లల్లాహు అలైహి వసల్లం మరియు వారి ఉప, దైవ ప్రవక్త అయినా హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాంల తేజస్సులను ఈ దేశంలో మరియు ఇతర దేశాలలో వెదజల్లునట్టి ఆధ్యాత్మిక సూర్యుడివలే మార్చునుగాకా!.”

**(దౌరయే యూరప్, పేజి 391-392)**

**7- ప్రముఖులతో భేటి మరియు వారికి ఇస్లాం ప్రచారం:**

**1) సిరియా గవర్నర్‌తో భేటి:** హజ్రత్ భాయి అబ్దుర్రహ్మాన్ ఖాదియాని రజి తమ డైరీలో ఈ విధముగా వ్రాసుకున్నారు:

“మస్జిద్ ఉమవియ్య నుండి హుజూర్ రజి తిరిగి తమ స్థావరానికి వచ్చారు. వాహన సహాయంతో మరల ........ సిరియా గవర్నర్‌ను కలవడానికి వెళ్ళారు..... అతని పేరు సుబా భేగ్, అతడు అరబ్ వారసత్వానికి చెందిన ముసల్మానుడు. చాలా తెలివైనవాడు. చురుకైనవాడు. హజ్రత్ అఖ్దస్ జమాఅత్‌ను గూర్చి అతనికి పరిచయం చేశారు. ఆపై మేము ఇక్కడికి ముభష్షిరీన్‌లను పంపించాలను కుంటున్నాము. కావున ఈ విషయంపై మీకు ఏమైన అభ్యంతరం ఉన్నదా? లేక చట్టపరమైన ఏదైన సమస్య ఉన్నదా? ఒకవేళ ఎలాంటి ఆటంకం లేనిచో మీరు మాకు సహకరిస్తారా? అది కూడ నైతిక పరమైన సహాయం. ... అని కూడ వారిని అడిగారు. అందుకు గవర్నర్ హజ్రత్ అఖ్దస్‌తో ఇలా అన్నాడు. మీరు నిస్సందేహముగా ఇస్లామీయ ముబల్లిఘ్‌లను, ముభష్షిరీన్‌లను ఇక్కడి పంపించండి. సాధ్యమైనంత మేరకే మేము వారికి సహాయం అందిస్తాము. ఒకవేళ ప్రజలు వారిపై దాడులు చేయడానికి ప్రయత్నించినచో మేము వారిని కాపాడుతాము. వారికి చేయుతను అందిస్తాము. ఆం ఒకవేళ ప్రజల తిరుగుబాటు, అల్లరులు, అలజడులు మేము అదుపు చేయలేనంతగా చెలరేగినచో, మేము చెప్పిన వినని పరిస్థితులు ఏర్పడినచో అప్పుడు మేము మీతో మీ ఏర్పాట్లు మీరు చేసుకోండి అని సమాచారం అందిస్తాము. ఎలాంటి సమస్యలేనిచో మేము మీకు అన్ని విధాలుగా సహాయ సహకారాలను అందిస్తుంటాము...... మొత్తానికి అల్లాహ్ తాలా అనుగ్రహం వలన ఆ సమర్ధవంతుడైన గవర్నర్‌తో భేటి విజయవంతంగా ముగిసింది. ప్రచారం కూడ చేయడం జరిగింది. భవిష్యత్తు కోసం మార్గాలు కూడ తెరుచుకున్నాయి. చిన్న గవర్నర్ గారే స్వయముగా హజ్రత్ సాహెబ్‌ను జమాఅత్ లిటరేచర్ కావాలని కోరాడు. కాని లిటరేచర్ తోడుగా లేనందున, ఈజిప్ట్ భాషలో ఇంకా ప్రచురణ కానందున కేవలం అరబి భాషలో ప్రచురించబడిన ఇస్లాం తత్వజ్ఞానంను అతనికి అందించడం జరిగింది. కాని అతడు తోహఫ షహజాద వీలిజ్‌ను గూర్చి విన్న తరువాత చాలా ఆసక్తిని కనబర్చినాడు. ఎందుకనగా అతడు షహజాద విలిజ్‌కు చెందిన ప్రచురణ గూర్చి హజ్రత్ అఖ్దస్ తెల్పుచుండగా విన్నాడు. అందువలన అతనికి ఆ పుస్తకం చదువాలనే ఉత్సాహం చాలా ఎక్కువగా పెరిపోయింది. కాని సయ్యదినా హజ్రత్ అఖ్దస్ గారు ఆ పుస్తకం ఆంగ్లభాషలో ఉన్నదని తెల్పినప్పుడు అతడు చాలా విచారించాడు. అయినా కూడ అతడు పర్వాలేదు, మీరు తప్పకుండా ఆ పుస్తకాన్ని పంపించండి, నేను నా కుమార్తెకు ఇస్తాను, ఆమేకు ఆంగ్లభాష వచ్చును అని అన్నాడు. అందువలన తోహఫ షహజాద విలిజ్‌ను కూడ పంపించడం జరిగింది. “ ఒక్క దెబ్బకు రెండు పిట్టలు ” అన్నట్లుగా ఉన్నది. అతని కుమార్తేకు కూడ అల్లాహ్ తాలా ఒక అవకాశాన్ని కల్పించాడు. .... ఈ చిన్న గవర్నర్ పేరు హాఖీ బే లేక హాఖీ భేగ్ అయి ఉండవచ్చును. అతడు ముభష్షిరీన్‌లను పంపించడం కోసం, ఇస్లాం యొక్క ప్రచారంను

కొనసాగించడం కోసం ఎంతో సంతోషంగా అనుమతిని ఇచ్చాడు. పైగా సహాయం అందిస్తానని మాట కూడ ఇచ్చాడు...... వారినే కాకుండా హుజూర్ రజి సిరియాలో ఉన్నటు వంటి ఫ్రెంచ్ ఉన్నతాధికారులను కూడ కలిసారు. అల్లాహ్ తాలా అనుగ్రహం వలన ఆ భేటి కూడ చాలా విజయవంతమైనది. .... మొత్తానికి సయ్యదినా హజ్రత్ ఖలీఫతుల్ మసీహ్ వల్ మహ్ది గారి రాక ఈ ప్రాంతంలో ఎంతో శుభప్రదమైనదిగా, విజయవంతమైనదిగా నిలిచింది. ఫలితముగా జమాఅత్ ప్రచారం కోసం ఎంతో సులువుగా మార్గాలు తెరుచుకున్నాయి. జమాఅత్ యొక్క పరిచయం విస్తరించింది. ప్రాధాన్యత, ప్రాముఖ్యత కూడ జమాఅత్‌కు దక్కినది. ఒకవేళ వేలాది మంది ముభల్లిఘ్‌లు వచ్చినా కూడ ఇలాంటి అవకాశాలు అనగా హుజూర్ రజి గారి రాకతో ఏర్పడిన అవకాశాలు ఏర్పడడం చాలా కష్టమయ్యేది. మొత్తానికి ఈ పర్యటన లక్ష్యం ఇంతకు మించి ఎన్నో రెట్లు అధికముగా ఉన్నప్పటికి, వీటిని కూడ ఆ గొప్ప లక్ష్యపు చిరు కొమ్మలుగా చెప్పుకోవడంలో అనుమానం ఎందుకు?. "

**(దౌరయే యూరప్, పేజ 74-76)**

దిమిష్కస్‌లో మరొక ప్రముఖ వ్యక్తిని హుజూర్ రజి కలిసారు. ఫలితముగా లభించిన అల్లాహ్ శుభములను గూర్చి తెలియజేస్తూ భాయి అబ్దుర్రహ్మాన్ ఖాదియాని గారు ఇలా తెలిపారు.

"దిమిష్కస్‌కు చెందిన ఒక సాహితవేత్త హుజూర్ రజితో " ఒక జమాఅత్‌కు చెందిన గౌరవప్రదనీయమైన ఇమాం మీరు కావున మేము మీమ్ములను గౌరవిస్తున్నాము. కాని ఈ ప్రాంత ప్రజలలో ఎవరైన మీ ఆలోచనలకు అనుగుణముగా ప్రభావితులైతారు అని మాత్రం మీరు ఆశించకండి. ఎందుకనగా మేము అరబ్ వారసత్వంనకు చెందిన వారము. పైగా అరబి మా మతృభాష. భారతదేశానికి చెందిన ఒక వ్యక్తి ఎంత గొప్ప విజ్ఞావంతుడైనను, మేధావి అయినను మా కంటే ఎక్కువ ఖుర్ఆన్ మరియు అహదీస్‌లను అర్థం చేసుకునే స్థోమతను కల్గియుండరు" అని అన్నాడు. అతని సంభాషణలు విన్న తరువాత హుజూర్ రజి అతని ఆలోచనలను ఖండించారు. వెంటనే ఒక చిరునవ్వు చిందిస్తూ " మేము మా ముభల్లిఘ్‌లను ప్రపంచ వ్యాప్తముగా పంపించబోతున్నాము. కాని ఇప్పుడు నేను భారతదేశానికి తిరిగి వెళ్ళిన తరువాత నేను చేయబోవునట్టి మొదటి పని ఏమిటనగా, మీ దేశానికే మొదట ముబల్లిఘ్‌ను పంపిస్తాను. దేవుడు పంపిన పతాక నాయకుడి ముందు మీ సామార్థ్యం ఎంత ఉంటుందో చూద్దాం. " అని అన్నారు. కావున హుజూర్ రజి అలాగే చేశారు. ఇంగ్లాండ్ నుండి తిరిగి వచ్చిన వెంటనే దిమిష్కస్‌లో ప్రచార కేంద్రమును ఏర్పాటు చేయడం కోసం సయ్యద్ వలి ఉల్లాహ్ షా సాహెబ్ మరియు మౌలాన జలాలొద్దీన్ సాహెబ్ శంష్‌ను పంపించారు. "

**(తారీఖే అహ్మదియ్యత్, సంపుటి 4, పేజ 443-444)**

హుజూర్ రజి ఇటలీకి చెందిన ప్రధాన మంత్రి మోసిలేని గారిని కూడ కలిసారు. వారికి అహ్మదియ్యా జమాఅత్ యొక్క ఉద్దేశము మరియు లక్ష్యాలను గూర్చి వివరించారు. మోసిలేని ఎంతో గౌరవముగా పూర్వకముగా వ్యవహరించారు.

పోప్‌ను కలిసే అంశంను గూర్చి హుజూర్ రజి ఇలా తెలిపారు:

"1924వ సం॥లో నేను యూరప్‌కు వెళ్ళాను. ఆ క్రమంలో రోమన్‌లో కూడ కొన్ని రోజు బస చేశాను. అక్కడ నేను పోప్‌కు ఈ విధముగా వ్రాసాను. మీరు క్రైస్తవజాతికి చెందిన ప్రధాన నాయకులు. నేను ఇస్లాంకు చెందిన ప్రధాన నాయకుడిని. నాకు మీతో భేటికి అవకాశాన్ని కల్పించండి. ఫలితముగా మనం ఇస్లాం మరియు క్రైస్తవ మతాలను గూర్చి పరస్పరం చర్చించుకో వచ్చును. అందుకు సమాధానంగా పోప్ సెక్రటరి నుండి ఒక లేఖ వచ్చినది. అందులో "పోప్ ఆరోగ్యం నిలకడగా లేదు, అందువలన వారు మిమ్ములను కలువలేరు. " అని ఉన్నది. ఆ రోజులలోనే ఇటలీకి చెందిన ఒక పత్రికా సంపాదకుడు సోషలిస్ట్‌కు చెందిన వ్యక్తి నన్ను కలవడానికి వచ్చాడు. ఆ పత్రికా ఎంత ప్రాచూర్యం పొందినదనగా ఒక రోజులోనే 12 ఎడిషన్‌లు ప్రచురించబడుతాయి. .... అతడు నాతో ఇలా అన్నాడు. " మీరు ఇక్కడికి మొదటిసారిగా వచ్చారు. ఇది చాలా సువర్ణ అవకాశం. మీరు పోప్‌ను కలవడానికి ప్రయత్నించండి. ఫలితముగా మాకు కూడ ముసల్మానుల నాయకుడి ఆలోచనలను గూర్చి తెలుసుకునే అవకాశం లభిస్తుంది. అదే సమయంలో సమాధానముగా క్రైస్తవ నాయకుల అభిప్రాయాలను కూడ వినే అవకాశం లభిస్తుంది. " అని అన్నాడు. అందుకు నేను " నేను స్వయముగా పోప్‌ను కలవడానికి ప్రయత్నించాను. కాని వారి సెక్రటరి నుండి మాత్రం పోప్ గారి ఆరోగ్యం సరిగా లేదు అని సమాధానం వచ్చింది " అని సమాధానం ఇచ్చాను. అప్పుడు వారు నా కోసం మరోక సారి లేఖ వ్రాయండి అని అన్నాడు. అందుకు నేను దాని అర్థం నీవు నన్ను అవమానించాలనుకుంటున్నావా? అని అడిగాను. ఎందుకనగా అతడు భేటికి అవకాశాన్నే కల్పించడు. అప్పుడు అతడు " లేదు. అలా జరిగినచో మా దృష్టిలో మీ గౌరవం రెట్టింపు పెరుగుతుంది. అంతేగాని తగ్గిపోదు " అని అన్నాడు. ......అతని విన్నపం మేరకు నేను మరల లేఖ వ్రాసాను. అందుకు సమాధానంగా పోప్ చీఫ్ సెక్రటరి నుండి " ప్రస్తుతం పోప్ గారి భవనం లో పునఃనిర్మాణ పనులు కొనసాగుతున్నాయి. అందువలన వారు మిమ్ములను కలువలేక పోతున్నారని తెల్పుటకు విచారిస్తున్నాము " అనే సమాధానం వచ్చింది. రెండు మూడు రోజుల తరువాత మరల ఆ పత్రికా సంపాదకుడే కలవడానికి వచ్చాడు. ఆపై పోప్ నుండి ఏమైనా సమాధానం వచ్చిందా? అని అడిగాడు. అందుకు నేను హాఁ వచ్చింది. అతడు పంపిన సమాధానంను నీవే చదువుకో అని ఇచ్చాను. ఆ లేఖను చదవగానే అతనికి కోపం వచ్చింది. కావున అతడు ఇతని పని నేను పత్రిక ద్వార చెబుతాను అని వెళ్ళిపోయాడు. ....... మరుసటి రోజు ప్రచురించబడిన వార్త పత్రికలో అతడు ఒక పెద్ద సంపాదకీయాన్ని వ్రాసాడు. అందులో " ప్రస్తుతం ఇక్కడికి ముసల్మానుల ముఖ్య నాయకుడు ఒకరు వచ్చారు. వారు పోప్‌కు " నేను మిమ్ములను కలువాలనుకుంటున్నాను. నాకు అవకాశాన్ని ఇవ్వండి. తద్వారా ఇస్లాం మరియు క్రైస్తవంలను గూర్చి పరస్పరం చర్చించుకుందాం " అని ఒక లేఖ వ్రాసారు. నా దృష్టిలో ఇది చాలా మంచి అవకాశం. ఒకవేళ భేటి జరిగినచో మన నాయకుడికి తమ క్రైస్తవ మతం గురించి ఎంత అవగాహన ఉన్నదో మనకు కూడ తెలిసిపోయేది. అదే విధముగా ముసల్మానుల నాయకుడికి తన మతం గురించి ఎంత అవగాహన ఉన్నదో తెలిసిపోయేది. కాని పోప్ చీఫ్ సెక్రటరి వారి లేఖకు సమాధానంగా " ప్రస్తుతం పోప్ గారి భవనం పునఃనిర్మాణంలో ఉన్నది. అందువలన భేటి కాలేక పోతున్నారు " అని లేఖను పంపారు. ఆ తరువాత వెటకారంగా ఇలా వ్రాసాడు. " ఇకపై పోప్ భవనం ప్రళయదినము వరకు పునః నిర్మాణంలోనే ఉంటుందని నేను గట్టిగా నమ్ముచున్నాను ".

**(జుమా ప్రసంగం 23 ఆగష్టు 1957, ప్రచురణ అల్ ఫజల్ 7 సెప్టెంబర్ 1957, సేకరణ: సవానేహ్ ఫజలే ఉమర్ సంపుటి 3, పేజ 71-72)**

### 8- ఇస్లాం అహ్మదియ్యత్ యొక్క విస్తారమైన ప్రచారం.

" నేను నీ ప్రచారంను ప్రపంచపు నలుమూలల వరకు చేరవేస్తాను " అనే హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి దైవవాణి యూరప్ పర్యటణతో పూర్తి గావించబడినట్లుగా అల్లాహ్ తాలా మీడియా మరియు పత్రికల ద్వారా ఆయా దృశ్యాలను చూపించాడు. ఈ క్రమంలోనే దిమిష్కస్ కు చెందిన వార్త పత్రికల ద్వారా ఇస్లాం అహ్మదియ్యత్‌ను గూర్చి ప్రచారం జరిగిన సంఘటనలు తారీఖే అహ్మదియ్యత్‌లో ఇలా పొందుపర్చబడ్డాయి.

" దిమిష్కస్‌లో మా అంచనాకు మించిన విజయం లభించినది. ... పత్రికల వారు సుదీర్ఘమైన ప్రశంసనీయమైన వ్యాసాలను ప్రచురించారు.

దిమిష్కస్‌కు చెందిన విద్యావంతులు ఎంతో ఆసక్తిని కనబర్చారు. మన జమాఅత్ ఉద్దేశాలను గూర్చి ప్రచురించన పత్రికలన్నియు వెను వెంటనే విక్రయించబడేవి. " **(తారీఖే అహ్మదియ్యత్ సంపుటి 4, పేజి 443)**

**ఇంగ్లాండ్‌కు చెందిన మీడయాలో చర్చ:**

హజ్రత్ ఖలీఫతుల్ మసీహుస్సాని అయ్యదహుల్లాహు తాలా బినస్రిహిల్ అజీజ్ గారు యూరప్ పర్యటన కోసం బయలుదేరిన రోజు నుండే ఇంగ్లాండ్ దేశ పత్రికలలో హుజూర్ రజి రాకను గూర్చి వార్తలు ప్రచురించడం ప్రారంభమైనది. కాని హుజూర్ రజి లండన్ చేరుకున్న తరువాతనే ఇంగ్లాండ్‌కు చెందిన చిన్నా పెద్దా పత్రికలన్నియు చాలా పెద్ద సంఖ్యలో హుజూర్ రజి ఫోటోతో పాటు వివరాలను కూడ ప్రచురించాయి. ఒక విమర్శాత్మక రోమన్ క్యాథలిక్‌కు చెందిన పత్రిక మాత్రం ఇంగ్లాండ్‌కు చెందిన ప్రెస్ మొత్తం ప్రలోభానికి గురైనది అని ప్రచురించింది. చాలా మంది ప్రజలు కూడ నిర్మొహమాటంగా " హుజూర్ రజి రాక సందర్భముగా హుజూర్ రజికు ఇచ్చిన ప్రాధాన్యత, ప్రాముఖ్యత లండన్‌కు చెందిన మరే గొప్ప గొప్ప లార్డ్‌కు కూడ ఆ స్థాయిలో ఇవ్వలేదని " పెదవి విరుచుకున్నారు. ప్రెస్ వారే కాకుండా సీనిమా వారు కూడ హుజూర్ రజిను మరియు హుజూర్ బృంధ సభ్యులను, చర్చలను సీనిమాలో చూపించారు. ఈ విధముగా అల్లాహ్ తాలా స్వయముగా ఇంగ్లాండ్‌కు చెందిన ఒక కోణ నుండి మరోక కోణ వరకు హుజూర్ రజిను గూర్చి ప్రచారం చేయు సామాగ్రిని ఏర్పర్చినాడు.

**(తారీఖే అహ్మదియ్యత్, సంపుటి 4, పేజి 446)**

హజ్రత్ భాయి అబ్దుర్రహ్మాన్ సాహెబ్ ఖాదియాని రజి గారు ఇలా వ్రాసారు:

"తిరిగి వస్తున్నప్పుడు మేము ఫ్రాన్స్‌లో ఓడను దిగుచుండగా, హుజూర్ రజి వెనకాలే మరొక ఓడ ఓడరేవుకు చేరుకున్నది. ఆ ఓడలో నుండి కూడ ఇద్దరు మహిళలు, నలుగురు పురుషులు కూడ దిగారు. వారు సాధారణముగా మాట్లాడుతూ ఇలా అన్నారు. " మేము మిమ్ములను స్విజర్లలాండ్‌లో చూశాము. " అందుకు మేము ఆశ్చర్యముతో ఎక్కడా?, మేము రైలులోనే నేరుగా అక్కడి వచ్చాము కదా!" అని అడిగాము. అందుకు వారు " అక్కడ ఒక సీనిమా వేశారు. అందులో బ్రిటన్‌కు చెందిన ఒక దృశ్యాన్ని చూపించారు. ఆ సన్నివేశంలో మిమ్ములను చూపించారు. " అని అన్నారు. సుబహానల్లాహ్. ఈ సీనిమా ప్రపంచపు ఏయే కోణాలలో ప్రదర్శింప బడుతుందో తెలియదు. కాని మొత్తానికి ఈ విధముగా సయ్యదినా హజ్రత్ అహ్మద్ అలైహిస్సలాం పేరు, వారి కుమారుడు మరియు వారి అనుచరుల ద్వారా ప్రాచుర్యం పొందేలా చేస్తూ " నేను నీ ప్రచారాన్ని ప్రపంచపు నలువైపులకు చేరవేస్తాను " అనే వాక్కు వాస్తవానికి దైవవాక్కుయే అని నిరూపించడం జరిగింది. **సదఖల్లాహు వ హువ అస్దఖు స్సాదిఖీన్.**

**(యూరప్ పర్యటన పేజి 423-424)**

అదే విధముగా మరొక రోజుకు చెందిన దినచర్యలో భాగంగా వారు ఇలా పేర్కొన్నారు.

" అల్ హందులిల్లాహ్!. ఈ రోజు వివిధ 10 ఆంగ్ల పత్రికలను ఒక ప్యాకెట్‌గా తయారు చేయడం జరిగింది. వాటిలో ఏదో ఒక విధముగా జమాఅత్ మరియు హజ్రత్ అఖ్దస్ గారి ప్రస్తావన ప్రచురించడం జరిగింది. వాటిని చదివినచో, వాటిని ప్రచురించినచో చాలా పెద్ద పుస్తకం అవుతుంది. ఈ దైవ సహాయ సహకారములు హజ్రత్ అఖ్దస్ గారి వ్యక్తిత్వంతో మరియు వారి రాకతోనే ముడిపడి ఉన్నాయి. లేనిచో ఈ ప్రకటనలు, ఈ ప్రచురణలు కొన్ని లక్షల రూపాయలను వెచ్చించిన సాధ్యమయ్యేవి కావు.

**(యూరప్ పర్యటన పేజి 204)**


అదే విధముగా మరొక సందర్భములో ఇలా లిఖించబడింది.

" పత్రికలు వారు కథనాలను వ్రాస్తున్నారు. చాలా ప్రశంసనీయమైన పదాలను వ్రాస్తున్నారు. ఈ స్వార్ధపూరిత క్రైస్తవ పత్రికలలో ఇస్లాంను ప్రశంసిస్తూ ఏదేని ఒక్క పదం వెలువడడం కూడ చాలా కష్టం. దీని అర్థం. వారు తమ మతపరమైన అలోచనలకు, అభిప్రాయాలకు భిన్నముగా ఇతర మతాలను గూర్చి పొగుడుతూ వ్రాయడం అనేది ఖచ్చితముగా సత్య నిదర్శనములను తప్పని పరిస్థితులలో, తలవంచుకోని వ్రాసారన్నమాట. లేనిచో ఎవరు తమ మతానికి వ్యతిరేకముగా ఇతర మతాల వారిని పొగుడు తూ, వర్ణిస్తూ వ్రాస్తారు. **వల్ ఫజ్లు మా షహిదత్ బిహిల్ అలదాఉ"**

ఈ విధముగా హుజూర్ రజి గారి ఈ శుభప్రదమైన, చారిత్రాత్మకమైన పర్యటన 12 జులై 1924వ తేదిన ప్రారంభమై, 24 నవంబర్ 1924వ తేదిన క్షేమముగా, సురక్షితముగా ముగింపుకు చేరుకున్నది. హుజూర్ రజి యూరప్‌కు చెందిన ఈ సుదీర్ఘమైన, విశాలమైన పర్యటనను ఎంతో విజయవంతముగా, సఫలీకృతముగా పూర్తి చేస్తూ పతాకమును ఎగరవేస్తూ ఖాదియాన్ వంటి పవిత్రమైన నేలపైకి తిరిగి చేరుకున్నారు.

ఈశుభప్రదమైన పర్యటన పూర్తి గావించబడి నేటికి 100 సంవత్సరాలు పూర్తి కావడం, యూరప్‌లో లక్షలాది మంది అహ్మదియ్య సభ్యులు కొనసాగడం, వందలాది చురుకుదనం గల, పటిష్టమైన జమాఅత్‌లు ఏర్పాటు కావడం, మస్జిద్‌లు మరియు మిషన్ హౌజ్‌లు, జామిఆలు నిర్మించ బడడం, వేలాది సంఖ్యలో ముబల్లిఘ్‌ల ద్వారా రాత్రింభవళ్ళు ఇస్లాం, అహ్మదియ్యత్ ప్రచారం కొనసాగడం, కోట్లాది సంఖ్యలో ప్రచార లిటరేచర్స్, ఎంటిఏ స్థాపన మరియు దాని ద్వారా 24 గంటలు ఏకేశ్వరుడైన అల్లాహ్ వైపు ఆహ్వానించు నినాదాలు ఎలుగెత్తి చాటడం, వీటి అన్నింటిని మించి త్రిఏక సిద్ధాంతం కల్గిన ప్రాంతంలో అహ్మదియ్య జమాఅత్ కేంద్రంను స్థాపించడం, మరల ఆ ప్రధాన కేంద్రాలయం నుండే హజ్రత్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తాలా బినస్రిహిల్ అజీజ్ గారు అంతర్జాతీయ్య అహ్మదియ్య జమాఅత్‌కు విప్లవాత్మక నాయకత్వం వహించడం, యూరప్‌కు చెందిన గొప్ప గొప్ప పార్లమెంట్ భవనాలలో అహ్మదియ్య ఖిలాఫత్ ద్వారా శాంతి, సామరస్యతల నినాదాలను చేయించడం, యూరప్‌కు చెందిన పాలకుల ముందు ఇస్లాం యొక్క అందమైన బోధనలను ప్రవేశపెట్టడం, వారిని న్యాయం, ధర్మం వైపు ఆహ్వానించడం వంటివి అన్నియు అట్టి యూరప్ పర్యటన శుభములుగానే, ఫలములుగానే కనిపిస్తున్నాయి, అనిపిస్తున్నాయి. ఇది ఇస్లాం మరియు అహ్మదియ్యత్‌కు చెందిన వాక్యపరమైన సత్య నిదర్శనకు ఆధారం.

**సమాప్తం**




**నూరుల్ ఇస్లాం శాఖ:**

**అహ్మదియ్య ముస్లిం జమాఅత్‌ను గూర్చి సరైన వివరాలు తెలుసుకోవడం కోసం మీరు ఈ క్రింది టోల్ ఫ్రీ నెంబర్‌ను సంప్రదించగలరు.**

**టోల్ ఫ్రీ నెంబర్: 1800 103 2131**

**సంప్రదించు సమయం: ప్రతిరోజు ఉదయం 08:30 నుండి రాత్రి 10:00 వరకు. (ప్రతి శుక్రవారం సెలువు).**

# హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ ఖలీఫతుల్ మసీహుస్సాని రజి గారి యూరప్ పర్యటన 1924 నుండి తిరుగు ప్రయాణం.

(ముహమ్మద్ షరీఫ్ కౌసర్, ముబల్లిఘ్ సిల్‌సిలా నషర్ వ ఇషాఅత్ ఖాదియాన్)

**ఖాదియాన్‌లో హుజూర్ రజి గారికి ఘనస్వాగతం మరియు ఉత్సాహ వేడుకలు:**

అల్లాహ్ తాలా జమాఅత్ సభ్యుల హృదయాలలో తమ ఖులఫాల కొరకు అసాధారణమైన ప్రేమాభిమానాలను, స్వచ్ఛతలను నింపుతాడు. ఫలితముగా జమాఅత్ సభ్యులు కూడ తమ ఖలీఫాను అమితముగా ప్రేమిస్తుంటారు. వారి ఆదేశాలపై తూచ తప్పకుండా పాటించుటకు అన్ని విధాలుగా ప్రయత్నిస్తుంటారు. ఆపై వర్తమాన ఖలీఫా కోసం అనుక్షణం దుఆలు చేస్తుంటారు. ఖలీఫా ఎక్కడికి వెళ్ళిన కూడ అక్కడి ప్రజలు ఖలీఫా పట్ల ఒక ప్రత్యేకమైన ఆధ్యాత్మిక అనుబంధం వెల్లువిరుస్తుంది. ఒకవేళ ఏదేని ధార్మిక అవసరం దృష్ట్యా వర్తమాన ఖలీఫాకు తమ నివాసం నుండి కొన్ని రోజులు ఇతర ప్రాంతాలకు వెళ్ళవలసి వచ్చినచో ఖలీఫా గారి అట్టి కొన్ని రోజల ఎడబాటు కేంద్రములో ఉన్నటు వంటి జమాఅత్ సభ్యులపై చాలా కఠినముగా గడిచిపోతుంది. అందువలన వారు ఎంతో ఉత్సాహంతో తమ ప్రియతమ ఖలీఫా రాక కోసం ఎదురు చూస్తూ ఉంటారు.

ఇలాంటి పరిస్థితులే 1924వ సం॥లో ఖాదియాన్‌లో చోటు చేసుకున్నాయి. హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ రజి యూరప్ పర్యటనకు వెళ్ళిన రోజులలో జమాఅత్ సభ్యులు ఎంతో ఆత్రుతతో హుజూర్ రజి రాక కోసం నిరీక్షించసాగారు. అనుక్షణం హుజూర్ రజి కోసం దుఆలు చేస్తుండే వారు. చివరికి ఆ శుభప్రదమైన రోజు రానేవచ్చింది. హుజూర్‌రజి ఖాదియాన్‌కు తిరుగు ప్రయాణం ప్రారంభించారు.

**లండన్ నుండి తిరుగు ప్రయాణం - ముంబైకు చేరుకోవడం.**

హజ్రత్ ఖలీఫతుల్ మసీహుస్సాని రజియల్లాహు అన్హు గారు 24 అక్టోబర్ 1924వ తేదిన మస్జిద్ ఫజల్ లండన్‌లో మొదటి జుమా నమాజ్ చదివించారు. లండన్ నుండి బయలు దేరుటకు ముందు హుజూర్ రజి ఇలా ప్రసంగించారు. " నా దృష్టిలో ఇంగ్లాండ్‌ను జయించుటకు శంఖుస్థాపన చేయడం జరిగింది. ఆకాశంపై ఈ విజయానికి తగిన పునాదిని వేయడం జరిగింది. సమయం వచ్చినప్పుడు ఈ భూమండలంపై కూడ అట్టి ప్రకటన చేయబడుతుంది. ఇలాంటి నిరాధారమైన వాగ్దానాలు ఎవరైన చేయగలరు అని శత్రువులు నవ్వుకుంటారు. కాని వారిని నవ్వుకోనివ్వండి. ఎందుకనగా వారు అంధులు. వారు వాస్తవాన్ని చూడలేరు. "

**25 అక్టోబర్ 1924వ తేదిన హుజూర్‌రజి లండన్ నుండి బయలు దేరినారు.**

వాల్టర్ స్టేషన్ (హుజూర్ రజి మరియు బృంధ సభ్యులు వాహనంపై బయలు దేరిన ప్రాంతం) వద్ద చాలా మంది యురోపియన్ పురుషులు, స్త్రీలే కాకుండా భారతదేశానికి చెందిన మరియు ఆఫ్రికాకు చెందిన ప్రజలు కూడ హుజూర్ రజికు వీడ్కోలు పలుకుటకు నిలబడి ఉన్నారు. ఎంతో అభిమానపూరిత కరచాలనం తరువాత ప్రతి ఒక్కరు ఖుదా హాఫిజ్ అని పలికారు. ఫోటోగ్రాఫర్‌లు ఫోటోలు తీశారు. లండన్ నుండి రైలు సౌత్ పటన్‌కు చేరుకున్నది. అక్కడి నుండి హుజూర్ రజి మరియు బృంధ సభ్యులు రాత్రి 12 గంటలకు సముద్రపు ఓడ ద్వారా ఇంగ్లాండ్ నదిని దాటారు. మరల 26 అక్టోబర్‌కు 8గంటల 30 నిమిషాల రైలు ద్వారా ప్రయాణిస్తూ ఫారిస్‌కు చేరుకున్నారు. హుజూర్ రజి ఫారిస్‌లో కొన్ని రోజులే బస చేశారు. అయినా కూడ చాలా ఆ రోజులను విజయవంతముగా గడిపారు. ప్రతి రోజు పత్రికా ప్రతినిధులు హుజూర్ రజిను కలిసేవారు. ఫారిస్‌కు చెందిన ప్రభుత్వ నూతన నిర్మాణ మస్జిద్‌లో హుజూర్ రజి మొదటి నమాజ్‌ను చదివించారు. ప్రెస్ ప్రతినిధులు, సినిమా కంపెనీ వారు ఫోటోలు తీసుకున్నారు. వాటిని ప్రతి రోజు పత్రికలలో ప్రచురించేవారు.

హుజూర్ రజి 31 అక్టోబర్‌కు ఫారిస్ నుండి బయలుదేరినారు. నవంబర్ 2వ తేది రాత్రికి వెనిస్ (ఇటలీ) నుండి ఓడ ద్వారా ప్రయాణం చేస్తూ సుమారుగా 16 రోజుల సముద్ర ప్రయాణం తరువాత 18 నవంబర్ 1924వ తేదిన ముంబై సముద్ర తీరానికి చేరుకున్నారు. భారతదేశపు నలుమూల నుండి అహ్మదియ్య జమాఅత్ సభ్యులు సుమారు 200ల మంది ముంబై ఓడరేవుకు చేరుకున్నారు. ఎంతో ఉత్సాహంతో హుజూర్ రజికు ఘన స్వాగతం పలికారు. ప్రెస్ ప్రతినిధులు ఫోటోలు తీసుకున్నారు. హజ్రత్ ముఫ్తి ముహమ్మద్ సాధిఖ్ సాహెబ్ రజి గారు భారతదేశపు జమాఅత్ సభ్యులందరి తరుపున హుజూర్ రజికు ధన్యవాదాలు తెలిపారు. అక్కడి నుండి హుజూర్ రజి లియాఖత్ భవనానికి చేరుకున్నారు. ఆ భవనంలో గౌ॥ సయ్యద్ ముహమ్మద్ రిజ్వీ సాహెబ్ గారు ఉన్నారు. ముంబైకు చెందిన ప్రతికా ప్రతినిధులందరు హుజూర్ రజిను యూరప్ పర్యటనను గూర్చిన వివరాలు అడిగి తెలుసుకొనుటకు హుజూర్ రజిను కలిసారు. ఇంటర్వ్యూలు తీసుకున్నారు.

**క్షేమముగా ముంబైకి చేరుకున్న తరువాత హుజూర్ రజి జమాఅత్ సభ్యులకు టెలిగ్రాం ద్వారా సందేశాన్ని అందించారు.**

" నేను నా తరుపున మరియు బృంధ సభ్యుల తరుపున జమాఅత్ సభ్యులందరికి మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు తెల్పుచున్నాను. మీరందరు మన జమాఅత్ లక్ష్యం విజయవంతం కావడం కోసం దుఆలు చేశారు. ఈ పర్యటన ద్వారా మనకు లభించిన అధ్భుతమైన విజయం కేవలం అల్లాహ్ తాలా దయానుగ్రహాల వలనే లభించిందని నేను బలంగా నమ్ముతున్నాను. మా ప్రతి అడుగులో అతడే మాకు అన్ని విధాలుగా సహాయాన్ని అందించాడు. నలువైపుల ఎక్కడ కూడ దారి కనిపించని సమయంలో అతడు మన కోసం కోసం ద్వారాలను తెరిచాడు. కావున నేను జమాఅత్ సభ్యులందరిని కోరునదేమనగా, మన ప్రియతమ అల్లాహ్ యొక్క ఈ ప్రత్యేకమైన అనుగ్రహాన్ని ఎల్లప్పుడు గుర్తుంచుకోండి. ఇలాంటి ప్రతిఫలములు వెలువడడం కోసం చేయవలసిన పెద్ద పెద్ద త్యాగాల కోసం సిద్ధం కండి!. గత నాలుగు నెలలుగా ప్రయత్నించడం వలన ఈ ప్రతిఫలములు బహిర్గతము అవుచున్నాయి........ అల్లాహ్ తాలా మనందరిపై తన శుభములను కురిపించుగాకా!. "

**హజ్రత్ ఖలీఫతుల్ మసీహుస్సాని రజి ఆగ్రాకు చేరుకోవడం:-**

హుజూర్ రజి 20 నవంబర్ 1924కు ముంబై నుండి బీబీ ఆండ్ సీ అయి రైలు ద్వారా ప్రయాణిస్తూ మరుసటి రోజు అనగా 21 నవంబర్ 1924కు ఆగ్రాకు చేరుకున్నారు. ఆగ్రా చేరుకోవడంతో హుజూర్ రజి ప్రముఖ ప్రాంతమైన అక్రమ్‌ను సందర్శించారు. ఈ ప్రాంతం మాయి జమియాకు చెందిన గ్రామం. మరియు అహ్మదియ్య జమాఅత్ యొక్క ప్రధాన ప్రచార కేంద్రం గల ప్రాంతం. ఆగ్రా స్టేషన్ లో హుజూర్ రజికు ఎంతో సాధరముగా ఘనస్వాగతం పలికారు. మిర్జా ఉమర్ అలీ భేగ్ సాహెబ్ గారు హుజూర్ రజి గారి మెడలో పూలమాల వేశారు.

సూఫీ ముహమ్మద్ ఇబ్రాహీం సాహెబ్ బిఎస్‌సి ఆగ్రాకు చెందిన ప్రచారకుల నాయకుడి వైపు నుండి 6 డిసంబర్ 1924 నాటి అల్ ఫజల్ పత్రికలోని 7వ పేజిలో ఈ క్రింది వార్తను ప్రచురింపజేశారు.

21 నవంబర్ సాయంత్రం (రాత్రి) 8 గంటలకు హజ్రత్ ఖలీఫతుల్ మసీహుస్సాని రజి గారు తమ బృంధ సభ్యులతో ఆగ్రా ఫోర్ట్ వద్ద వాహనం నుండి క్రింది దిగారు. అక్కడ అహ్మదియ్య జమాఅత్‌కు చెందిన సుమారు 100 మంది తాత్కాలిక పదవిదారులు ఏకమైనారు. వారందరు యూపిలోని అనేక ప్రాంతాల నుండి వచ్చినవారు. వారితో పాటు కొంత మంది సంపన్నులు , మరియు 40 మంది అహ్మదీయేతర పంజాబీ వ్యాపారులు ఉన్నారు. అందరు హుజూర్ రజికు ఘనంగా స్వాగతం పలికారు. హుజూర్ రజి మెడలోపూల మాలలు వేశారు. హుజూర్ రజి అందరితో కరచాలనం చేశారు. ఆ తరువాత తమ బృంధ సభ్యులతో కలిసి ప్రచార కేంద్రంనకు చేరుకున్నారు. అక్కడికి చేరుకోవడంతోనే హుజూర్ రజి నమాజ్ చదివించారు. ఆ తరువాత పూరి ప్రాంతంనకు చెందిన కొంతమంది అతిథుల నుండి బైఅత్ తీసుకున్నారు. భోజనం చేశారు. ప్రచారకులు మరియు అహ్మదియ్య జమాఅత్ సభ్యుల వైపు నుండి మౌల్వీ గులాం అహ్మద్ సాహెబ్ మౌల్వీ ఫాజిల్ గారు ఉపన్యసించారు. ఆ తరువాత హుజూర్ రజి తమకు లభించిన విజయం కేవలం అల్లాహ్ తాలా అనుగ్రహ ఫలితమే అని నిరూపిస్తూ జమాఅత్ సభ్యులను ఇకపై కూడ ప్రగతి పథంలో చేయవలసిన త్యాగాల కోసం సిద్ధముగా ఉండమని సూచించారు. అదే విధముగా ఎక్కువ త్యాగాలు చేయుటకు తయారుకావాలని ఆదేశించారు. మరుసటి రోజు ఉదయం హుజూర్ రజి బృంధ సభ్యులతో కలిసి ప్రాంతీయులు ఫోటో దిగారు. మోటర్ సైకిల్‌పై తాజ్ మహల్‌ను సందర్శిస్తూ సందన్ ప్రాంతానికి చేరుకున్నారు.

22 నవంబర్‌కు హుజూర్ రజి మల్కాన ప్రాంతంలోని అతి పెద్ద ప్రచార కేంద్రమైన సంధన్ ప్రాంతాన్ని పర్యటించుటకు వెళ్ళారు. అక్కడ అన్ని రకాల ఏర్పాట్లు మల్కాన వారు చేశారు. ప్రచార కేంద్రానికి చాలా గొప్ప ద్వారములను ఏర్పాటు చేశారు. వాటిలో ఒకదానిపై గులాం అహ్మద్‌కు జై అనే వాక్యం లిఖించబడి ఉన్నది. హుజూర్ రజి సన్నిధిలో కొన్ని ప్రశ్నలు అడిగారు. అందుకు హుజూర్ రజి వారికి సమాధానాలను ఇచ్చారు. ఆ తరువాత అక్కడి ప్రజలందరు బైఅత్ చేశారు.

ప్రియమైన పాఠకులారా! హజ్రత్ ఖలీఫతుల్ మసీహుస్సాని రజి సుదీర్ఘమైన యూరప్ పర్యటన చేసిన తరువాత ముంబై నుండి నేరుగా ఖాదియాన్‌కు చేరుకోకుండా ముంబై నుండి ఆగ్రాకు ఎందుకు వెళ్ళారు? అని మీకు ఆశ్చర్యం కల్గియుండవచ్చును. పాఠకులకు తెలియజేయుటకు ఇక్కడ వ్రాయునదేమనగా, ఆ రోజులలో అహ్మదియ్య జమాఅత్ ఉత్తర ప్రదేశ్‌లోని ఆగ్రా ప్రాంతంలో మరియు దాని చుట్టు ప్రక్కలగల గ్రామీణ ప్రాంతాలలో శుద్ధి కార్యక్రమముకు వ్యతిరేకముగా ఇస్లామీయ ప్రచార కార్యక్రమము కొనసాగిస్తున్నది. ఈ కార్యక్రమమును హజ్రత్ ఖలీఫతుల్ మసీహుస్సాని రజి గారు 1923లోనే ప్రారంభించారు.

ఆ కాలంలో హైందవుల ఒక వర్గం మల్కాన తెగకు చెందిన ముసల్మానులను ఇస్లాంను వీడింప జేస్తూ వారిని హైందవ మతంలోకి మార్చున్నట్టి కార్యక్రమాన్ని చేపట్టారు. అయితే హజ్రత్ ఖలీఫతుల్ మసీహుస్సాని రజి గారు ముసల్మానుల నుండి హిందు మతంలోకి మార్చునట్టి వారి ప్రయత్నాలకు వ్యతిరేకముగా అహ్మదియ్య ముబల్లిఘ్‌లను మరియు స్వచ్ఛంధ ప్రచార కర్తలను మల్కాన తెగవారి ధార్మిక శిక్షణ కోసం పంపించారు.

హజ్రత్ ఖలీఫతుల్‌మసీహుస్సాని రజి గారు ఆగ్రాలో పర్యటించడంలోని ఆంతర్యమేమనగా, హుజూర్ రజి స్వయముగా ఆయా ప్రాంతాలకు చేరుకోని పరిస్థితులను అధ్యాయణం చేయాలనుకున్నారు. అంతేగాకా అక్కడ కొనసాగిస్తున్న ప్రచార మరియు శిక్షణ కార్యక్రమాలను ఇంకా వేగవంతం చేయుటకు తగిన చర్యలు తీసుకోవాలనుకున్నారు.

**ఆగ్రా నుండి డిల్లికి ప్రయాణం:-**

దివి 22 నవంబర్ 1924వ తేది రాత్రి హజ్రత్ ఖలీఫతుల్ మసీహుస్సాని రజి గారు సంధన్ నుండి డిల్లికి బయలుదేరినారు. ఆ రాత్రియే డిల్లికి చేరుకున్నారు. డిల్లి స్టేషన్‌లో చాలా పెద్ద జనసమూహం ఉన్నది. నడవడానికి కూడ కష్టముగా ఉన్నది. డిల్లి మరియు షిమ్లాకు చెందిన జమాఅత్ సభ్యులు హుజూర్ రజికు అభినందనలు తెల్పినారు. అందుకు హుజూర్ రజి వారందరికి కృతజ్ఞతలు తెలిపారు.

**డిల్లి నుండి ఖాదియాన్‌కు ప్రయాణం:-**

23 నవంబర్ 1924వ తేదిన ఉదయం వేళ హుజూర్ రజి డిల్లి నుండి బయలుదేరి అంబాల చేరుకున్నారు. ఆ తరువాత అంబాల నుండి బటాలకు చేరుకున్నారు.

ఈ మధ్యలో ఉన్నటు వంటి అన్ని స్టేషన్‌లలోని ఏ స్టేషన్‌లో రైలు ఆగినా కూడ, ఆయా చుట్టు ప్రక్కల ప్రాంతాల ప్రజలు హుజూర్ రజి వద్దకు చేరుకోని కరచాలనం చేసే భాగ్యాన్ని పొందేవారు. అంబాలా స్టేషన్‌లో, అంబాలా జమాఅత్ తరుపున మధ్యాహ్న భోజనం ఏర్పాటు చేయడమైనది. అదే విధముగా రాజ్‌పూర్ స్టేషన్‌లో పటియాల, సర్‌హింద్, నాభా మరియు బసీ వంటి జమాఅత్‌లకు చెందిన సభ్యులు ఉన్నారు. చావా మరియు దూరాహా స్టేషన్‌లలో గౌస్ ఘడ్ జమాఅత్ సభ్యులు ఉన్నారు. చావాలో రైలు బండి స్టేషన్‌లో ఆగకుండా ముందుకు సాగింది. అయినప్పటికి స్టేషన్‌లో జమాఅత్ సభ్యులు నిలబడి ఉన్నారు. అందువలన ముందుకు వెళ్ళిన తరువాత రైలు బండిని నిలిపి వేయడం జరిగింది. హుజూర్ రజి కొంత దూరం కాలినడకన నడుచుకుంటూ వెళ్ళి తమ జమాఅత్ సభ్యులను కలిసి, వారికి కరచాలనం చేయు భాగ్యమును కల్పించారు.

లుధియాన స్టేషన్‌లో ఆసక్తిని కల్గించు దృశ్యం గలదు. లుధియానా జిల్లా, ఫిరోజ్‌పూర్, మాలేరుకోట్లాల నుండి జమాఅత్ సభ్యులు అధిక సంఖ్యలో చేరుకున్నారు. ఒక ప్రత్యేకమైన వరుస క్రమంలో నిలబడ్డారు. లుధియాన జమాఅత్ కు చెందిన సెక్రటరి షేక్ ముహమ్మద్ షీఫీఉ సాహెబ్ హుజూర్ రజికు శుభాకాంక్షలు తెలిపారు. అందుకు హుజూర్ రజి గారు అందరికి కృతజ్ఞలు తెలిపారు. లుధియాన తరువాత రైలు జలంధర్ క్యాంట్ వద్ద ఆగింది. ఇక్కడ జలందర్ జిల్లా, హొషియార్ పూర్, కపూర్తలా జమాఅత్‌లకు చెందిన సభ్యులు అసంఖ్యాముగా ఏకమైనారు. హాజీపూర భూస్వామి హజ్రత్ మున్షి హబీబుర్రహ్మాన్ గారు హుజూర్ రజికు శుభాకాంక్షలు తెలిపారు. ఆ తరువాత రైలు జలందర్ మరియు బ్యాస్ స్టేషన్‌లలో కొంత సమయం వరకు ఆగి మరల అమృతసర్ వరకు చేరుకున్నది. అక్కడ ఫ్లాట్‌ఫారంపై జమాఅత్ సభ్యులు జనసముద్రంలా ఉన్నారు. అహ్మదియ్య జమాఅత్‌కు శుభాకాంక్షలు తెల్పుచూ, ఘనస్వాగతం పలుకుతూ పతాకమును ఎగరవేశారు. ఖురైష్ ముహమ్మద్ హుస్సైన్ గారు (తాత్కాలిక అహ్మదియ్య జమాఅత్ లాహోర్ అమీర్ గారు )హుజూర్ రజికు శుభాకాంక్షలు తెలిపారు. అందుకు హుజూర్ రజి కృతజ్ఞతలు తెలిపారు. అమృతసర్ జమాఅత్ భోజన ఏర్పాట్లు చేసింది. రైలు 11 గంటలకు బటాలాకు చేరుకున్నది.

అహ్మదియ్య జమాఅత్ ఖాదియాన్ తరుపున బటాలాలో హుజూర్ రజికు ఘనస్వాగతం పలకడం కోసం మరియు హుజూర్ రజి విశ్రాంతి తీసుకోవడం కోసం అక్కడ ఏర్పాట్లు చేసి ఎదురు చూడసాగారు. హుజూర్ రజి రాత్రికి బటాలలోనే నిద్రించారు. 24 నవంబర్ 1924వ తేదిన సోమవారం శుభప్రదమైన సోమవారం రోజున బటాల నుండి వాహనంలో ఖాదియాన్‌కు బయలుదేరినారు.

**హుజూర్ రజి ఖాదియాన్ చేరుకోవడం మరియు హుజూర్ రజి కోసం ఎంతో ఘనంగా, ఉత్సాహంగా మరియు స్వచ్ఛతతో స్వాగతం పలకడం.**

హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ రజి గారు యూరప్ పర్యటన నుండి తిరిగి వచ్చిన సందర్భమును పురస్కరించుకోని ఖాదియాన్‌కు చెందిన స్వాగత కమిటీ ఎంతో గొప్పగా, వేడుకగా హుజూర్ స్వాగతించుటకు బటాల దారిలో ఇత్తసాల్ అనే బావి ఉన్నటు వంటి ప్రాంతంలో నిలబడ్డారు. ఈ ప్రాంతాన్ని నేడు  డల్లా మోడ్ (డల్లా మలుపు )అని పిలుస్తుంటారు. ఈ ప్రాంతంలో టెంట్ వేశారు. రంగు రంగుల జండాలను వరుస క్రమంలో పేర్చుతు ఎంతో అందముగా తీర్చి దిద్దారు. కూర్చొవడానికి బల్లా పీటలను ఏర్పాటు చేశారు. రోడ్డుపై అందమైన తోరణంను ద్వారంగా అమర్చినారు. ఆ తోరణంపై **అహ్లన్ వ సహలన్ వ మర్‌హబా** (స్వాగతం, సుస్వాగతం, అభినందనలు) అనియే గాకుండా ఇతర వాక్యములు కూడ వ్రాసి ఉన్నాయి. హుజూర్ రజి ఆ ప్రాంతానికి చేరుకోవడానికి ముందే చాలా పెద్ద సంఖ్యలో ప్రజలు ఏకమయ్యారు. ఖాదియాన్ మరియు ఖాదియాన్‌కు చుట్టు ప్రక్కల ఉన్నటు వంటి ప్రాంతాలకు చెందిన అహ్మదీయులతో పాటు, ముస్లిమేతరులైన ఆర్యులు, సిక్కులు కూడ ఏకమయ్యారు. నిర్వాహకులు ఎంతో క్రమబద్ధముగా ప్రజలందరిని వరుసగా రోడ్డు నుండి  టెంట్ వేసిన ప్రాంతం వరకు నిలబెట్టారు. అందరి కంటే ముందు హజ్రత్ మౌల్వీ షేర్ అలీ సాహెబ్ మరియు హజ్రత్ మీర్ ముహమ్మద్ ఇస్‌హాఖ్ సాహెబ్ మరియు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం కుటుంబ సభ్యులు నిలబడి ఉన్నారు.

ఆ సమయంలో అందరి కన్నులు ఎదురు చూపులతో దారివైపే చూస్తున్నాయి. దూరం నుండే హజ్రత్ ఖలీఫతుల్‌మసీహుస్సానిరజి వాహనం కనిపించింది. అందరిముఖాలలో ఆనందం వెల్లువెరిసింది. సంతోషంతో నిగనిగలాడసాగాయి. ప్రతి ఒక్కరు ఎగిరిపోయి అందరి కంటే ముందుగా తమ ప్రియతమ ఖలీఫాను చేరుకోవాలని, చూడాలని ఉత్సాహపడుతున్నారు. కాని నిర్వాహకుల సూచనల మేరకు కట్టుబడిఉన్నారు. హుజూర్ రజి కూడ తమ యువకుల ఉత్సాహంను తెలుసుకునేవారు. అందువలనే హుజూర్ కూడ నిర్వాహకుల సూచనలను పాటిస్తూ ప్రతి ఒక్కరు తమ తమ స్థానాలలోనే నిలబడాలని ఆదేశించారు. తాము నిలబడిన చోటు నుండి కదిలేవారికి కరచాలనం చేయు అవకాశం కల్పించబడదు.

ఈ ఆదేశాలు చేరుకున్న తరువాత హుజూర్ రజి వాహనం నెమ్మది నెమ్మదిగ ముందుకు సాగింది.  వాహనంపై పచ్చని పతాకమును ఎగరవేశారు. ఆ పతాకమును చౌద్రి అలీ ముహమ్మద్ సాహెబ్ పట్టుకున్నారు. హుజూర్ రజి స్వాగత తోరణం వరకు చేరుకోగానే ముందుగా హజ్రత్ మౌల్వీ షేర్ అలీ సాహెబ్ రజి ఆ తరువాత హజ్రత్ మీర్ ముహమ్మద్ ఇస్‌హాఖ్ సాహెబ్ రజి గారు హుజూర్‌తో కరచాలనం, ఆలింగనం చేశారు. ఆ తరువాత హుజూర్ రజి చాలా సమయం వరకు ఒక్కొక్కరిగా సభ్యులందరితో  కరచాలనం చేశారు. అందరితో కరచాలనం పూర్తి అయిన తరువాత హుజూర్ రజి ముందుకు వచ్చి రాజకుమారులైన హజ్రత్ మిర్జా బషీర్ అహ్మద్  గారిని ఆలింగనం చేసుకున్నారు.  ఆ సమయంలో హజ్రత్ మియాం సాహెబ్ గారి కన్నుల వెంట కన్నీరు కారసాగింది. వారి తరువాత హుజూర్ రజి హజ్రత్ నవాబ్ ముహమ్మద్ అలీ ఖాన్ గారిని, హజ్రత్ మీర్ ముహమ్మద్ ఇస్మాయిల్ గార్లను ఆలింగనం చేసుకున్నారు. ఆ తరువాత సభ్యులందరితో కలిసి సామూహిక దుఆ చేశారు. తమ బృంధ సభ్యులతో పాటు ఖాదియాన్ లోకి కాలినడకన బయలుదేరినారాఉ. ఆ సమయంలో హుజూర్ రజికు తోడుగా అసంఖ్యాకమైన జమాఅత్ సభ్యులు ఉన్నారు.

హుజూర్ రజి బెహస్తి మక్బరాలోకి ప్రవేశించారు. ఆ సమయంలో హుజూర్ రజి మెడలో పూల మాలలు చాలా ఉన్నాయి. హుజూర్ రజి ఆ సమయంలో ". ఒకవేళ అనుమతి ఉన్నట్లయితే నేను ఈ పూల మాలలన్నింటిని హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం మజారే ముబారక్ పై పేర్చేవాడిని. ఎందుకనగా ఇది విజయ సంకేతం. ఈ విజయం హుజూర్  (అ) కారణంగా, హుజూర్ (అ) శుభముల మేరకు లభించింది." అని అన్నారు. ఆ తరువాత హుజూర్ రజి బెహష్తి మక్బరా వద్దకు చేరుకోని మట్టితో చేసిన ముంతతో మంచినీటిని త్రాగారు. వజూ చేసుకున్నారు. మసీహ్ మౌవూద్ (అ) గారి మజారేముబారక్ వద్దకు దుఆ చేయుటకు ఒక్కరే వెళ్ళారు. కొంత సమయం తరువాత హుజూర్ రజి తమ పర్యటాక బృంధ సభ్యులను కూడ తమ వద్దకు పిలిపించుకున్నారు. అప్పుడు అందరు కలిసి మరల దుఆ చేశారు. దుఆ చేసిన తరువాత హుజూర్ రజి తమ తాతగారైన (తల్లి గారి తండ్రి) హజ్రత్ మీర్ నాసిర్ నవాబ్ రజి గారి మజార్ వద్ద నిలబడి (హుజూర్ రజి ప్రయాణంలో ఉండగా వీరు మృతి చెందారు. కావున ) జనాజ నమాజ్ చదివారు.

బెహష్తి మక్బరా నుండి ఖాదియాన్ నగరంలోకి ప్రవేశించు తుండగా హుజూర్ రజి ఇలా అన్నారు. హాఫిజ్ రోషన్ అలీ రజి గారు నగరంలోకి ప్రవేశించునట్టి దుఆను చదువుతారు, మిగిలిన మిత్రులందరు ఆ దుఆను గట్టి గట్టిగా చదువుతూ ప్రవేశించండి అని ఆదేశించారు. అందుకు హాఫిజ్ గారు ఒక్కొక్క పదాన్ని అందరికి వినిపించేలా చదవడం ప్రారంభించారు. జమాఅత్ సభ్యులు కూడ వారిని అనుసరించడం మొదలు పెట్టారు. ఆ దుఆ ఇలా గలదు. **ఆ ఆయిబూన తాయిబూన ఆబిదూన లి రబ్బినా హామిదూన సదఖల్లాహు వఅదహూ వ నసర అబ్‌దహు వ హజమల్ అహ్‌జాబ వహ్‌దహూ.**

హుజూర్ రజి మియాం ముహమ్మద్ ఇస్మాయిల్ సాహెబ్ వ మియాం  అబ్దుల్లాహ్ సాహెబ్ గారి ఇళ్ళ ప్రక్కన ఉన్నటు వంటి మార్గం ద్వారా అతిథి గృహం సమీపంనకు చేరుకున్నారు. అక్కడ హజ్రత్ మీర్ ముహమ్మద్ ఇస్‌హాఖ్ సాహెబ్ రజి గారు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి లంగర్ ఖానా సమీపంలో హుజూర్‌కు స్వాగతం పలికారు. ఇక్కడ నవాబ్ ముహమ్మద్ అబ్దుల్లాహ్ ఖాన్ సాహెబ్ రజి గారి కుమారుడు మియాం అబ్బాస్ అహ్మద్ సాహెబ్  గారిని ఎత్తైన మిద్దేపై కూర్చోబెట్టారు. వారి తరుపున  హజ్రత్ మీర్ ముహమ్మద్ ఇస్‌హాఖ్ గారు ఒక రొట్టెను హుజూర్ రజికు అందిస్తూ " ఈ రొట్టె మీ కోసం మరియు మీ తోటి దర్వేషుల కొరకు " అని పలికారు. హుజూర్ రజి ఆ రొట్టెను తీసుకోని తమ బృంధ సభ్యులలో పంచిపెట్టారు.  ఆ తరువాత జమాఅత్ సభ్యులు జమాఅత్ పద్యాలను ఎలుగెత్తి చదువుతూ ముందుకు సాగారు. మదర్స అహ్మదియ్య తరుపున స్కూల్ ప్రధాన గుమ్మం వద్ద  స్వాగతపు మరియు శుభాకాంక్షలతో కూడిన రంగు రంగుల తోరణాలను అలంకరించారు.

## ప్రత్యేక ప్రార్థనల విజ్ఞాపణ

అసత్య కేసులలో చిక్కింపబడి సంవత్సరముల కొలది ఖైదీలుగా ఉన్న జమాఅత్ సభ్యులందరిని అల్లాహ్ తాలా త్వరగా విడిపించు గాకా ! (ఆమీన్)

జమాఅత్ సభ్యులందరు ఇందు కొరకు ప్రత్యేక దుఆలు చేయగలరు,

***"అల్లాహుమ్మ ఇన్నా నజ్‌అలుక ఫీ నుహూరిహిం వనవూజుబిక మిన్ షురూరిహిం"***

| | |
|---|---|
| **ఖుర్‌ఆన్ దుఆ.** | **ఓ మాప్రభువు! నిశ్చయముగా మేము విశ్వసించితిమి. కనుక మమ్ములను క్షమించుము. మా పాపములను మన్నింపుము. మమ్ములను నరకాగ్ని శిక్ష నుండి రక్షింపుము. (ఆలే ఇమ్రాన్:17)** |

**SUFI AHMAD, Penugonda,**
**Dist: West Godawari (Andhra Pradesh)**

మస్జిద్ ముబారక్‌కు తూర్పు దిశలో ఉన్నటు వంటి గేటు వైపు ఉన్నటు వంటి నాలుగు బాటల ప్రాంతానికి చేరుకోని హుజూర్ రజి జమాఅత్ సభ్యులందరితో కలిసి ప్రయాణం నుండి తిరిగి వచ్చిన దుఆను చదివారు. ఆ సమయంలో ఏర్పడిన దృశ్యం ఎంతో ఆనందమయముగా, మనస్సును రంజింపజేయునదిగా కనిపించసాగింది. స్వయముగా హుజూర్ రజి గొంతు కూడ ఉద్వేగభరితమై, కన్నుల వెంట కన్నీరు కారసాగాయి. జమాఅత్ సభ్యులు కూడ ఆనందంతో ఏడ్చారు. కొందరు ఎక్కిళ్లు పడుతూ ఏడ్చారు. ఆ ఉద్వేగభరితమైన సందర్భములో హుజూర్‌రజి కన్నీరు నిండిన కన్నులతో మరియు బాధతాప్త గొంతుతో ఇలా అన్నారు.

"“రసూలేకరీం సల్లల్లాహు అలైహి వసల్లం గారి ఈ దుఆ ఎంత అద్భుతముగా ఉన్నదో చూడండి!. ఈ రోజు మనం ఆ దృశ్యాన్ని చూస్తున్నాము. ఇదే చోట, ఇదే స్థానం, ఇదే ఇంటిలో హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ప్రకటన చేసినప్పుడు వారు (అ) ఒంటరిగా, ఒక్కరిగానే ఉన్నారు. ఎవరు తోడుగా లేరు, ఎవరు సహాయకులు లేరు. ఆ సమయంలో నలువైపుల నుండి నవూజు బిల్లాహ్ ఇతడు మోసగాడు, అసత్యపరుడు అని అరుపులు వినిపించేవి. మేము వీరిని పురుగును నలిపినట్లు నలిపివేస్తాము అని వ్యతిరేకులు ప్రగల్భాలు పలికేవారు. కాని అల్లాహ్ తాలా తన వాగ్దానం ప్రకారంగా వారికి సహాయ సహకారములను అందించాడు. నేడు వారి నాయకత్వంలో మనం అందరం ఇక్కడ ఏకమైనాము. వారి కారణంగానే అల్లాహ్ తాలా మనకు అన్ని రంగాలలో విజయాన్ని ప్రసాదించాడు. అతని ద్వారనే, అతని వాగ్దానాల ప్రకారమే నిజానికి వారి కోసం వచ్చినటు వంటి గౌరవ మర్యాధలను అనుగ్రహించాడు. వారితో చేసిన వాగ్దానాల ప్రకారమే అల్లాహ్ తాలా మనలను తన అనుగ్రహాలకు వారసులను చేశాడు. కావున ఒకవేళ వాస్తవాన్ని, సత్యాన్ని దృష్టియందుంచుకున్నచో నిజానికి ఈ పొగడ్త లన్నియు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం కొరకు, హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం కొరకు మరియు అల్లాహ్ తాలా కొరకే ప్రత్యేకించబడ్డాయి. ”

ఈ పదాలు పలికిన తరువాత హుజూర్ రజి మస్జిద్ ముబారక్ క్రింది భాగంలో ఎంతో అంధముగా అలంకరించినటు వంటి ద్వారం నుండి ప్రవేశించారు. చిన్నపాటి వీదిలో నుండి నడుస్తూ మస్జిద్ ముబారక్ మెట్లను ఎక్కుతూ మస్జిద్ ముబారక్‌లోకి ప్రవేశించారు. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి కాలంలో ఉన్నటు వంటి మస్జిద్ భాగంలో హుజూర్ రజి తమ బృంధ సభ్యులతో సామూహికముగా రెండు రకాతుల నఫిల్ నమాజ్‌ను చదివారు. నమాజ్ తరువాత హుజూర్ రజి జమాఅత్ సభ్యులందరికి అస్సలాము అలైకుం తెలిపి దారుల్ మసీహ్‌లోకి ప్రవేశించారు.

ఈ విధముగా హుజూర్ రజి గారి ఈ శుభప్రదమైన మరియు చారిత్రాత్మకమైన పర్యటన సుమారు నాలుగు నెలల ముందు అనగా 12 జులై 1924వ తేదిన ప్రారంభమై 24 నవంబర్ 1924వ తేదిన ముగింపుకు చేరుకున్నది. హుజూర్ రజి ఇంతటి సుదీర్ఘమైన, విశాలమైన యూరప్ పర్యటన నుండి విజేయుడిగా, సఫలీకృతుడిగా పతాకమును ఎగరవేస్తూ ఖాదియాన్ అనబడే పవిత్రమైన నేలమీద అడుగుపెట్టారు.

**సమాప్తం.**


**సాబిర్ బుర్ఖా హౌజ్ ఖాదియాన్**



**SABIR BURQA HOUSE**
**ALL TYPES OF READYMADE BURQA**

**ఫోన్ ద్వారా ఆర్డర్లు పంపినచో బుర్ఖాలు కొరియర్ ద్వారా కూడా పంపబడును**

CIVIL LINES ROAD, OPP: FOUR STORY QADIAN
CONTACT NO:98884 45694 (SABIR AHMAD)


**(25వ పేజీ తరువాత)** నిద్రిస్తున్నప్పుడు, మేల్కొన్నప్పుడు నా మనస్సు మీ శ్రేయస్సు కొరకే చింతిస్తున్నది. నేను నా లక్ష్యము కొరకు ఈ ఓడలోనే కొంత మేరకు నిర్ణయం తీసుకున్నాను. సమయం వచ్చినప్పుడు నేను దానిని బయట పెడుతాను. కాని నేను మీకు నమ్మకం కల్పించాలనుకుంటున్నాను. మీ ద్వారా ఇస్లాం వ్యాపిస్తుందని నాకు మీ పట్ల భారత దేశంలో ఉన్నప్పుడు ఎంత నమ్మకం కల్గిందో, ఇప్పుడు అంతకన్న ఎక్కువ నమ్మకం కల్గుతుంది. ఆ! మీరే అల్లాహ్ యొక్క సింహభాగము. మీ ద్వారనే అల్లాహ్ తాలా అధికారంను చెలాయిస్తున్నాడు. అల్లాహ్ తాలా మీకు తేజస్సును ఇచ్చాడు. కాని ప్రపంచం అంధాకారంలో ఉన్నది. అల్లాహ్ తాలా మీకు ధైర్యాన్ని ఇచ్చాడు, కాని ప్రపంచం నిరాశ, నిస్పృహలతో నిండి యున్నది. అల్లాహ్ తాలా మీకు శుభములను అనుగ్రహించాడు. నిజానికి ప్రపంచం అతని ఆగ్రహానికి బలి అవుతున్నది. అలాంటప్పుడు, అల్లాహ్ పవిత్ర జమాఅత్ మీరేందుకు కారు. మీ హృదయాలే అతని సింహాసనాలు. ఆ ..! ఒక అహ్మదీ ఒక వీధిలో తిరుగుచున్నచో అతడే వారి సూర్యుడని, అతడే వారి అంధాకరపు జీవితంలో తేజస్సును నింపుతున్నాడని ఈ గ్రుడ్డి ప్రపంచానికి ఏమి తెలుసు?. కాని ఈ అంధులకు వెలుగును ఎవరు చూపగలరు?. అందహీనమైన ముఖము కంటే అందమైన ముఖమే చాలా బాగుంటుంది. నేను ప్రపంచాన్ని చూసిన తరువాత ఈ జమాఅత్‌ను చూస్తున్నాను. ఈ ప్రజలు నా కన్నులను తీసుకోని వాటితో ఈ ప్రపంచాన్ని చూసినచో ఎంత బాగుండునో.....!. ప్రజలకు నా చెవులు దక్కినచో, వాటి ద్వారా వారు ఆలోకించినచో ఎంత బాగుండునో....!. అప్పుడు వారు మీలో వారికి నమ్మకంలేని ఎన్నో ప్రత్యేకతలు కనిపించేవి, వినిపించేవి. కాని ప్రతి పనికి ఒక నిర్ణత సమయం ఉంటుంది. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి దైవశక్తిని దర్శించుకొను ఆ రోజులు తప్పకుండా వస్తాయి. దేవుని వీరుడు విజయం సాధించు రోజును మనం కూడ చూసినచో ఎంత బాగుండునో....!.

ఓ మిత్రులారా! ఇప్పుడు నేను నా లేఖను ముగిస్తున్నాను. కాని మరల నేను మీకు తెల్పునదేమనగా శుభ్రమైన దస్తువులనే ఎక్కువ జాగ్రతగా చూసుకోవలసి ఉంటుంది. మలిన దుస్తువులకు ఎంత మలినం పట్టినా కూడ ఏ మాత్రం తెలియదు. కావున మిమ్ములను మీరు పరిశుభ్రముగా ఉంచుకొనుడు. తద్వారా పవిత్రుడైన అల్లాహ్ మీ ద్వార తన పవిత్రను బహిర్గతం చేయును. తన ముఖమును చూపించును. ఐక్యత, అభిమానం, త్యాగం, అంకితం, విధేయత, సానుభూతి, మానవ జాతి పట్ల క్షమాగుణం, కృతజ్ఞత భావం, ఉపకారం, నిష్టాపరతల ద్వారా మిమ్ములను మీరు అధికాధికముగా దైవ ఆయుధంగా మల్చుకొనుటకు అర్హులను చేసుకోనుము.

మరల గుర్తుంచుకొనుము. మీ శాంతిప్రదమైన జీవితము వలనే నేడు ఇస్లాం ధర్మమునకు క్షేమము గలదు. మీ వినాశంతోనే ధర్మ వినాశం జరుగును. ప్రపంచం మిమ్ములను నాశనం చేయాలని చూస్తున్నది. కాని నాకు అందుకు ఏ మాత్రం చింతనలేదు. ఒకవేళ మీరు అల్లాహ్ ఆగ్రహానికి గురై మిమ్ములను మీరు నాశనం చేసుకోకుండా ఉన్నట్లయితే ఈ ప్రపంచం మిమ్ములను ఎన్నడు నాశనం చేయలేదు. ఎందుకనగా అల్లాహ్ తాలా మిమ్ములను రెట్టింపు చేయుటకు పుట్టించాడు. కాని నాశనం చేయదానికి కాదు. ఇంకా వ్రాయాలని మనస్సు కోరుతున్నది. కాని ఇప్పటికే రాత్రి 2 అవుతున్నది. కావున నేను ఈ లేఖను ఇంతటితో ముగిస్తున్నాను. అల్లాహ్ తాలా మీ అందరికి తోడుగా ఉండును గాకా! మాకు కూడ తోడుగా ఉండును గాకా!. ఆమీన్.

ఇట్లు, మీ
మిర్జా మహ్మూద్ అహ్మద్
22 జులై 1924.

| | |
|---|---|
| **ప్రవక్త (స) ప్రవచనము** | **ఏ వ్యక్తి అయితే స్వచ్ఛమైన మనస్సుతో అమరుడు కావాలని కోరుకుంటాడో అల్లాహ్ తాలా అట్టి వ్యక్తిని అమరులలోనే పరిగణిస్తాడు. నిజానికి అతడు మంచంపైనే మృతి చెందినా కూడ. (ముస్లిం)** |

దుఆ ఆశించువారు: ***Muhammad Vazeer Ahmad sb Babu, C.C.Kunta, Zila Mahboobnagar, (Telangana)***

**మిమ్ములను మీరు పరిశుభ్రముగా ఉంచుకొనుడు. తద్వారా పవిత్రుడైన అల్లాహ్ మీ ద్వార తన పవిత్రను బహిర్గతం చేయును.**

అహ్మదియ్య జమాఅత్ పేరున అదన్ సమీపంలో నుండి హజ్రత్ ఖలీఫతుల్ మసీహుస్సాని గారి ప్రథమ లేఖ.

జమాఅత్ మిత్రులందరికి అస్సలాము అలైకుం.....

ఈ రోజు ఓడ అదన్ సమీపంనకు చేరుకోబోతుంది. అల్లాహ్ కృప వలన తూఫాన్ ప్రాంతం నుండి ఓడ సురక్షితముగా ముందుకు చేరుకున్నది. ఇప్పుడు ప్రశాంతమైన సముద్రంపై ఓడ ప్రయాణిస్తున్నది. చాలా రోజుల నుండి గదులలోనే తల దాచుకున్న ప్రయాణికులు కూడ ఈ రోజు నుండి బయటికి వచ్చి కాలయాపన చేస్తున్నారు. అహ్లాదకరమైన గాలి, ఎంతో అద్భుతమైన వాతవరణం నుండి ప్రజలు ఆనందంను పొందుతున్నారు. కొందరు పేకాట ఆడుతున్నారు. మరికొందరు జూదం ఆడుతున్నారు. కొందరు మధ్యం సేవిస్తున్నారు. మరికొందరు ఓడ అంచులకు కాళ్ళు పెట్టి చల్లటి గాలిని ఆస్వాదిస్తున్నారు. కొందరు నిద్రిస్తున్నారు. ఇది రాత్రివేళ. సుమారు అర్ధరాత్రి దాటి ఉంటుంది. మీరు నిన్న రాత్రి చాలా తక్కువ సమయం నిద్రించారు, కావున ఈ రోజు రాత్రి మీరు నిద్రించండి అని నాతో కొందరు చెబుతున్నారు. కాని అదన్ సమీపిస్తున్నది. అక్కడ కొంత సమయం ఓడ ఆగుతుంది. ఒకవేళ నేను ఇప్పుడు నా పెన్నును ప్రక్కన పెట్టినచో ఇక అదన్ ప్రాంతంను దాటిన తరువాతయే నాకు మరల పెన్ను పట్టుకొని వ్రాసే అవకాశం లభిస్తుంది. అందుకే నాకు సలహాలు ఇస్తున్న మిత్రుల సలహాలను గౌరవిస్తూ, వారికి కృతజ్ఞతలు తెల్పుచూ వారితో ఇలా అన్నాను. “ ఉత్తరం కలియికకు సగ భాగం. నేను దేవుని ఆకాంక్ష మేరకు నా మిత్రుల నుండి కొన్ని రోజుల వరకు దూరంగా ఉండవలసి వస్తుంది. కావున నన్ను ఇలా సగ భాగంగానైన వారితో కలుసుకునే అవకాశాన్ని కల్పించుకోనివ్వండి. నన్ను వదిలి వేయండి. నేను ఆలోచనలతో కూడిన రెక్కలను కట్టుకోని కాగితపు పడవపై ప్రయాణిస్తూ నా శరీరం తయారు చేయబడిన మరియు మా మార్గదర్శకులు, సన్మార్గమును చూపువారు సమాధి చేయబడిన నేలపైకి చేరుకోనివ్వండి. అక్కడ నా కన్నులకు చల్లదనం, మనస్సుకు ప్రశాంత నిచ్చు మిత్రుల సమూహం ఉంటుంది. భారతదేశపు తంతితపాల సమయం దాటిపోకముందే నన్ను నా మిత్రుల పేరున ఉత్తరంను వ్రాసుకోనివ్వండి. నా ఈ సగ భాగపు కలయితో వారు సంతోషిస్తారు. నా ప్రత్యేకమైన ఆలోచనలను కొంత సమయం వరకు కేవలం ఆ నేల వైపు ఎగిరిపోవునివ్వండి ఫలితముగాఆ నాకు నా ప్రియమైన నాయకుడి ఇంటిని గుర్తుచేస్తాయి. ప్రజలను విశ్రాంతి తీసుకోనివ్వండి, ఆడుకోనివ్వండి, మధ్యంను సేవించనివ్వండి, నా ప్రియతమ నాయకుని సన్నిధియే నాకు ఆట, నా యజమాని అభిమానియే నాకు మద్యం, నా మిత్రుల సాన్నిహిత్యమే నాకు మనశ్శాంతి. అవి ఆలోచనల పరంగానైన సరే.

ఏదేని వస్తువును కోల్పోయినప్పుడే దాని విలువ తెలుస్తుంది అని అంటూ ఉంటారు. నేను నా ఈ ప్రయాణంలో ఆ దృశ్యాన్ని నా కన్నులారా చూశాను. నేను ఇంగ్లాండ్ చేరుకోవడంతోనే యూరప్‌ను జయిస్తాను అనే ఆలోచనలతో ప్రభావితులైన నా మిత్రులు మీరు తప్పకుండా యూరప్ పర్యటనకు వెళ్ళాలి, ఆ విజయపు రోజులను దగ్గరికి చేయాలి నన్ను సాగనంపారు. నేను యూరప్‌కు బయలుదేరుతున్న రోజున మా తల్లి గారు కన్నీరు మున్నీరు అయ్యారు. మరి కొందరు మిత్రులు, మేమెందుకు పర్యటనకు వెళ్ళాలి అని సలహాలు ఇచ్చాము అని చింతించసాగారు. నేను కూడ వాతవరణం అనుకూలంగా లేదు, తూఫాన్ మొదలైనది అని తెలిసినా కూడ ఆ సమయంలో తప్పకుండా యూరప్ పర్యటనకు వెళ్ళాలి, ఇస్లాంను విస్తరింప జేయు స్కీంలను తయారు చేయాలి అని సంకల్పించాను. దూరంగా ఉండడం తెలికయే అని నేను మనస్సులో ఆలోచించాను. కాని కొన్ని రోజుల కోసమైన దూరంగా ఉండడం చాలా కష్టమైన పని. ఆః! ఏ మిత్రులతో కలిసి నేను ఇస్లాం వైభవాన్ని ప్రపంచానికి చాటుతాను, అల్లాహ్ పేరును ప్రకాశింపజేస్తాను అని వాగ్దానం చేసిన మిత్రులను వీడిపోవడం........ ఆః నా మనస్సు వారి మనస్సుతో, నా ఆత్మ వారి ఆత్మతో, నా ఆలోచనలు వారి ఆలోచనలతో, నా సంకల్పాలు వారి సంకల్పాలతో పూర్తిగా కలిసినటు వంటి మిత్రులను వీడిపోవడం........ మాపై ఈ పద్యపు పంక్తి నిజమైపోతుంది.

**మన్ తూ షుదం తూమన్ షుది మన్ తన్ షుదం తూ జాన్ షుది**
**త కిస్ నగవీద్ బఅద ఇజిః మన్ దీగరం తూ దీగరి**

ఎంతటి వింతగా, ఎంతటి విచిత్రముగా ఉన్నదో చూడండి!. అహ్మదియ్య జమాఅత్‌తో ఉన్నటు వంటి అభిమానం నా మనస్సుకు తెలియరాలేదు. అహ్మదియ్య జమాఅత్‌కు నాతో ఉన్నటు వంటి అభిమానం వారి మనస్సుకు తెలియదు. వారు నా ఈ స్థితిని అంచనా వేయలేరు. ఇంత గాఢమైన అభిమానంను కల్గియుండి మాలో ఒకరైన వారిలో ఈ స్థితిని అంచనా వేయువారు ఎవరున్నారు?. దూరం కావడం రోజువారి చర్యయే కదా!, విడిపోవడం కాలపు ప్రత్యేకతయే కదా! అని ప్రజలు మాట్లాడు కుంటారు. కాని అంధుడికి సూర్యుడిని చూపించువారు ఎవరు?.చెవిటి వానికి శబ్ద తరంగాల మాధుర్యంను వినిపించువారు ఎవరు?. అతడు ఆ బాధను, వేదనను అర్ధం చేసుకోవడం కోసం ఎప్పుడు అల్లాహ్ కొరకు, అల్లాహ్ లో లీనమై అతని అభిమానం ఆస్వాధించాడు?. మైకంలో ముంతెచ్చు స్థితి అనుభూతిని పొందుటకు అతడెప్పుడు అభిమానపు మధ్యంను సేవించాడు?. ప్రపంచంలో నాయకులు ఉన్నారు, వారికి అనుచరులు ఉన్నారు. అభిమానులు ఉన్నారు. వారిని అభిమానించువారు ఉన్నారు, వారిని ప్రేమించువారు ఉన్నారు. కాని .....

**ఒక్కొక్క పువ్వు ఒక్కొక్క రంగును, ఒక్కొక్క వాసనను కల్గి ఉంటుంది.**

మనం దారంలో అల్లినట్లుగా వారేప్పుడు ఆ దారంలో ఆ హస్తం చేత అల్లబడ్డారు?. కాని దేవుడు అల్లిన అల్లికలో, మానవుడు అల్లి అల్లికలో వ్యత్యాసం ఉంటుందని మూర్ఖులకు ఏమి తెలుసు!. మానవుడు లక్షల సార్లు అల్లినా కూడ ముత్యాలు విడివిడిగానే ఉంటాయి. కాని అల్లాహ్ అల్లిన ముత్యాలు ఎన్నడు విడివిడిగా ఉండవు. వారు ఈ లోకంలో కలివిడిగానే ఉంటారు, పరలోకంలో కూడ కలివిడిగానే ఉంటారు. అలాంటప్పుడు వారి మనస్సుల కలివిడి మరియు వారి ఆలోచనల ఏకీకరణను గూర్చి ఇతర జమాఅత్‌లో ఉన్నవారు, ఇతర వర్గాలలో చేరిన వారు అంచనా వేయడం అమాయకత్వం కాకపోతే మరేమి అనబడుతుంది?.

మొత్తానికి అహ్మదియ్య జమాఅత్‌కు నాతో ఉన్నటు వంటి అభిమానంను, నాకు అహ్మదియ్య జమాఅత్‌తో ఉన్నటువంటి అభిమానంను ఈ ప్రయాణం బయటపెట్టింది. మనలో దాగి ఉన్న ఆంతర్యములను బహిర్గతం చేసింది. నిజానికి అవి బహిర్గతం కావడం కూడ వాటి హక్కు. .............

ఓ మిత్రులారా! నేను మీ నుండి దూరంగా ఉన్నాను. శరీరం దూరంగా ఉన్నది. కాని ఆత్మ దూరంగా లేదు. నా శరీరంలోని అణువణువు మరియు నా ఆత్మయొక్క ప్రతి శక్తి మీ కోసం దుఆలు చేస్తున్నది.

**(24వ పేజిలో చదవండి)**

| హదీస్ | నిలబడి నమాజ్‌ను సలపండి. ఒకవేళ నిలబడు శక్తి లేనిచో కూర్చొని నమాజ్‌ను సలపండి. ఒకవేళ కూర్చునే శక్తి లేనిచో ఒక ప్రక్కకు పడుకొని నమాజ్‌ను సలపండి. (సహీ బుఖారి, కితాబుల్ జుమఅత్) |
|---|---|

దుఆ ఆశించువారు: ***Darga sb, jamat Ahmadiyya Vizag (A.P)***

| ఇమామ్ వాఖ్యము. | ఎప్పుడైతే మీరు ఒకే వ్యక్తిలా భావించుకుంటారో అప్పుడే మీరు మేము మా మనస్సును పవిత్రము చేసుకున్నాము అని చెప్పకోగలరు. (మల్ఫూజాత్ సంపుటి 5, పుట 407) |
|---|---|

దుఆ ఆశించువారు : ***Muhammad Nazeer Ahmad sb, Zila warangal, (Telangana)***

(4వ పేజీ తరువాత చదవండి)

" అల్లహ్ తాలా ప్రారంభం నుంచి కొన్ని ప్రత్యేక సంకేతాలు బహిర్గతమయే సాధనాలను ఏర్పాటుచేశాడు. విమానంలో మిత్రులు నాకు ముందు సీట్లలో మరియు వెనక సీట్లలో కూర్చొని ఉన్నారు. విమానయానపు డాక్టర్ వచ్చి మమ్ములను అదే పనిగా చూశాడు. ఆ తరువాత అతడు అందరిని లెక్కించాడు. లెక్కించిన తరువాత కొంత సమయం ఆలోచించాడు. ఆ తరువాత నాపై తిరిగి చూస్తూ " మసీహ్ మరియు వారి 10 మంది శిష్యులు " అని అన్నాడు. ఇలాంటి పదాలు అల్లాహ్ తాలా ఆదేశంతోనే నోటి నుండి వెలువడు తుంటాయి. "

**(అల్ ఫజల్ ఖాదియాన్, 4 డిసంబర్ 1924, పేజీ 7, కాలం1)**

**జబ్బుకు వైద్య నిర్ధారణ చేయడం.**

ఇంగ్లాండ్‌కు చేరుకోవడానికి ముందే హుజూర్ రజియల్లాహ్ అన్హు ఒక లేఖను జమాఅత్ పేరున వ్రాసారు. ఆ లేఖలో హుజూర్ రజి తమ ప్రయాణం యొక్క ముఖ్యోద్దేశం మరియు లక్ష్యమును గూర్చి సంక్షిప్తముగా తెలియజేశారు. వారు రజి ఇలా పేర్కొన్నారు.

" నేను వెళ్ళుచున్నటువంటి కార్యనిర్వాహణ పూర్తిగా నూతనమైనది. ఇప్పటి వరకు మన మిత్రులలో కొంత మంది కూడ ఆ కార్యనిర్వాహణను అర్థం చేసుకోలేక పోయారు. నేను ఇంగ్లాండ్‌లో ఇస్లాం ప్రచారం చేయడం కోసం వెళ్ళుచున్నట్లుగా ఒక మిత్రుడు ఒక అహ్మదీయేతరుడికి రైలులో నచ్చజెప్పినట్లుగా నాకు తెలిసింది. వాస్తవానికి ఇస్లాం ప్రచారం చేయడం ప్రతి ఒక్కరి బాధ్యత. కావున నాకు కూడ బాధ్యత ఉన్నది. కాని నేను ఎంతో స్పష్టముగా ముందే తెలియజేసిన అంశమేమనగా, కేవలం ప్రచారం చేయడం కోసం ఖలీఫా బయటికి వెళ్ళడం సరికాదు. ఖలీఫా యొక్క ప్రధాన కర్తవ్యం ప్రచారంను పర్యవేక్షించడం. కావున ఖలీఫా ఒక ముబల్లిఘ్ బయటికి వెళ్ళి ప్రచారం చేయడం చాలా భయంకరమైన మరియు వాటి నుండి ఎన్నడు బయటపడినన్ని ఎన్నో కష్టాలను తెచ్చి పెట్టవచ్చును. కావున ఈ పర్యటన ప్రచారం చేయడం కోసం కాదు, భవిష్యత్తులో ఈ పాశ్చాత్య దేశాలలో సులువుగా ప్రచారం చేయడం కోసం ఎదురయ్యే సమస్యలను తెలుసుకోవడం కోసం, ఆయా ప్రాంతాల పరిస్థితులను అధ్యాయణం చేయడం కోసమే ఈ పర్యటన. అంతేగాకా పాశ్చాత్య దేశాలలో ఇస్లాం విస్తరించడం వలన పుట్టుకొచ్చే సమస్యలను అంచనా వేసి, వాటి నిర్మూలనకు తగిన చర్యలు చేపట్టవలసి ఉన్నది. ఒకవేళ ముందునుండే వాటిపై సరిగ్గా దృష్టి సారించనిచో పాశ్చాత్య దేశాలలో ఇస్లాం వ్యాప్తి చెందడమే ఇస్లాం వినాశనానికి కారణ మవుతుంది. "

**(అల్ ఫజల్ ఖాదియాన్ 16 ఆగష్టు 1924, పేజీ5, కాలం 1)**

యూరప్‌లో ఇస్లాంను ప్రచారం చేయడం కోసం ఎదురయ్యే సమస్యలను గూర్చి హుజూర్ రజి ఇలా వివరించారు.

" మనం రెండు మంటల మధ్య ఉన్నాము. ఉండలేము, వెళ్ళలేము అన్నట్లుగా ఉన్నది మన వ్యవహారం. ఆయా సమస్యలకు తగిన పరిష్కారంను అన్వేషించడం కోసం, లేదా అక్కడి ప్రాంతీయ పరిస్థితులను తెలుసుకోని ముభల్లిఘీన్‌లను గట్టిగా పర్యవేక్షించడం కోసం, విమానంను కొండల దాటి నుండి సురక్షితముగా తీసుకవెళ్ళడం కోసం ఈ పర్యటన చేయవలసిన అవసరం వచ్చింది. బహుశ ఇది ఎంతటి కష్టతరమైన లక్ష్యమో ఇప్పటికే మీఅందరికి అర్థమై ఉంటుంది. అల్లాహ్ తాలా సహాయసహకారాలు లేకుండా మనం ఈ సమస్యలకు పరిష్కారంను అన్వేషించలేము. ముసల్మానులుగా మార్చడం చాలా తేలిక, కాని వారి నుండి ఇస్లాంను కాపాడుకోవడం చాలా కష్టం. ప్రస్తుతం నా పర్యటన యొక్క లక్ష్యము కూడ ఇదే. **(అల్ ఫజల్ ఖాదియాన్ దారుల్ అమాన్, 16 ఆగష్టు 1924, పేజీ 7, కాలం 1)**

**ఇంగ్లాండ్‌లో ఆధ్యాత్మిక విజయం ప్రారంభమైనది:-**

హుజూర్ రజియల్లాహ్ అన్హు ఇలా తెలిపారు: "శత్రువులు నవ్వుకుంటారు, హేళన చేస్తారు, కాని నేను వారి నవ్వులను పట్టించుకోను. పైగా ఇంగ్లాండ్‌లో ఆధ్యాత్మిక విజయ పరంపర ప్రారంభమైనది అని నేను తెలుపకుండా ఉండలేను. ....నేను తెల్పునది ఒక ఆధ్యాత్మిక అంశం. ఆధ్యాత్మిక దృష్టి ఉన్నవారు మాత్రమే ఆ దృశ్యాన్ని చూడగలరు. "

**(అల్ ఫజల్ ఖాదియాన్ 4 అక్టోబర్ 1924, పేజీ 3, కాలం 3)**

**ఊహకు అందనంతటి విజయం.**

హుజూర్ రజియల్లాహ్ అన్హు ఇలా తెలిపారు.

" ఈ ప్రయాణంలో మానవుని ఊహకు, మేథస్సుకు అందనంతటి విజయం చేకూరింది..... అల్లాహ్ తాలా విత్తినటు వంటి భీజంను పెంచి పోషించు బాధ్యతలను చేపట్టుటకు జమాఅత్ సిద్ధముగా ఉండవలెను. మనం ఈ పర్యటన చేయకుండ ఉన్నచో ఈ భీజం పడేది కాదు. కాని అల్లాహ్ తాలా ఈ భీజం పడుటకు తగిన ఏర్పాట్లు తానే చేశాడు. కావున అల్లాహ్ తాలాయే స్వయముగా భీజాన్ని విత్తిన తరువాత మనం మన ఆచరణలు, త్యాగాలు అనే నీటిని వెదజల్లనిచో ఆ భీజం మొలకెత్తదు. .... కావున ఈ ప్రపంచం మొత్తం విత్తబడిన భీజముల కోసం ఎంతటి నీరు, ఏ స్థాయి మేరకు పర్యవేక్షణ చర్యలు తీసుకోవలసి ఉంటుందో అర్థం చేసుకోవాలి..... ఇక నుండి పని బాధ్యత చాలా పెరిగిపోయింది. "

**(అల్ ఫజల్ ఖాదియాన్ దారుల్ అమాన్, 4 డిసంబర్ 1924, పేజీ 8,9)**

**ప్రపంచ వ్యాప్తముగా మస్జిద్ నిర్మాణ ప్రచారం.**

ప్రపంచంలో ఉన్నటు వంటి ప్రతి ముగ్గురు వ్యక్తులలో ఒకరికి ఈ విషయం తెలిసింది.

హుజూర్ రజియల్లాహ్ అన్హు ఇలా తెలిపారు: " లండన్‌లో ఒక మస్జిద్ నిర్మించబడింది, దానిని ప్రారంభించారు, ఆ మస్జిద్‌ను అహ్మదియ్య ముస్లిం జమాఅత్ వారు నిర్మించారు, వారికి మిర్జా గులాం అహ్మద్ సాహెబ్ ఇమాంగా వ్యవహరిస్తున్నారు, వారిని అల్లాహ్ తాలా మసీహ్ మౌవూద్ మరియు ప్రవక్త అవతరింపజేశాడు, వారి ప్రధాన కర్తవ్యం ఇస్లాం ప్రచారం చేయడం అని ఇప్పటి వరకు సుమారుగా 20 నుండి 25 కోట్ల మంది ప్రజానికానికి తెలిసింది. అనగా ప్రపంచంలో ఉన్నటు వంటి ప్రతి ముగ్గురిలో ఒకరికి ఈ వార్త తెలిసింది. ఈ విషయంను గూర్చి ఒకవేళ మనం రెండు కోట్ల రూపాయలను ఖర్చు చేసిన కూడ ఇప్పటి వరకు లభించినంత ప్రచారం జరిగి ఉండేది కాదని స్వయముగా ఇంగ్లాండ్‌కు చెందిన పత్రికా సంపాదకులు, ఇతర రచయితలు అభిప్రాయపడుతున్నారు. మనం రెండు కోట్లు కాదుగదా రెండు కోట్ల పౌండ్లు ఖర్చుచేసినా కూడ ఈ మస్జిద్ నిర్మాణం వలన విస్తరించిన ప్రచారం అంతటి ప్రచారం జరిగి ఉండేది కాదని మరికొందరు అభిప్రాయ పడుతు న్నారు. '

**(అల్ ఫజల్, ఖాదియాన్ 9 నవంబర్,1926, పేజీ 10 కాలం 1)**

**ప్రెస్ వారు కూడ ఏ రాజు కొరకు ఇంతటి ఆసక్తిని ఎన్నడు కనబర్చలేదు.**

సయ్యదినా హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ రజియల్లాహ్ అన్హు ఇలా తెలిపారు: " అల్లాహ్ తాలా నాకు అందించిన ఈ విజయాలను గూర్చి ఇంగ్లాండ్‌కు చెందిన ఒక పత్రికా నిర్వాహకుడు నాతో ఇలా అన్నాడు. మరికొంత మంది కూడ ఇలాగే అన్నారు. ఇక్కడ మీకు లభించిన విజయంను గూర్చి, ఇక్కడ పత్రికల వారు మీకు సహకరించిన విధానంను గూర్చి బహుశా మీ ప్రజలకు అంచనా లేక పోవచ్చును...... పత్రికల వారు మన విషయంలో ఆసక్తిని కనబర్చినంతగా వారు ఎన్నడు ఏ రాజు కొరకు అంతటి ఆసక్తిని కనబర్చలేదు. అతడు మరల ఇలా తెలిపాడు. ఇక్కడి పత్రికలు పెద్ద పెద్ద రాజుల విషయంలో కూడ మూడు నుండి నాలుగు సార్ల కంటే ఎక్కువ వార్తలను ప్రచురించవు. ఆ తరువాత వారిని గూర్చి పట్టించుకోనే పట్టించుకోవు, కాని మీరు ఇక్కడ 2 నెలల పాటు ఉన్నారు. ప్రతి సందర్భములో పత్రికల వారు మీ గురించి కథనాలను ప్రచురించారు.

.... ఇది పూర్తిగా అసాధారణమైన విషయం....... ఏ కార్యక్రమం నిర్వహించిన పెద్ద పెద్ద పత్రికలకు చెందిన సంపాదకులు, ప్రముఖ విలేకరులు పాల్గొంటున్నారు. ఆపై బహుశా వారికి మన పట్ల ఎక్కువ సానుభూతి ఉన్నట్లుగా చూపరులకు కనిపించే విధముగా వారు ఎంత గొప్ప గొప్ప శీర్షికలతో కథనాలను ప్రచురిస్తున్నారు. "

**(అల్ ఫజల్ ఖాదియాన్ 4 డిసంబర్ 1924, పేజీ 4, కాలం 3,)**

మరల ఇలా తెలిపారు: "దీని ద్వార తెలియునదేమనగా ఇక్కడ (భారతదేశంలో... సంపాదకుడు) ఆంగ్లేయులు భారతీయులను చులకనగా చూస్తారని అర్థమవుతుంది, కాని అక్కడ మాత్రం మనలను తప్ప మరెవరిని

గౌరవించరని అర్థమవుతుంది."

మరల ఇలా తెలిపారు. "పెద్ద పెద్ద దేశాలలో చాలా సంవత్సరాలు ప్రయత్నించినా కూడ మనం పేరును వ్యాపింప జేయడం చాలా కష్టం. కాని మన ప్రచారం మాత్రం మెరుపు కంటే వేగంగా వ్యాపించింది. "

**(అల్ ఫజల్ ఖాదియాన్ , 4 డిసంబర్ 1924, పేజి 5, కాలం 3,)**

**యూరప్‌కు వ్యతిరేకముగా, హుజూర్ రజికు అనుకూలంగా పత్రికలలో చర్చలు:**

"ఇటలీలో హుజూర్ రజి పోప్‌ను కలవాలని చూశారు. అందుకు పోప్ " నా ఇంటి నిర్మాణ పనులు కొనసాగుచున్నాయి కావున ఈ రోజులలో కలవలేను " అని సమాధానం పంపాడు.

హుజూర్ రజి ఇలా తెలిపారు. పోప్ పంపిన సమాధానంను ప్రతి రోజు 8 లక్షల ప్రతులను ప్రచురించే ఇటలీకి చెందిన అతి పెద్ద వార్త పత్రికకు చెందిన సంపాదకుడికి తెలుపగా అతడు తన పత్రికలో ఇలా ప్రచురించాడు.

"ఒక ధార్మిక నాయకుడు వచ్చి పోప్‌ను కలవాలని కోరుకున్నప్పుడు, ఇంటి నిర్మాణ పనులు కొనసాగుతున్నందున కలవడం కుదురదు అని పోప్ సమాధానం ఇవ్వడం చాలా ఆశ్చర్యకరమైన విషయం. అతని ఇంటి నిర్మాణ పనులు ఎల్లప్పుడు కొనసాగుతూనే ఉంటాయా?. " ఒక క్రైస్తవ పత్రిక, ఎంతో ప్రభావంను కల్గినటు వంటి పత్రిక పోప్ గురించి ఇలా వ్రాయడం ఎంత శక్తివంతమైన వాక్యము అవుతుందో (ఆలోచించండి.) "

**(అల్ ఫజల్ ఖాదియాన్, 4 డిసంబర్ 1924, పేజి 5, కాలం 2,3 శీర్షిక హాలాతే సఫర్)**

**ఈజిప్ట్‌లో విజయం.**

సయ్యిదినా హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ రజియల్లాహు అన్‌హు ఇలా తెలిపారు: " అక్కడికి చేరుకోవడంతోనే మన పట్ల ఎంతటి ఆసక్తిని కనబర్చారు అనగా, ఖిలాఫత్‌కు చెందిన ఇరువర్గీయులు వచ్చారు. ఒక వర్గానికి చెందిన ఒక వ్యక్తి వచ్చి మీరు మాతో కలవండి అని ఆహ్వానించాడు, మరొక వర్గానికి చెందిన మరొక వ్యక్తి వచ్చి మీరు మాతో కలవండి అని ఆహ్వానించాడు. వారికి మనపట్ల ఉన్న వ్యతిరేకత ఆ సమయంలో గుర్తుకే రాలేదు. "

గౌరవనీయులు, ప్రభావశీలురు అయినా ఇద్దరు వ్యక్తులు వచ్చి ఇలా అన్నారు. ఒకవేళ మీరు ఇక్కడే బస చేస్తున్నట్లయితే బైఅత్ చేస్తాము అని అన్నారు. ఒకరు టర్కీకి చెందిన వారు. అతడు ఇలా అన్నాడు. నేను ఇక్కడికి ఇస్లాం ధర్మమును నేర్చుకోవడానికి వచ్చాను. కాని ఇక్కడి వారు ధర్మము నుండి చాలా దూరం వెళ్ళిపోయారని అర్థమైనది. కావున నేను మీతో కలసి పనిచేయాలనుకుంటున్నాను. "

**(అల్ ఫజల్ ఖాదియాన్ దారుల్ అమాన్, 4 డిసంబర్ 1924, పేజి 6, కాలం 1, శీర్షిక హాలాతే సఫర్)**

**దిమిష్క్‌లో విజయం:**

హుజూర్ రజియల్లాహ్ అన్‌హు ఇలా తెలిపారు:

" రెండు రోజుల వరకు ఎవరు కూడ ఎలాంటి ఆసక్తిని కనబర్చలేదు. నేను చాలా ఆందోళనకు గురైనాను. ఓ అల్లాహ్! దిమిష్క్‌కు చెందిన భవిష్యవాణి ఎలా పూర్తి అవుతుంది?....... నీవే నీ అనుగ్రహంతో విజయాన్ని ప్రసాదించుము అని నేను దుఆ చేశాను. రాత్రివేళ నేను దుఆ చేసి పడుకోగా, నా నాలుక **అబ్‌దున్ ముకర్రమున్** అనే పదాలను ఉచ్చరించసాగింది. అనగా మా దాసుడు, అతడు గౌరవించబడ్డాడు. అప్పుడు ప్రచార పరంపర ఇక్కడ ప్రారంభించ బడుతుందని అర్థమైనది. ఈ క్రమంలో తదుపరి రోజు ఉదయం నుండే ప్రజలు రావడం ప్రారంభించారు. అలా ఉదయం నుండి రాత్రి 12 గంటల వరకు 200 నుండి 1200ల మంది వరకు హోటల్ ముందు వేచి యున్నారు. "

**(అల్ ఫజల్ ఖాదియాన్ దారుల్ అమాన్, 4 డిసంబర్ 1924, పేజి 6, కాలం 2, శీర్షిక హాలాతే సఫర్)**

కళాశాలలకు చెందిన విద్యార్థులు, ప్రొఫేసర్లు కాపీలు వెంటబెట్టుకొని వచ్చారు. నేను తెల్పిన ప్రతి విషయాన్ని వ్రాసుకున్నారు. వ్రాసుకోవడంలో ఏదేని పదం మిగిలినచో ఓ ఉపాధ్యాయుడా! ఆగండి! ఈ పదాన్ని వ్రాసుకుంటున్నాము అని అనేవారు. ఒక విధముగా అక్కడ బైబిల్ దృశ్యం కనిపించింది. బైబిల్‌లో ఓ ఉపాధ్యాయుడా! అని హజ్రత్ మసీహ్ (అ)ను ఉద్దేశించి పలుకబడును అని గలదు. ఒకవేళ ఏ మౌల్వీ అయినా ఏదేని విషయంలో వ్యతిరేకించుటకు ప్రయత్నించినచో ఆ విద్యార్థులే ఆ మౌల్వీని మందలిస్తూ వారించేవారు. "

**(అల్ ఫజల్ ఖాదియాన్ దారుల్ అమాన్, 4 డిసంబర్ 1924, పేజి 6, కాలం 3, శీర్షిక హాలాతే సఫర్)**

**ప్రచార విధివిధానాలు నిర్ణయించబడ్డాయి.**

హుజూర్ రజి ఇలా తెలిపారు: "నేను ఈ ప్రయాణంలో రూపొందించినటు వంటి ప్రచార విధి విధానాలలో నుండి కొన్నింటిని మౌల్వీ అబ్దుర్రహీం సాహెబ్ దర్ద్ గారికి వ్రాసి ఇచ్చి వచ్చాను. మరికొన్నింటిని వ్రాసి పంపుతున్నాను. " (అల్ ఫజల్ ఖాదియాన్ దారుల్ అమాన్, 4 డిసంబర్ 1924, పేజి 8, కాలం 1, శీర్షిక హాలాతే సఫర్)

**సభాధ్యక్షుడి అభిప్రాయాలు:**

హుజూర్ రజియల్లాహ్ అన్‌హు ఇలా తెలిపారు. "సభాధ్యక్షుడు సమావేశం తరువాత "ఇస్లాం సజీవ ధర్మము మరియు అహ్మదియ్యత్ అందుకు సజీవనిదర్శనం " అని మూడునుండి నాలుగుసార్లు నాతో అన్నాడు. అంతేగాకా నేను బస చేసిన చోటుకు వచ్చికూడ అదే విషయాన్ని తెలిపాడు. "(అల్ ఫజల్ ఖాదియాన్, 4 డిసంబర్ 1924, పేజి 7, కాలం 3,)

**పాశ్చాత్య దేశప్రజల జబ్బుకు వైద్యం - మసీహ్ మౌవూద్ (అ) పేరు మరియు హుజూర్ (అ) గారి ప్రస్తావన.**

హుజూర్ రజియల్లాహు అన్‌హు ఇలా తెలిపారు: " ఈ పర్యటన వలన రెండు అతి పెద్ద ప్రశ్నలకు కూడ సమాధానం లభించింది. ఫలితముగా అన్నింటికంటే ఎక్కువ సంతోషం కల్గింది. మొదటిది, పాశ్చాత్య దేశాల ప్రజలలో మసీహ్ మౌవూద్ ప్రస్తావన ప్రాణాంతకమైన విషంను పోలినట్లు ఉంటుందని అనేవారు కాని ఈ ప్రయాణం ద్వారా పాశ్యాత్య దేశాల ప్రజల జబ్బుకు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ప్రస్తావన కంటే మరొక చికిత్సయే లేదని అర్థమైనది.

**(అల్ ఫజల్ ఖాదియాన్ దారుల్ అమాన్, 4 డిసంబర్ 1924, పేజి 8, కాలం 2, శీర్షిక హాలాతే సఫర్)**

రెండవది, యూరోపియన్ ప్రజలు ఇస్లాం యొక్క నగ్నసత్యపు బోధనలను స్వీకరించరు అనే ఆందోళనను మనస్సులో నింపుకోని వెళ్ళాను. కాని వారు తప్పకుండా స్వీకరిస్తారు అనే నమ్మకంతో తిరిగి వచ్చాను.

(అల్ ఫజల్ ఖాదియాన్ దారుల్ అమాన్, 4 డిసంబర్ 1924, పేజి 8, కాలం 3, శీర్షిక హాలాతే సఫర్)

**యూరప్ పర్యటన మరియు ఒక అహ్మదీయేతరుడి స్వప్నం.**

హజ్రత్ మౌలానా షేర్ అలీ సాహెబ్ రజియల్లాహు అన్‌హు 26 సెప్టెంబర్ 1924 నాటి జుమా ప్రసంగంలో హుజూర్ రజియల్లాహు అన్‌హు గారి యూరప్ పర్యటనకు చెందిన ఒక అహ్మదీయేతరుడి స్వప్నంను గూర్చి ప్రస్తావించారు. ఆ స్వప్నం ఏమిటి? అది ఎలా పూర్తి అయినది? అనే విషయాన్ని మనం హజ్రత్ మౌలానా షేర్ అలీ సాహెబ్ రజియల్లాహు అన్‌హు గారి పదాలలోనే ప్రస్తావించుతాము. హుజూర్ రజి ఇలా తెలిపారు.

అల్లాహ్ తాలా తన ప్రియమైన దాసులకు, సత్పురుషులకు ఎన్నో మార్గాల ద్వారా సహాయ, సహకారాలను అందిస్తుంటాడు. అతని సహాయ, సహకారములకు చెందిన మార్గాలలో ఒకటి మార్గమేమనగా, అతడు ప్రజలకు స్వప్నాల ద్వారా, దివ్యరూపాల ద్వారా, దైవవాణుల ద్వారా వారి సత్యతను బహిర్గతం చేస్తాడు. ఆ విధముగా సహృదయులు అల్లాహ్ తాలా నుండి వారి సత్యతను మరియు నిజాయితిలను సాక్ష్యాలుగా పొంది వారిని స్వీకరిస్తారు. .... నేడు నేను ఇలాంటి ఒక ఆకాశ సాక్ష్యమును గూర్చి మీ ముందు ప్రస్తావించుతాను. ఈ సాక్ష్యము చాలా కాలం క్రితం ప్రచురితమైన ఒక సంచికలో గలదు.ఆ సంచిక పేరు "సూఫి". ఇది అహ్మదీయుల పత్రిక సంచిక కానేకాదు. అహ్మదీయేతరుల సంచిక. అందులో ఒక వ్యాసం గలదు. ఆ వ్యాసాన్ని వ్రాసినవారుకూడ అహ్మదీయులు కాదు. అతడు

అహ్మదియ్య జమాఅత్‌ను తీవ్రంగా వ్యతిరేకించునట్టి వ్యక్తి. అతని పేరు మరియు అతని గురించి మన జమాఅత్ సభ్యులకు కూడ తెలుసు. ఎందుకనగా కొంత కాలం క్రితమే అతడు హ్రజత్ ఖలీఫతుల్ మసీహ్‌కు ముబాహిలా (వాగ్వివాదం) కొరకు చాలెంజ్ చేశాడు. ఎప్పుడైతే హుజూర్ రజి వస్తున్నట్లు ప్రకటించగానే అతడు మౌనంగా ఉండిపోయాడు. అతని పేరు ఖ్వాజా హసన్ నిజామి. ఆ సంచికలో అతని ఒక వ్యాసము ప్రచురించ బడింది. అందులో అతడు ఈ ప్రపంచంలో సత్యస్వప్నాలు, దివ్య స్వప్నాలు వాటి వాస్తవికతను బహిర్గతం చేస్తూ కొన్ని స్వప్నాలను పేర్కొన్నాడు. మొదటి స్వప్నముగా అతడు బడోద రాజ్యాధికారి అయినా నవాబ్ సయ్యద్ సదరొద్దీన్ ఖాన్ సాహెబ్ స్వప్నమును పేర్కొన్నాడు. " ఒక ఇంట్లో ప్రయాణ సామాగ్రిని సిద్దము చేసుకున్నారు. కుటుంబ సభ్యులందరు ఏదో సుదూర ప్రయాణానికి వెళ్ళుచున్నారు. కావున ఏర్పాటు చేసుకుంటున్నారు. ఈ క్రమంలో ఇంటి యజమాని కూడ ఎంతో జాగ్రతగా, ప్రయాణానికి తగినట్లుగా ఏర్పాట్లు చేయడంలో నిమగ్నమై ఉన్నట్లుగా కనిపించాడు. చివరిలో పడవను సిద్ధం చేసి, ఈ సామాగ్రి మొత్తాన్ని అందులో పెట్టండి అని అన్నారు. అందుకు అయ్యా ఎక్కడికి వెళ్ళుతున్నారు? అని విన్నవించుకున్నారు. అప్పుడు వారు యూరప్‌కు వెళ్ళుతున్నాను, చికిత్స చేయవలసి ఉన్నది అని తెలిపారు. అందుకు మీ పేరు ఏమిటి? అని అడిగి తెలుసుకోగా, అప్పుడు వారు నా పేరు ఉమర్ బిన్ ఖత్తాబ్ అని సమాధానం ఇచ్చారు.

ఈ దివ్యస్వప్నానికి అర్ధాన్ని కూడ హసన్ నిజామియే స్వయముగా పేర్కొన్నాడు. అదేమిటనగా, నవాబ్ గారు చూసిన ఈ కలలో ఉమర్ ఫారూఖ్ రజి గారు చికిత్స కోసం యూరప్ వెళ్ళుతున్నాను అని తెలిపారు. దీని అర్థంను చూసినచో, వారే స్వయముగా అక్కడ చికిత్స చేయించుకోవడానికి వెళ్ళుతున్నారా? లేక యూరప్ ప్రజలకు చికిత్స చేయడానికి వెళ్ళుతున్నారా? అనే విషయం బాగా ఆలోచించవలసిన విషయం. కాని ఈ రెండు కోణాలలో చూసినప్పటికి ఆ స్వప్నం యొక్క అర్థం విజ్ఞాన శ్రాస్తంనకు, ప్రాపంచిక తత్వంనకు భిన్నముగానే ఉన్నట్లు తెలుస్తుంది. ఒకవేళ మొదటి భావమే సరైనచో అనగా హ్రజత్ సాహెబ్ స్వయముగా యూరప్‌లో వైద్యం చేయించుకోవడానికి వెళ్ళినచో దాని అర్థం ఆధ్యాత్మిక ప్రజలు అవగాహన రహిత జబ్బుకు యూరప్‌కు వెళ్ళి అవగాహనను పెంచుకోని చికిత్స చేయించు కుంటారు. ఆ తరువాత ప్రాపంచీకుల జబ్బులకు కూడ అక్కడే చికిత్స చేయించుకుంటారు. ఒకవేళ రెండవ భావము సరైనచో అనగా ప్రాపంచికతలో మునిగిపోయిన యూరప్ ప్రజల చికిత్సకు తగిన ఏర్పాట్లు, వ్యూహాలు సిద్ధం చేయబడుతున్నాయి అని అర్థం. ఈ స్వప్నం ఎంతో స్పష్టముగా, బాహ్యముగా ఉన్నది. దీనిని మరల విడమర్చి చెప్పవలసిన అవసరమే నాకు లేదు. ఇటు వైపు మీరు ఆ కలను మరియు కల యొక్క అర్థాన్ని చదవండి, అటు వైపు హ్రజత్ ఖలీఫతుల్ మసీహ్ యూరప్ పర్యటన యొక్క లక్ష్యమును తెల్పుచూ చేసిన ప్రకటనను, ప్రచురణను చూడండి. వాటిని క్షుణ్ణముగా చదివినచో ఇది ఎంతటి సత్యవంతమైన స్వప్నమో మరియు జమాఅత్ యొక్క సత్య నిదర్శనమునకు ఎంతటి సంకేతమో మీకే అర్థమవుతుంది. (హుజూర్ రజి గారిని దైవవాణి ద్వారా ఉమర్ అనియే పిలువబడడం జరిగింది.)

**(అల్ ఫజల్ ఖాదియాన్ దారుల్ అమాన్, 9 అక్టోబర్ 1924, పేజి 8)**

ఈ దైవనిర్ణయపు పర్యటన ప్రపంచంలో అహ్మదియ్యత్ యొక్క విజయం, సఫలీకృత కొరకు భీజం వంటింది. ఆ భీజం మొలకెత్తడం, పెరిగి పెద్దది కావడం, పూలను పూయించి, ఫండ్లను ఈ ప్రపంచం మొత్తంలో అందించడాన్ని మనం చూస్తూనే ఉన్నాము. మనం కూడ ఈ కార్యములో తమ శక్తిమేరకు భాగస్వాములమయ్యే భాగ్యాన్ని అల్లాహ్ తాలా మనకు అనుగ్రహించుగాకా!. అల్లాహ్ తాలా మనకు ఆమోదయోగ్యమైన సేవలందించు భాగ్యమును కల్పించుగాకా! ఆమీన్.

**(మన్సూర్ అహ్మద్ మస్రూర్).**

## జమాఅత్ సభ్యుల పేరున హ్రజత్ ఖలీఫతుల్ మసీహుస్సాని అయ్యదహుల్లాహు తాలా గారి అమూల్య సందేశం.

హ్రజత్ ఖలీఫతుల్ మసీహుస్సాని అయ్యదహుల్లాహు తాలా గారి టెలిగ్రాం జులై 16, 1924వ తేదిన జనాబ్ మౌలానా షేర్ అలీ సాహెబ్ రజియల్లాహు అన్‌హు గారికి అందినది. ఇలా గలదు.

అహ్మదీయ సోదర, సోదరీమణులందరికి నా తరుపున ఈ విషయాన్ని తెలియజేయండి. ఈ రోజు మేము ఓడలో ప్రయాణి స్తున్నాము. మిమ్ములను వీడి వచ్చినందుకు నా మనస్సు చాలా భారంగా ఉన్నది. ఈ ప్రయాణం ప్రారంభమైన సమయం నుండి నేను గతంలో కంటే ఎక్కువగా మీ అందరి కోసం దుఆలు చేస్తున్నాను. జమాఅత్ సోదర, సోదరీమణు లందరిలో నేను గతంలో ఎన్నడు చూడనంతటి స్వచ్ఛమైన ప్రేమను, అంకిత భావాన్ని నేను ఇప్పుడు స్వయముగా చూశాను. కావున ఓనా జమాఅత్ ప్రజలారా! అల్లాహ్ మీకు శుభములను కల్గించుగాకా!. అతనిపైనే పటిష్టమైన విశ్వాసాన్ని పెంచుకోండి, అతనినే ఇతరుల కంటే ఎక్కువ ప్రేమించండి. అతని సన్నిధిలోనే అర్పితమైపోండి. అతని రసూలును గౌరవించండి, విధేయతను చూపండి.


ఓ సోదరులారా! మీరు నలువైపుల నుండి శత్రువుల ముట్టడిలో ఉన్నారనే విషయాన్ని మీరు ఎన్నడు మర్చిపోకండి. ఒకవేళ అల్లాహ్ తాలా మిమ్ములను వదిలినచో మీ పరిస్థితి ఎంత ధారుణంగా ఉండేదో ఆలోచించండి. అందుకే సాధ్యమైనంత వరకు అల్లాహ్ సామిప్యంనకు చేరువకావడానికి ప్రయత్నించండి. స్వచ్ఛమైన అహ్మదీయుడిగా మారినప్పుడే అతనికి చేరువకాగలరు. కావున మీ దుఆలను కొనసాగిస్తు ఉండండి. అల్లాహ్ కొరకు అన్నింటిని త్యాగం చేయుటకు సిద్ధముగా ఉండుము. మీ కార్యకలాపాలన్నింటిలో అత్యున్నత స్థాయికి చెందిన విశ్వాసంను కల్గి యుండండి. అల్లాహ్‌కు భయపడుము. మీ సోదరులను ప్రేమించుము. ఇస్లాం ప్రచారంను ప్రపంచపు చివరి అంచుల వరకు చేరవేయుము. నేను మీ కొరకు దుఆలు చేస్తాను. నేను వెళ్ళుతున్న ఈ లక్ష్య సాధన, విజయం కోసం నిరంతరం దుఆలు చేయమని నేను మిమ్ములనుకోరుతున్నాను.

నాకు మీ పట్ల ఎంతటి ప్రేమ ఉన్నది అనే విషయం మీకు తెలియదు, నిజానికి మీరు అంచనా కూడ వేయలేరు. మీ నుండి దూరంగా వెళ్ళుతున్న అందుకు నాకు చాలా బాధగా ఉన్నది. మిమ్ములను అక్కడ వదిలి వేయడం నాకు ఇబ్బందిగా ఉన్నది. కాని ఈ దూరం కేవలం శారీరక పరమైనదే. నా మనస్సు ఎల్లప్పుడు మీతోనే ఉంటుంది. ఉన్నది, ఉండబోతుంది. నేను ప్రాణాలతో ఉన్నప్పుడు, ప్రాణాలు విడిచినా ఎల్లప్పుడు మీతోనే ఉంటాను. మీ అభ్యుదయే నా మనోకాంక్ష. మీరు మీ ప్రాపంచిక, ఆధ్యాత్మిక స్థాయిలను చేరుకోవాలనేదే నా ఏకైక కోరిక. మేము ఎందుకు హుజూర్‌ను యూరప్ పర్యటనకు వెళ్ళమని సలహా ఇచ్చాము అని మీలో చాలా మంది చింతుస్తున్నారనే విషయం నాకు తెలుసు. ఎందుకనగా ఈ ఎడబాటు వారిని బాధిస్తున్నారు. కాని ఈ ప్రస్తుత బాధను మర్చి ఎంతో లాభదాయకమైన ప్రయోజనాలను పొందుటకు ఏర్పాట్లు చేసుకోండి. మనలను సఫలీకృత మార్గములో నడిపించుమని అల్లాహ్ తాలాతో దుఆ చేద్దాం రండి!. ఓ సోదరులారా! సోదరీమణులారా! మీరు ఎక్కడ ఉన్నా, ఏ స్థితిలో ఉన్నా, అల్లాహ్ తన శుభములను మీపై వర్షించును గాకా!. అల్లాహ్ ఎల్లప్పుడు మీకు తోడుగా ఉండును గాకా!.

ఈ సందేశము బాధతప్త హృదయులకు కొంత ఉపశమనాన్ని కల్గిస్తుందని, మనమే హుజూర్ ఎడబాటు వలన బాధలో లేము, మన నుండి దూరమైనందుకు హుజూర్ కూడ బాధపడుతున్నారు అనే విషయం కూడ జమాఅత్ సభ్యులకు అర్థమవుతుందని నేను ఆశిస్తున్నాను. కాని ఈ ఎడబాటు కూడ అల్లాహ్ కొరకే కావున, ఈ బాధలో కూడ అనుభూతి ఉన్నది. ఈ ఎడబాటులో కూడ ఒక సౌఖ్యం గలదు.

**(అల్ ఫజల్ ఖాదియాన్ దారుల్ అమాన్, 18 జులై 1924)**





మస్జిద్ ఫజల్ లండన్‌కు శంకుస్థాపన చేసి 100 సంవత్సరాలు పూర్తి అయిన సందర్భమును పురస్కరించుకొని లండన్‌లో ఏర్పాటు చేసిన ఒక ప్రత్యేక సభను ఉద్దేశించి హజ్రత్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ గారు  ఇస్లామాబాద్‌లోని ఎంటీఏ స్టూడియో నుండి ప్రసంగిస్తున్న దృశ్యం.





ప్రసంగం కొనసాగుతున్న సమయంలో కనువిందు చేస్తున్న ప్రేక్షకుల రెండు చిత్రాలు.




మిరుమిట్లు గొల్పునట్టి విద్యుత్తు ద్వీపాలతో అలంకరిచిన మస్జిద్ ఫజల్ లండన్ యొక్క సుందరమైన చిత్రము.

REGISTERED WITH THE REGISTERAR OF THE NEWS PAPERS FOR INDIA AT NO: PUNTEL/2016/68817

Weekly **BADAR** Qadian బదర్ తెలుగు వార పత్రిక

Qadian - 143516 Distt. Gurdaspur (Pb.) INDIA

Vol. 9 Thursday 19 - 26 - December - 2024 Issue. 51 - 52

EDITOR
SYED RASOOL NIYAZ
Mobile. :+91 9876332272
SUB EDITOR:
MUHAMMAD AKBAR
Mobile. :+91 9948692101
e-mail: mdakbar1451@gmail.com

MANAGER
SHAIKH MUJAHID AHMAD
Mobile : +91 99153 79255
e -mail:managerbadrqnd@gmail.com

# 98 సంవత్సరాలకు పూర్వం ఎంతో వైభవముగా మస్జిద్ ఫజల్ లండన్ ప్రారంభోత్సవం.

**సయ్యదినా హ్రజ్రత్ ముస్లేహ్ మౌవూద్ రజియల్లాహు అన్‌హు ఇలా తెలిపారు.**

లండన్ మస్జిద్ నిర్మాణమే జరుగకూడదని అల్లరి మూకలు చాలా ప్రయత్నాలు చేశాయి. కాని అల్లాహ్ తాలా వారిని తల ఎత్తుకోని తిరుగకుండ చేయడం కోసం కేవలం మస్జిద్‌ను నిర్మించుకునే భాగ్యమును కల్పించడమే కాకుండా, నిర్మాణం పూర్తి అయిన తరువాత ఎంతో వైభవముగా ప్రారంభోత్సవమును జరుపుకోను అవకాశాలను కూడ ఏర్పాటు చేశాడు. ఎంత వైభవంతముగా అనగా, అంతటి వైభవమునకు గతంలో ఎన్నడు ఉదాహరణయే లేదని ప్రతి ఒక్కరు అంగీకరించసాగారు. సుమారుగా 200లకు పైబడిన ఇంగ్లాండ్ వార్తపత్రికలు చాలా గొప్ప గొప్ప పదాలతో మస్జిద్ ప్రారంభోత్సవ విషయాన్ని ప్రచురించాయి. ఆ వార్త పత్రికలన్నియు ఇంగ్లాండ్‌కు చెందినవే. ఇవియే గాకుండా ఇతర దేశాలలో ప్రచురించబడే వార్త పత్రికలలో కూడ ఈ విషయాన్ని ప్రచురించడం జరిగింది. ఆయా పత్రికల కటింగ్‌లు కూడ అందుతున్నాయి. వాటి ఫలితముగా “ లండన్‌లో ఒక మస్జిద్ నిర్మించబడింది. ఆ మస్జిద్ ప్రారంభోత్సవం కూడ జరిగింది. ఆ మస్జిద్‌ను అహ్మదియ్య ముస్లిం జమాఅత్  వారు నిర్మించారు. అట్టి జమాఅత్‌ను మిర్జా గులాం అహ్మద్ గారు స్థాపించారు. వారిని అల్లాహ్ తాలా మసీహ్ మౌవూద్ మరియు ప్రవక్తగా అవతరింపజేశాడు. వారి ప్రధాన కర్తవ్యం ఇస్లాంను వ్యాపింపజేయడం. ” అనే విషయాన్ని ఇప్పటి వరకు సుమారు 20 నుండి 25 కోట్ల మంది ప్రజలు తెలుసుకున్నారు. ప్రపంచంలో ఉన్నటు వంటి ప్రతి ముగ్గురు వ్యక్తులలో ఒకరికి ఈ విషయం తెలిసిపోయింది. ఒకవేళ మనం 2 కోట్ల రూపాయలను ఖర్చు చేసినా కూడ ఇప్పటి వరకు జరిగినంత ప్రచారం జరిగి ఉండేది కాదని స్వయముగా ఇంగ్లాండ్‌కు చెందిన పత్రికా రచయితలు, ప్రజాప్రతినిధులు తమ అభిప్రాయాలను వెల్లడిస్తున్నారు. మరికొందరు మాత్రం “ మస్జిద్ కోసం ఖర్చు చేసిన రూపాయల వలన జరిగినంత ప్రచారం 2 కోట్ల రూపాయలు కాదు కదా! 2 కోట్ల పౌండ్స్‌ను ఖర్చు చేసినా కూడ జరుగపోవచ్చును. ” అని పెదవి విరుచుకుంటున్నారు. మరల ఈ మస్జిద్ ప్రారంభోత్సవంలో గొప్ప గొప్ప వ్యక్తులు పాల్గొన్నారు. ముగ్గురు లార్డ్‌లు, 13 మంది పార్లమెంట్ సభ్యులు, వివిధ దేశాలకు చెందిన రాయబారులు, మంత్రులు,  నవాబులు, ఇతర పెద్దలు, ఇతర సంస్థల యజమానులు ఇలా చాలా పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. అంతటి ఉన్నతమైన వ్యక్తులు కేవలం పాల్గొనడమే కాకుండా చాలా ఆసక్తిని కనబర్చినారు, ఆనందంను వ్యక్త పరిచారు. కొందరైతే ఆ కార్యక్రమములో సేవలందించుటను తమ అదృష్టముగా భావించారు. వారు ఎంతో ఉత్సాహవంతముగా ప్రతి సేవ కార్యక్రమములో పాలుపంచుకున్నారు. అదే విధముగా భారతదేశానికి చెందిన సంపన్నులు, పాలకులు కూడ ఆ కార్యక్రమములో పాల్గొన్నారు. ఈ క్రమంలో మహారాజా బుర్ద్వాన్ కూడ పాల్గొన్నాడు. అతడు ఆ సందర్భమును పురస్కరించుకొని ఉపన్యసించుటకు అనుమతిని కోరాడు. ఆనందంను వ్యక్తం చేశాడు. ఆపై “ నిజానికి నేను హైందవుడిని, అయినా కూడ నేను ఈ కార్యక్రమములో పాల్గొనడాన్ని నా బాధ్యతగా భావిస్తున్నాను. ” అని ఉపన్యసించాడు. అదే విధముగా 11 రాజ్యాలకు చెందిన ప్రతినిధులు కూడ ఈ కార్యక్రమములో పాల్గొన్నారు. జర్మనీ, ఇటలి, చైనా దేశాలకు చెందిన మంత్రులు కూడ పాల్గొన్నారు. కావున “మస్జిద్ కోసం ప్రోగు చేసిన రూపాయలు ఎక్కడ ఖర్చు చేయబడ్డాయి? ” అని ప్రశ్నించే వారికి “ వినండి! ఇక్కడే ఖర్చు చేయబడ్డాయి ” అనునదే  సమాధానం.

**(అల్ ఫజల్ ఖాదియాన్ దారుల్ అమాన్, 9 నవంబర్ 1926)**

Printed & Published by: Jameel Ahmed Nasir on behalf of Nigran Board of Badar. Name of Owner: Nigran Board of Badar. And printed at Fazle-Umar Printing Press. Harchowal Road, Qadian, Distt. Gurdaspur-143516, Punjab. And published at office of Weekly Badar Mohallah - Ahmadiyya, Qadian Distt. Gsp-143516, Punjab. India. Editor:Syed Rasool Niyaz